మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006

| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 28.08.2026 | సంపుటి : 01 | సంచిక : 239 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 28.08.2026 | Volume : 01 | Issue : 239 | Pages : 12 | Cost : 2/- |

## దేశాభివృద్ధిలో యువత, క్రీడాశక్తి ఎంతో ముఖ్యం

- ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమం
- క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ,ఆగస్టు 27 :** దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అలథెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తా_యన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకు పోవడానికి యువశక్తితో మిగతా2లో...

## మీరాలం చెరువుకు
# మహర్దశ

- పర్యాటక కేంద్రంగా అభివృద్ధి
- ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం
- పనులను పరిశీలించిన సిఎం రేవంత్



**హైదరాబాద్,ఆగస్టు 27 :** హైదరాబాద్ నగరంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన మిర్ ఆలం చెరువుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త హంగులు అద్దబోతోంది. కుటుంబ సమేతంగా వచ్చి రోజంతా ప్రకృతి అందాలు, జలక్రీడలు , వినో దాన్ని ఆస్వాదించేలా దీనిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గురువారం మిర్ ఆలం చెరువును అకస్మి కంగా పరిశీలించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సుందరీకరణ పనులు , సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణ పురోగతిని అధికారులతో మిగతా2లో...

## యశోదాలో గవర్నర్‌కు సిఎం పరామర్శ



**హైదరాబాద్,ఆగస్టు 27 :**అనారోగ్యంతో హై టెక్ సిటీ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను సిఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఎంపీ వేం నరేందర్ రెడ్డితో కలసి వెళ్లిన సిఎం గవర్నర్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసారు. ఈ మేరకు గవర్నర్ ఆరోగ్యంపై వైద్యులను ఆరా తీసారు.

## ఎఐసిసి పరిధిలో కొండా సురేఖ వ్యవహారం

- అధిష్టానం తీసుకునే నిర్ణయం అందరికీ శిరోధార్యం
- కాంగ్రెస్‌లో వ్యక్తిగత కోపాలకు తావు లేదన్న మహేశ్ గౌడ్



**నిజామాబాద్,ఆగస్టు 27 :** మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ మిగతా2లో...

## 1,600 మంది గల్లంతు



**నేపాల్,ఆగస్టు 27 :** నేపాల్–టిబెట్ సరహద్దుల వెంబడి సంభవించిన మెరుపు వరదల బీభత్సంలో 288 మంది భారతీయులు గల్లంతయ్యారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ప్రకటించింది. మరో 200 మంది భారతీయ పౌరులు చైనా వైపు టిబెట్‌లో చిక్కుకుపోయినట్టు తెలిపింది. వారికి సహాయం అందించేందుకు రెండు దేశాల అధికారులతో భారత్ నిరంతరం సంప్రదింపులు జరుపు తున్నట్టు పేర్కొంది. నేపాల్‌లో సహాయక చర్యలు వేగం పుంజుకున్న నేపథ్యంలో సంక్షోభాన్ని అధిగమించేందుకు ఆ దేశానికి భారత్ భుజం భుజం కలిగి అండగా మిగతా2లో...

## బిఆర్ఎస్ హస్తగతానికి హరీష్‌రావు కుట్ర: కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్,ఆగస్టు 27 :**బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు ఆ పార్టీ నేత హరీష్ రావు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఇందుకోసం తెరవెనుక కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. ఇటీవలే మెదక్ జిల్లా ఎంఎల్ఎలతో హరీష్ రహస్య మంతనాలు నిర్వహించారని, ఆ సమావేశంలో ఉన్న ఒకరు తనకు ఈ విషయాలు చెప్పారని అన్నారు. కెసిఆర్ వారసత్వం కెటిఆర్‌కు రావద్దని ఆ సమావేశంలో మిగతా2లో...




## కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి: హరీశ్‌రావు

**హనుమకొండ,ఆగస్టు 27 :** పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. హనుమ కొండలో పాలిటెక్నిక్ విద్యార్థులు ఆయనను కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## యధావిధిగా లోక్‌సభ నియోజకవర్గాలు

- మరో 25 ఏళ్లపాటు ఇలాగే కొనసాగాలి
- ప్రస్తుత సీట్లకు అనుగుణంగా 33శాతం మహిళా రిజర్వేషన్లు
- ప్రధాని మోడీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ
- తక్షణం అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్



**న్యూఢిల్లీ,ఆగస్టు 27 :** లోక్‌సభ నియోజకవర్గాలను యధావిధిగా కొనసాగిస్తూ, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. అలాగే డిలిమిటేషన్‌పై వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి, మీరు ఏమనుకుంటున్నారో చర్చించాలని కూడా అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య 543 మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉండాలని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో డీలిమిటేషన్‌కు సంబంధించిన సవరించిన మిగతా2లో...

## ఎలక్ట్రిక్ ఆటోలకు రూ. లక్షన్నర సబ్సిడీ



**హైదరాబాద్,ఆగస్టు 27 :**రాష్ట్రాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు రవాణా రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో వాయు, శబ్ద కాలుష్యాలను తగ్గించడంతో పాటు ఆటో డ్రైవర్లపై ఇంధన భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా 'తెలంగాణ ఆటోరిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్– 2026'ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ మేరకు తాజాగా ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ పథకం ద్వారా తొలి విడతలో భాగంగా 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియ కోసం ప్రభుత్వం రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. హైదరాబాద్‌లోని కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని(ఓఆర్ఆర్ లోపు) పాత పెట్రోల్, డీజిల్ ఆటో డ్రైవర్లకు ఈ పథకం వర్తిస్తుంది. మిగతా2లో...

## ఈషా ఫౌండేషన్‌లో విషాద ఛాయలు

- 80 మంది సంస్థ యాత్రికులు వరదల్లో గల్లంతు
- కన్నీటి పర్యంతం అయిన జగ్గీవాసుదేవ్



2లో

# మీరాలం చెరువుకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షించిన సీఎం, పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. చెరువుపై నిర్మిస్తున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతున్నాయి. లక్ష్యంగా పెట్టుకున్న 544 పైల్స్‌లో 273 (50.18 శాతం) పైల్స్ పూర్తి కాగా, 62 పైల్ క్యాప్స్‌లో 28 (45.16 శాతం) పనులు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. చెరువు పునరుజ్జీవనం, చెరువు పరిసర ప్రాంతాలు , ఐలాండ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా చెరువులోకి ఎలాంటి మురుగు నీరు చేరకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, వర్షపు నీరు మూసీ నదిలోకి సాఫీగా వెళ్లేలా నాలాలను విస్తరించి నీటి నాణ్యతను పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

యువతతో పాటు కుటుంబాలను ఆకట్టుకునేలా మిర్ ఆలం చెరువులో బోటింగ్, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ కార్యకలాపాలను అందుబాటులోకి తేనున్నారు. పర్యావరణ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చెరువు చుట్టూ ఫుడ్‌కోర్టులు, పచ్చని పార్కులు, చిన్నారుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు , వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు కానున్నాయి. అంతేకాకుండా, చెరువులో ఉన్న ఐలాండ్లను ప్రకృతి ఆధారిత విశ్రాంతి కేంద్రాలుగా, టెంట్లు వేసుకునే గ్లాంపింగ్ స్పాట్లుగా , డెస్టినేషన్ వెడ్డింగ్స్, ఈవెంట్లకు అనుకూలమైన వేదికలుగా రూపుదిద్దనున్నారు. ఈ నాణ్యమైన సౌకర్యాల కోసం పిపిపి విధానంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి స్థానికులకు ఉపాధి కల్పిస్తారు. సమీపంలోనే ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుతో మిర్ ఆలం ట్యాంక్ అభివృద్ధిని సమగ్రంగా అనుసంధానించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. దీనివల్ల జూ పార్క్ సందర్శనకు వచ్చే పర్యాట కులు ఒకే పర్యటనలో చెరువు అందాలు, జలక్రీడలు , కుటుంబ వినోదాన్ని పొందగలుగుతారు. విమానా శ్రయానికి సమీపంలో ఉండే ఈ చారిత్రక ప్రాంతం అభివృద్ధి చెందితే, హైదరాబాద్ నగరవాసులతో పాటు దేశ, విదేశీ పర్యాటకులకు మిర్ ఆలం ట్యాంక్ ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా మారనుంది.

# ఘనంగా మాచారెడ్డి పీఏసిఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**హైదరాబాద్,ఆగస్టు 27 :** మాచారెడ్డి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్‌గా నౌసిలాల్ నాయక్ తోపాటు పాలకవర్గ సభ్యులు పమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతులకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందించడంలో పీఏసిఎస్‌లు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, సాగునీటి వనరుల అభివృద్ధి, రైతు బీమా వంటి కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మాచారెడ్డి పీఏసిఎస్ నూతన చైర్మన్ నౌసిలాల్ నాయక్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపిన షబ్బీర్ అలీ రైతులు పాలకవర్గంపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు సమానంగా సేవలు అందించాలని సూచించారు. సంఘంను ఆర్థికంగా బలోపేతం చేస్తూ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మాజీ ఎంపీపీ సురేష్ నర్సింగరావు, కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాచారెడ్డి సర్పంచ్ సంతోష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ భీంరెడ్డి, కామారెడ్డి సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చుక్కాపూర్ లక్ష్మీనర్సింహ ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, కౌన్సిలర్ మోతిలాల్, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, మాజీ సొసైటీ చైర్మన్లు పూల్ చంద్, స్వామిగౌడ్, రాజమౌళి, సత్యనారాయణ, బాలరాజుగౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ ఆటోలకు రూ. లక్షన్నర సబ్సిడీ

(మొదటి పేజీ తరువాయి)

దీని ద్వారా డ్రైవర్ల కోసం రెండు ప్రధాన ఆప్షన్లను అధికారులు అందుబాటులోకి తెచ్చారు.మొదటి ఆప్షన్ కింద ఉన్న పాత ఆటో ఇనుప చట్రం(ఫ్రేమ్)ను అలాగే ఉంచి, పెట్రోల్ లేదా డీజిల్ ఇంజిన్ స్థానంలో ఏఐఎస్ 123 ప్రమాణాలు కలిగిన ఎలక్ట్రిక్ కిట్‌ను (ఫిక్స్‌డ్ లేదా స్వాపింగ్ బ్యాటరీతో) అమర్చుకోవచ్చు. రెండవ ఆప్షన్ కింద పాత ఆటోను స్క్రాప్ చేసి, కొత్త ఎలక్ట్రిక్ ఆటోను కొనుగోలు చేయవచ్చు. ఈ ప్రక్రియ మొత్తాన్ని 16 వారాల ప్రణాళికతో ఆన్‌లైన్ ద్వారా పూర్తి పారదర్శకంగా అమలు చేయనున్నారు. ఇలా కొత్త ఈవీ ఆటోలను కొనుగోలు చేసే డ్రైవర్లకు ప్రభుత్వం రూ.1.5 లక్షల వరకు సబ్సిడీని అందజేయనుంది. ఈ పథకం అమల్లోకి వస్తే ఆటో డ్రైవర్లకు ఇంధన ఖర్చులు పూర్తిగా తగ్గి ఆర్థికంగా భారీ లబ్ది చేకూరనుంది. అలాగే, నగరంలో కాలుష్యం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. త్వరలోనే ఈ ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కానుంది.



# యథావిధిగా లోక్‌సభ నియోజకవర్గాలు

(మొదటి పేజీ తరువాయి)

బిల్లును మళ్లీ ప్రవేశపెట్టనున్నారనే వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల్లోనూ ఎలాంటి మార్పులు చేయొద్దని సూచించారు. డీలిమిటేషన్ దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే అత్యంత కీలకమైన విషయమని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల అభిప్రాయాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమల్లోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా నియంత్రణకు కృషి చేసిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత రాజకీయ సంప్రదింపులు జరపాలన్నారు. డీలిమిటేషన్ ప్రతిపాదనలపై చర్చించేందుకు సర్వపక్ష సమావేశం నిర్వహించాలని, రాజకీయ పార్టీలు ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించేందుకు తగిన సమయం ఇవ్వాలని ఆయన కోరారు. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026 ఏప్రిల్ 17వ తేదీన లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీని సాధించలేక పోయిందని పేర్కొన్నారు. అటువంటి విధానాన్ని మళ్లీ పునరావృతం చేయవద్దని కోరారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచే ఎలాంటి నిర్ణయానికైనా కాంగ్రెస్, విపక్ష కూట మి మద్దతు ఇవ్వబోదని ఖర్గే తేల్చి చెప్పారు. లోక్‌సభ స్థానాలను పెంచేందుకు కేంద్రం ప్రయత్ని స్తోందని, ఇది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. మహిళలకు చట్టసభల్లో కల్పించే 33 శాతం రిజర్వేషన్లను డీలిమి టేషన్ పక్రియతో ముడిపెట్టడాన్ని ఖర్గే తప్పుపట్టారు. ఈ అంశంపై తాను గతంలో జులై 16న కూడా లేఖ రాశానని, కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పం దన రాకపోవడంతో తాజా పరిణామాల నేపథ్యంలో మోదీకి మళ్లీ లేఖ రాయాల్సి వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్ మాట్లాడుతూ.. 97 జివోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాన విద్యార్థుల ఉద్యమాలు రాహుల్ గాంధీకి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. జెన్‌జీ ఉద్యమాలపై కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి ఏంటని దుయ్యబట్టారు. అంతకు ముందు హనుమకొండలోని కలెక్టరేట్ వద్ద టిఎన్‌జివోలు నిర్వహించిన ధర్నాలో హరీశ్ రావు మద్దతు తెలిపారు. దీంతో పోలీసులు అయన్ను అరెస్టు చేసి సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం విడుదల చేశారు.

# రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**హైదరాబాద్,ఆగస్టు 27 :**

రాష్ట్ర ప్రజలకు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాఖీ పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఈ పవిత్రమైన రోజున ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.తెలంగాణ ఆడబిడ్డల సంక్షేమం, భద్రత, సాధికారతకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాఖీ పౌర్ణమి పండుగను రాష్ట్ర ప్రజలందరూ సోదరభావంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరారు.

# దేశాభివృద్ధిలో యువత, క్రీడాశక్తి ఎంతో ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

పాటు క్రీడాశక్తి కూడా ఎంతో అవసరమని మోదీ పేర్కొన్నారు. భారత్ ఒలింపిక్స్‌లో తగిన ప్రాతినిధ్యం వహించట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదన్నారు. 2012లో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత్.. 12 ఆటల్లో మాత్రమే మెడల్స్ సాధించిందని తెలిపారు. సర్ఫింగ్ వంటి ఆటల్లో మన క్రీడాకారులు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు లోటు లేదని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వారిలో టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పథకాలను సాధించాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రభుత్వం.. క్రీడాకారులు, అలథెట్లకు సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని హామి ఇచ్చారు. డిసెంబర్‌లో జరిగే 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పోటీలను నిర్వహించనున్నారు.

# 1,600 మంది గల్లంతు

(మొదటి పేజీ తరువాయి)

నిలుస్తుందని ప్రకటించింది. ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ గురువారంనాడిక్కడ మీడియాతో ఆ వివరాలు తెలియజేశారు. 'ఆచూకీ తెలియకుండా పోయిన 288 మంది భారతీయుల్లో త్రిశూలి-1 విద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్న 73 మంది ఉన్నారు. ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం వారి ఆచూకీ కోసం ప్రాజెక్టు అధికారులతో సంప్రదిస్తోంది.తమిళనాడు నుంచి 37 మంది, 49 మందితో కూడిన రెండు పర్యాటక బృందాలు ఉన్నాయి. వీరు సమ్రాట్, ఫ్లై ఎవరెస్ట్ ట్రావెల్ ఏజెన్సీల ద్వారా కైలాస్ మానసరోవర్ యాత్రకు వెళ్లారు. పశ్చిమబెంగాల్ నుంచి 32 మంది, కేరళ నుంచి 33 మంది, ఇతర రాష్ట్రాలకు చెందిన 62 మంది ఉన్నారు. సహాయక చర్యల విషయంలో నేపాల్ అధికారులతో సంప్రదిస్తున్నాం' అని జైశ్వాల్ చెప్పారు. ఇంతవరకూ తమిళనాడుకు చెందిన 21 మందిని కాపాడినట్టు జైశ్వాల్ తెలిపారు. చైనా వైపు 200 మంది భారతీయులు కోసం విజ్ఞప్తి చేస్తున్నారని చెప్పారు. వీరిలో 95 మంది గార్బస్‌లో ఉన్నారని, వారు నేపాల్‌లోకి ప్రవేశించేందుకు ముందుకు సాగుతున్నారని చెప్పారు. మరో నలుగురు గీలాంగ్ నగరంలో, 13 మంది జుటుల్పుక్‌లో ఉన్నారన వివరించారు. వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో పరిస్థితి ఎక్కడికప్పుడు మారుతోందన్నారు. భారతీయులను రక్షించేందుకు సంబంధిత అధికారులతో భారత నిరంతం సంప్రదింపులు సాగిస్తోందన్నారు.

# ఈషా ఫౌండేషన్‌లో విషాద ఛాయలు

**చెన్నై,ఆగస్టు 27** ఈశా ఫౌండేషన్‌కు చెందిన 80 మంది యాత్రికులు నేపాల్ వరదల్లో గల్లంతైన నేపథ్యంలో సంస్థలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సద్గురు అనుచరులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. సాధారణంగా నవ్వుతూ కనిపించే సద్గురు జగ్గీ వాసుదేవ్ కూడా దుఃఖాన్ని అణుచుకోలేక పోయారు. కైలాశ్ యాత్ర అనంతరం ఈశా ఫౌండేషన్ యాత్రికులు టిబెట్‌లోని గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్ వద్ద ఉన్న సమయంలో వరద ముంచెత్తినట్టు తెలుస్తోంది. టిబెట్‌లో జరిగిందని చెబుతూ సద్గురు కన్నీటిపర్యంతమయ్యారు. గురువారం అక్కడికి వెళదామ నుకున్నా కుదరలేదని చెప్పారు. గల్లంతైన వారి గురించి ఇప్పటివరకూ తమకు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని అన్నారు. పరిస్థితి చాలా దారుణంగా కనిపిస్తోందని భావోద్వేగానికి లోనయ్యారు. గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్‌లో ఈశా యాత్రికుల బృందం ఉన్న సమయంలో ఆ ప్రాంతాన్ని వరద ముంచెత్తిందని చెప్పారు. తాము ఇమిగ్రేషన్ సెంటర్‌కు వచ్చినట్టు ఈశా గ్రూప్ లీడర్ ప్రవీణ్ నుంచి తనకు ఉదయం 9.05 గంటలకు మెసేజీ వచ్చిందని సద్గురు చెప్పారు. ఆ తరువాత 9.14కు ఆ భవన సముదాయాన్ని వరద ముంచెత్తిందని అన్నారు. గ్రూప్ లీడర్ ప్రవీణ్‌తో ఈశా ఫౌండేషన్ రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందని చెబుతూ కన్నీటి పర్యంత మయ్యారు. కొన్ని క్షణాలకు తేరుకున్న ఆయన మళ్లీ మాట్లాడుతూ ప్రవీణ్ వద్ద ఉన్న నేపాల్ ఫోన్ నెంబర్ ఆ రోజంతా యాక్టివ్‌గా లేదని చెప్పారు. 'ఆయన దాటి వచ్చి ఉంటే నేపాల్ ఫోన్ యాక్టివ్ అయ్యి ఉండేది. కానీ అలా జరగలేదు. అంటే, గ్రూప్ మొత్తం ఇమిగ్రేషన్ సెంటర్‌లోనే ఉండి ఉంటుంది' అని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తాను మరికొంత మందితో కలిసి అక్కడికి వెళ్లేందుకు భారత్, చైనాల అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నామని చెప్పారు. టిబెట్‌లో మంచు చరియలు విరిగిపడటంతో అక్కడి నదిలో పోటెత్తిన వరద దిగువ ఉన్న నేపాల్‌లో జలప్రయళం సృష్టించినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో 170 మంది మరణించగా, 1500 మంది గల్లంతయ్యారు. ఈ ఘటనలో గల్లంతైన భారతీయుల్లో 100 మంది ఆచూకీ తెలిసినట్టు సమాచారం.

# ఎఐసిసి పరిధిలో కొండా సురేఖ వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వేచ్ఛ ఉందని, అయితే అది క్రమశిక్షణకు లోబడి ఉండాలన్నారు. ఇతర పార్టీలతో పోలిస్తే కాంగ్రెస్‌లోనే స్వేచ్ఛ ఎక్కువన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిపైనా కోపాలు, కక్షలు ఉండవని.. కొండా మురళి తనతో ఎలాంటి సంప్రదింపులు జరుపలేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. స్వాగతిస్తామని చెప్పారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినంత ప్రాధాన్యం ఏ పార్టీ ఇవ్వ లేదన్నారు. ఇకపోతే తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. తెలం గాణకు ఏ రకంగానూ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తనకు సర్ నోటీసు అందిందని.. వివరాలు సమర్పిస్తానని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# బిఆర్‌ఎస్ హస్తగతానికి హరీష్‌రావు కుట్ర: కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారని చెప్పారు. బిఆర్‌ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు సిఎం రేవంత్‌రెడ్డితో, బిజెపితో దోస్తానా చేస్తున్నారని ఆరోపించారు. బిజెపితో హరీష్ రావు దోస్తీకి సంబంధించి తన వద్ద ఆధారాలున్నాయన్నారు. ఇప్పుడు తాను బిఆర్‌ఎస్‌లో లేను అని, ఆ పార్టీ ఎటు పోయినా తనకు సంబంధం లేదని అన్నారు. కానీ హరీష్‌రావు గురించి ప్రజలకు తెలియాలనే ఈ విషయం బయటకు చెబుతున్నానన్నారు.

.తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రావాళ్ల చేతిలో బందీ అయ్యారని మండిపడ్డారు. బ్రహ్మణ పరిషత్‌కు ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ను ఆంధ్రావాళ్లను నియమించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్‌గా ఉన్న బసవరాజు శ్రీనివాస రాజు అనే వ్యక్తి పచ్చి తెలంగాణ వ్యతిరేకి అని, తెలంగాణను ఉద్యమ సమయంలో రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తికి ఆ పదవి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బ్రహ్మణులలో అర్హులు లేరా..? అని నిలదీశారు.యాదగిరి గుట్ట బోర్డు మెంబర్లలో ఆంధ్రా హీరో భార్యకు పదవి కట్టబెట్టారని విమర్శించారు. తెలంగాణ వాళ్ల పైసలతో కట్టిన గుడిలో ఆంధ్రావాళ్లకు పెత్తనం ఎలా ఇస్తారన్నారు. జనసేనకు చెందిన ఓ ఎంపీ కుమారుడు 6 కోట్ల కారు వేసుకోని ఒడిశాకు చెందిన 25 ఏళ్ల అమ్మాయిని గుద్ది చంపితే సిఎం పట్టించుకోలేదని పేర్కొన్నారు.

# అంగన్వాడీ భవనం పనులకు గ్రహణం



ఆగస్టు 27, (ప్రజావాణి),బెజ్జూర్: మండలంలోని లంబాడిగూడ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనం పనులు పూర్తికాకపోవడంతో చిన్నారులకు ఇబ్బందులు తప్పడం లేదు. భవన నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడంతో కేంద్రం నిర్వహణకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నారు. చిన్నారులకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా కచ్చకాయల బాల్ రాజు (బాల్ రెడ్డి )నియమకం.

ప్రజావాణి వేములవాడ టౌన్ 27 ఆగస్టు 2026 రాజన్న సిరిసిల్ల జిల్లా,కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా కచ్చకాయల బాల్ రాజు (బాల్ రెడ్డి)ని నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాల్ రాజు ( బాల్ రెడ్డి) మాట్లాడుతూ పార్టీకి తను చేసిన సేవలను గుర్తించి, నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పగించిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కు, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్యకు, జగన్మోహన్ రెడ్డికి, మానుక సత్యం కు, అలాగే కాంగ్రెస్ పార్టీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నన్ను ఆశీర్వదించినందుకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాములు తెలిపారు.



# వాకర్స్‌ను ఆకట్టుకున్న భారీ నత్త





ఆగస్టు 27, (ప్రజావాణి),కాగజ్‌నగర్: పట్టణంలోని ఎస్పీఎం క్రీడా మైదానంలో గురువారం ఉదయం భారీ పరిమాణంలో ఉన్న నత్త కనిపించింది. వర్షం కురిసిన అనంతరం మైదానంలోకి వచ్చిన నత్తను వాకింగ్‌కు వచ్చిన ముంజం ఆనంద్‌కుమార్ గుర్తించారు. వెంటనే ఇతర వాకర్స్‌కు చూపించడంతో వారు ఆసక్తిగా పరిశీలించారు. సాధారణంగా కనిపించే నత్తల కంటే ఇది పెద్దగా ఉండటంతో పలువురు ఫొటోలు తీసుకున్నారు. వర్షాకాలంలో నత్తలు బయటకు రావడం సహజమే అయినప్పటికీ, ఇంత భారీ పరిమాణంలో నత్త కనిపించడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది.

# వన దుర్గ భవాని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మేకల రాజ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక



మన ప్రజావాణి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 27.మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో వనదుర్గ భవాని ప్రెస్ క్లబ్ నూతన కమిటీని అధికారికంగా ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మేకల రాజ్ కుమార్ ను వన దుర్గ భవాని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా.నూతన అధ్యక్షులు మేకల రాజ్ కుమార్ మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ కమిటీ తనను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.పత్రికా మిత్రులు, మీడియా మిత్రుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సమాజంలో జర్నలిజం పట్ల ఉన్న గౌరవాన్ని మరింత పెంపొందించే విధంగా, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుతమైన పాత్రికేయ వృత్తికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న నూతన కమిటీ సభ్యులతో పాటు పత్రికా, మీడియా మిత్రులందరికీ మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు అధ్యక్షులు మేకల రాజ్ కుమార్ గౌరవాధ్యక్షులు పద్మ బిక్షపతి ఉపాధ్యక్షులు + సాయి గౌడ్ ప్రధాన కార్యదర్శి రాము సహాయ కార్యదర్శులు నరేష్ యాదవ్,కోశాధికారి మహేష్ ముఖ్య సలహాదారులు: కార్యవర్గ సభ్యులు సాయి గౌడ్, సందీప్ గౌడ్,బిక్షపతి, చింతల సిద్దు ఎల్లం సురేష్ పి శ్రీకాంత్ శ్రీనివాస్ గౌడ్ విలేకరులు పాల్గొన్నారు

# కొండాపూర్ గ్రామపంచాయతీలో ఓటరు జాబితాపై గ్రామ సభ



దండేపల్లి, ఆగస్టు 27 (సక్రమ ప్రజా పాలన):దండేపల్లి మండలం కొండాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి ఇప్ప రవళి--సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలో బూత్ స్థాయి అధికారి గంధం భాగ్యమ్మ, గ్రామపంచాయతీ అధికారి వెంకటస్వామి ముసాయిదా ఓటరు జాబితాలోని వివరాలను గ్రామ ప్రజలకు వివరించారు.గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. జాబితాలో పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా, పేరు, చిరునామా తదితర వివరాల్లో మార్పులు అవసరమైనా సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితా సవరణకు సంబంధించిన ప్రజల సందేహాలను నివృత్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మన్నే రవికుమార్, పంచాయతీ కార్యదర్శి దర్శనాల నాగేష్, క్షేత్ర సహాయకుడు కొల్లూరి సతీష్, వార్డు సభ్యుడు మాదాసు సుమన్, ఆశా కార్యకర్త మన్నే సుమలత, కారోబార్ ప్రభాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్లే మానవాళికి జీవనాధారం...!

● రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి మానవాళి మనుగడకు, పర్యావరణ పరిరక్షణకు చెట్లే ప్రధాన జీవనాధారమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామంలో నిర్వహించిన 'వనమహోత్సవం' కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి మంత్రి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్న ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత ఎల్నినో పరిస్థితికి



వాతావరణ సమతుల్యత దెబ్బతినడమే కారణమన్నారు. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే మనం ఇచ్చే నిజమైన కానుక అని తెలిపారు.

నాటిన ప్రతి మొక్కను చెట్టుగా మారే వరకు పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు దత్తత తీసుకున్నట్లు సంరక్షించాలన్నారు. ప్రతి గ్రామంలోనూ పచ్చదనం పెంపొందించడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, తిరుమలాయపాలెం మండల ఎంపీడీవో సిలార్ సాహెబ్, తహశీల్దార్ విల్సన్, ఎర్రగడ్డ గ్రామ పంచాయతీ సర్పంచ్ నల్లమల్ల కీర్తి నీరన్ కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేరళ రాష్ట్రంలో అత్యంత ఘనంగా జరుపుకునే జాతీయ పండుగ ఓనం

కూకట్పల్లి గ్రామం : (ప్రజావాణి) ఆగస్టు 27 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.మహాబలి చక్రవర్తి భూలోకానికి వచ్చే జ్ఞాపకార్థం మరియు పంటలు సమృద్ధిగా పండిన ఆనందానికి ప్రతీకగా 10 రోజుల పాటు జరుపుకుంటారు.మహాబలి చక్రవర్తి రాక: ప్రహ్లాదుని మనుమడైన మహాబలి చక్రవర్తి తన ప్రజలను కన్నబిడ్డల వలె పరిపాలించాడు. ఆయన పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండేవారు. మహావిష్ణువు వామనావతారంతో బలి చక్రవర్తిని పాతాళానికి అణచివేసినప్పటికీ, ఏడాదికోసారి తన ప్రజలను చూసేందుకు భూలోకానికి వచ్చేలా వరం ప్రసాదించాడు.ఆ విధంగా బలి చక్రవర్తి జ్ఞాపకార్థం ఈ పండుగను జరుపుకుంటారు.వ్యవసాయ పండుగ: మలయాళ క్యాలెండర్ ప్రకారం మొదటి నెల అయిన 'చింగం' మాసంలో



(ఆగస్టు - సెప్టెంబర్) పంట చేతికి వచ్చిన సంతోషానికి గుర్తుగా ఈ పండుగ వస్తుంది.పూల రంగుల పూజా ముగ్గులు (పూకోలం): మహాబలికి స్వాగతం పలకడానికి ఇళ్ల ముందు రంగురంగుల పూలతో అందమైన ముగ్గులు (పూకోలం) వేస్తారు.ఓనం సద్య (విందు భోజనం): అరిటాకులో సుమారు 26 రకాల సాంప్రదాయ వంటకాలతో కూడిన మహా విందును 'సద్య' అంటారు. దీనిని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆరగిస్తారు.సాంస్కృతిక వేడుకలు: కేరళలో ఈ పది రోజుల పాటు వల్లంకళి (పాముల పడవల పోటీ), పులికళి (పులి వేషధారణ నృత్యాలు), మరియు సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తారు.ఐక్యతకు ప్రతీక: కులమత భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఈ పండుగను జరుపుకుంటారు.

# కొత్త ఓటర్లకు సర్ సరికొత్త అవకాశం

● ఓటర్లకు అన్యాయం జరుగకుండా చూడాలి
● ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 27 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నిజమైన ఓటర్లకు సర్ తో ఎలాంటి అన్యాయం జరుగకుండా చూడాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కారణం లేకుండా అకారణంగా తొలగించకూడదని సూచించారు. అయినప్పటికీ జాబితాలో పేరు లేకుంటే ఆధారాలతో తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు ఉప్పల్ నియోజకవర్గంలోని మీర్పేట్ ఎదీ కాలనీ, నాచారం, శక్తిసాయి నగర్ డివిజన్ లలో



గురువారం జరిగిన సర్ వార్డు సభలకు పరమేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు.కొత్త ఓటర్లు ఎవరినైనా నమోదు చేసుకొని వారుంటే వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని



అర్హత కలిగిన వారు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఎత్తొండ క్యాంప్లో నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ.

● రూ.20 లక్షల వ్యయంతో నూతన జీపీ భవన నిర్మాణం.
● ఎన్ఆర్ఈజీఎస్ ని ధులతో సర్పంచ్ వీరమణి అర్జున్ గ్రామాభివృద్ధికి శ్రీకారం.
● ఎత్తొండ క్యాంప్లో ఘనంగా పంచాయతీ భవన శంకుస్థాపన కార్యక్రమం.

కోటగిరి/ప్రజావాణి:-పరిపాలన సౌలభ్యం కోసం నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నామని ఎత్తొండ క్యాంప్ సర్పంచ్ గైని వీరమణి అర్జున్ పేర్కొన్నారు.గురువారం కోటగిరి



మండలంలోని ఎత్తొండ క్యాంప్ గ్రామంలో ఆమె పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గైని వీరమణి అర్జున్ మాట్లాడుతూ.ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్స్ క్రింద రూ.20 లక్షల వ్యయంతో నూతన జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు.గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు, ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోనేరు తరుణ్ సాయి తేజ,పంచాయతీ కార్యదర్శి ఉదయ భాస్కర్,వార్డు సభ్యులు జి.రాములు,ఎస్.కే.ఇక్బాల్, సాలియా బేగం జమీర్,జీ.శివకృష్ణ, సునీత,రాజేశ్వరి,శైలజ,గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సామూహిక రక్షాబంధన్ వేడుకలు



● ఎన్ ఎస్ ఎస్ పోగ్రామ్ అధికారి శ్రీనివాస్

మద్దూరు ఆగస్టు27, ప్రజా వాణి,మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు అందరూ సోదర భావంతో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులు "నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష"అని నినాదాలు చేస్తూ ఒకరికొకరు రాఖీలను ధరించారు.రాఖీ పౌర్ణమి యొక్క విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి పి.శ్రీనివాస్ ప్రాచీన పురాణాలలో పేర్కొన్న చరిత్రలను గూర్చి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో ముఖ్యంగా "దేవేంద్రుడు- సచిదేవి" మరియు "బలి చక్రవర్తి- లక్ష్మీదేవి" మరియు "శ్రీకృష్ణుడు - ద్రౌపది" యొక్క చరిత్రలను విద్యార్థులకు చక్కగా వివరిస్తూ రక్షాబంధన్ యొక్క ప్రాముఖ్యతనుతెలిపారు. కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు సోదరుభావంతో కలిసి మెలిసి ఉండడానికి ఒకరికొకరు రాఖీలు కట్టుకోవాలని సూచించారు. విద్యార్థులు అందరు సామూహికంగా ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకొని తదనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కొలను శ్రీనివాస్,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏం అర్ పి ఎస్ బలోపేతానికి కృషి చేయాలీ

● ఏం అర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మల్లిగారి యాదయ్య



మద్దూరు ఆగస్టు27, ప్రజా వాణి, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ అదే ఆదేశానుసారంగా మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో మండల ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జి పాకాల ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మల్లిగారి యాదగిరి ముఖ్యఅతిథిగా పాల్గొని లద్నూర్ గ్రామంలోని ఎమ్మార్పీఎస్ నాయకులతో ఏం అర్ పి ఎస్ బలోపేతంపై చర్చించారు.మద్దూరు మండల కేంద్రంలో 29తేదీ శనివారం రోజున ఉదయం 10 గంటలకు మండల సమావేశం మరియు మండల కమిటీ నియామకం ఉంటుందని మండల ఏం అర్ పి ఎస్ ఇంచార్జి పాకాల ఇసాక్ మాదిగ తెలిపారు.ఈ సమావేశానికి ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి రావాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో గ్రామ అధ్యక్షుడు కొమ్ము భాస్కర్,మాజీ సర్పంచులు రామడుగు బాలరాజు,జీడికంటి సుదర్శన్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గాదపాక కుమార్, సీనియర్ నాయకులు మంద యాదయ్య, జీడికంటి రాజ్ కుమార్, జీడికంటి జోసఫ్, రామడుగు బాలయ్య కొమ్ము యాకూబ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రజాకార్ల రాక్షసత్వాన్ని ఎదిరించి చరిత్రలో నిలిచిన "వీర బైరాన్‌పల్లి"

- జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిలి
- 125 మంది అమరవీరుల త్యాగం.. తరతరాలకు పోరాట స్ఫూర్తి
- బైరాన్‌పల్లి చరిత్రను భావితరాలకు చాటిచెప్పాలిలి
- వీర బైరాన్‌పల్లి ని చారిత్రక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలిలి
- బైరాన్‌పల్లి కా దు.. వీర బైరాన్‌పల్లిగా పేరు మార్చాలి
- వీరుల త్యాగం వృథా కాదు.. బైరాన్‌పల్లి అభివృద్ధికి కృషి చేస్తాలి
- వీర బైరాన్‌పల్లి చరిత్ర దేశంలోని ప్రతి విద్యార్థికి తెలియాలి
- అమరవీరుల కుటుంబాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా పోరాడతా
- ఆరు నెలల్లో అభివృద్ధి పనులకు మంజూర్లు చేయిస్తాలి
- వీర బైరాన్‌పల్లి అమరవీరులకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

**మద్దూరు ఆగస్టు27, ప్రజా వాణీ,**తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేసిన వీర బైరాన్‌పల్లి అమరవీరుల స్మరణ దినం సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గురువారం బైరాన్‌పల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బర్మా రాజమల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 1948 ఆగస్టు 27న రజాకార్ల దుశ్చర్యలకు బలై ప్రాణత్యాగం చేసిన 125 మంది వీరులకు, వారి కుటుంబ సభ్యులకు శిరస్సు వంచి జోహార్లు అర్పించారు.అనంతరం నాటి అమరవీరుల కుటుంబ సభ్యులను, తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో పాల్గొన్న వారిని,ప్రత్యేక పాత్ర పోషించిన ప్రముఖులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మా నించారు. బైరాన్‌పల్లి పోరాట చరిత్రను వెలికితీసి,అనేక విషయాలను సేకరించి పుస్తక రూపంలో అందించిన డాక్టర్ చందా రామయ్య కూడా ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..



ఆయుధాలు కలిగిన నిజాం సైన్యాలను సైతం ఎలాంటి ఆధునిక ఆయుధాలు లేకుండా కారం పొడి, కట్టెలు, సొంతంగా తయారు చేసుకున్న మందుగుండుతో బైరాన్‌పల్లి ప్రజలు ధైర్యంగా ఎదుర్కొన్నారని కొనియాడారు.రజాకార్ల దాడులను నాలుగు సార్లు తిప్పికొట్టిన అనంతరం భారీ సంఖ్యలో వచ్చిన సైన్యం గ్రామంపై దాడి చేసి మారణకాండకు పాల్ప డిందని ఆవేదన వ్యక్తం చేశారు.
బైరాన్‌పల్లి పోరాటం ఒక్క గ్రామానికి పరిమితమైనది కాదని, మద్దూరు, లింగాపూర్, కూటికల్, బెక్కల్, దూల్మెట తదితర చుట్టు పక్కల గ్రామాల ప్రజలను రజాకార్ల దాడుల నుంచి రక్షించడంలో బైరాన్‌పల్లి యువకులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. గ్రామ బురుజును రక్షణ కేంద్రంగా ఏర్పాటు చేసుకుని అనేక గ్రామాల ప్రజలకు అండగా నిలిచిన వీరుల చరిత్రను కొనియాడారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన బైరాన్‌పల్లి గ్రామానికి అధికారికంగా వీర బైరాన్‌పల్లిగా పేరు మార్చాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఇప్పటికే వినతిపత్రం అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం నుంచి ఎలాంటి అదనపు ఖర్చు లేకుండానే చేయగలిగే పేరు మార్పు విషయంలో ఇంతకాలం ఎందుకు జాప్యం జరిగిందో అర్థం కావడం లేదన్నారు.ఈ విషయంలో మరోసారి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పేరు మార్పు జరిగేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.వీర బైరాన్‌పల్లి గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులన్నింటినీ రాబోయే ఆరు నెలల్లో మంజూరు చేయించేలా దగ్గరుండి పర్యవేక్షి స్తానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. బైరాన్‌పల్లి చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన బురుజు ప్రస్తుతం శిథిలా వస్థకు చేరుకోవడం బాధాకరమన్నారు. ఈ బురుజును పునరుద్ధరించి స్మారక చిహ్నంగా, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కోరినట్లు తెలిపారు.ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్కరికీ నాటి ప్రజల పోరాటం, త్యాగం, ధైర్య సాహసాలు స్ఫూర్తినిచ్చేలా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంద న్నారు.తెలంగాణ జలియన్‌వాలాబాగ్‌గా చరిత్రలో నిలిచిన బైరాన్‌పల్లి పోరాట గాథను భవిష్యత్ తరాలు తెలుసుకునేలా తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా పాఠశాల పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ చరిత్ర ఒక్క బైరాన్‌పల్లి ప్రజలదో, తెలంగాణ ప్రజలదో కాదని.. అణచివేతకు వ్యతిరేకంగా పోరాడే ప్రపంచంలోని ప్రజలందరికీ స్ఫూర్తినిచ్చే చరిత్ర అని పేర్కొన్నారు.నాటి పోరాటంలో త్యాగాలు చేసిన అమరవీరుల కుటుంబాలకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో న్యాయం



జరగలేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.ఆ కుటుంబాల వారసులకు ప్రభుత్వం నుంచి తగిన సహాయం,గౌరవం అందేలా పోరాడుతానని హామీ ఇచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వెలుగులోకి తీసుకురా వడానికి పుస్తకాలు, వ్యాసాలు రాస్తూ, తెలంగాణ అంతటా తిరిగి సమాచారాన్ని సేకరించిన డాక్టర్ చందా రామయ్య సేవలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.నేటి 15, 20,30 ఏళ్ల యువతకు వీర బైరాన్‌పల్లి చరిత్ర, అమర వీరుల త్యాగాలు పూర్తిగా తెలియాల్సిన అవసరం ఉంది.బైపాస్ సర్జరీ అనంతరం కూడా చందా రామయ్య వెనుకడుగు వేయ కుండా బైరాన్‌పల్లి గ్రామంలోని ప్రతి వార్డులో పర్యటించి, ప్రజల అభి ప్రాయాలు తెలుసుకుని, నాటి అమరవీరుల కుటుంబాలను కలిసి వివరాలను సేకరించారు.. నాటి సంఘటనలు కేవలం కథలుగా మిగిలిపోకుండా, పుస్తకాలు మరియు ఇతర రూపాల్లో భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. సుమారు 4 వేల మంది అమరులైన తెలంగాణ సాయుధ పోరాటంలో బైరాన్‌పల్లి త్యాగం ప్రత్యేకమైనదని, ఈ ప్రాంతం ఉద్యమానికి గొప్ప స్ఫూర్తిగా నిలిచిందన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొము రయ్య, పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వంటి మహనీయుల త్యాగాలతో జనగామ ప్రాంతానికి ప్రత్యేక చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు.
గ్రామ ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను చిన్నవైనా, పెద్దవైనా పరిష్కరించేందుకు కచ్చితంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వంలో ఉంటే ఆరు నెలల్లోనే పూర్తి చేసేవాడిని. ప్రస్తుతం ప్రభుత్వం తమ చేతుల్లో లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, భవిష్యత్‌లో అవకాశం వచ్చినప్పుడు ఆరు నెలల్లోనే అభివృద్ధి పనులను పూర్తి చేసి చూపిస్తాను. బైరాన్‌పల్లి మట్టి వందలాది మంది అమరుల రక్తంతో తడిసిన పవిత్ర గడ్డ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ నేలపై అడుగుపెట్టిన ప్రతి ఒక్కరిలో పోరాట స్ఫూర్తి,ధైర్యం, ఉత్సాహం రగిలేలా వీర బైరాన్ పల్లి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టి ఆర్ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద యాదగిరి, మాజీ ఎంపీపి బద్దిపడిగే కృష్ణారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు శనిగరం సత్యనారాయణ,దాసరం బాలకృష్ణ, లీలా మనోహర్, రేణుక కనకరాజు, మౌనిక అనిల్, మాజీ జడ్ పి టి సి నాచగొని పద్మ వెంకట్ గౌడ్, మాజీ ఎంపీటి సి నర్సింహులు,బి అర్ ఎస్ మండల నాయకులు చొప్పరి సాగర్,నాగభూషణం,స్వాతంత్ర్య సమర యోధులు, ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ భారతి సెగ.. కాస్తుదారులకు వెన్నుపోటు.. పాత రికార్డుల పేరిట భూ బకాసురుల కబ్జాలు!

- ధరణి హయాం లోనే కాస్తు కాలం తొలగింపు.. భూభారతిలో పాత పట్టాదారుల పేరుపై రికార్డు నమోదు
- అక్రమార్కుల స్క్రీన్ ప్లే.. దొంగ కేసులు
- ఉత్సవ విగ్రహం ల మారిన ప్రజావాణి కార్యక్రమం.. స్పందించని యంత్రాంగం
- అధికారుల చుట్టూ తిరిగి బాధితుల చెప్పల జోడీలు మారుతున్నాయి తప్ప.. వారికి ఒరిగిన న్యాయం ఏమీ లేదు!
- భూభారతి సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు స్పందించాలి

**చెన్నారావుపేట ఆగస్టు 27 ప్రజావాణి** నమ్ముకున్న నేలతల్లే పరాయదవుతుంటే దశాబ్దాలుగా ఆ భూమిని నమ్ముకుని రికార్డులో ఉన్న కాస్తుదారులు కంటిమీద కునుకు లేకుండా కాలం వెళ్లదీస్తున్నారు.




ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి రికార్డులలో దొర్లిన సాంకేతిక లోపాలు, ధరణి హయంలోనే సాగుబడి (కాస్తు) కాలాన్ని తొలగించడం నిజమైన రైతులకు శాపంగా మారింది. భూములను మళ్లీ పాత పట్టదారుల పేరిట నమోదు చేయడంతో, క్షేత్రస్థాయిలో అసలు కాస్తుదారుల హక్కులు గాల్లో దీపాల్ల మారాయి.

**అక్రమార్కుల స్క్రీన్ ప్లే.. దొంగ కేసులు**

రికార్డుల్లోని లొసుగులనే ఆసరాగా చేసుకుని భూ కామంధులు రెచ్చిపోతున్నారు. తాజా కాగితాలను చూపిస్తూ సాగుదారులను భయభ్రాంతులకు గురిచేసి భూములను లాక్కోవడమే కాకుండా అక్రమ అమ్మకాలకు తెరలేపారు. ప్రశ్నించిన వారిపై మహిళలను ముందుంచి దొంగ కేసులు పెడతామంటూ బెదిరింపులకు దిగుతున్నారు.

**ప్రజావాణి కేవలం కాగితాలకేనా?**

భూమి చేజారిపోతుందన్న ఆందోళనతో బాధితులు ప్రతివారం ఆర్డిఓ కలెక్టరేట్ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. అధికారులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన స్పందన కరువు అవడంతో 'కార్యక్రమం ఉత్సవ విగ్రహంలా మారిందని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ముడుపుల మత్తులో యంత్రాంగం**

అన్ని ఆధారాలు చూపిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోవడం వెనుక భారీగా ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అధికారుల అండదండలతోనే కబ్జాదారులు సైతం "మమ్మల్ని ఎవ్వరు ఏం చేయలేరు" అంటూ వీర్రవీగుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, విచారణ జరిపి కాస్తుదారుల హక్కులను కాపాడాలని అనుభవదారు కాస్తు రికార్డు కోల్పోయిన మండల రైతులు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# వాన వస్తే వంటలు... ఎండ కొడితే క్లాసులు బెక్కల్ పాఠశాల దుస్థితి

- వంద మంది విద్యార్థులకు రెండే తరగతి గదులు
- తరగతి గదులు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు
- అదనపు తరగతి గదులు నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకోలు

**మద్దూరు ఆగస్టు27, ప్రజా వాణి** మండలంలోని బెక్కల్ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు సుమారు 100 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 100 మంది విద్యార్థులకు రెండు తరగతి గదులు ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని, పాఠశాలలో వంటగది లేకపోవడంతో విద్యార్థుల చదువు కొరకు ఏర్పాటు



చేసిన రేకుల షెడ్డు కింద వంటలు చేయడం, పక్కనే విద్యార్థులు చదువుకుంటుండడంతో పొగతో విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి




తీసుకువెళ్లి పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, భోజనశాల నిర్మాణం ఏర్పాటు చేయుటకు అధికారులను సంప్రదించి నిధులు మంజూరు చేసేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన



**ప్రజావాణి వేములవాడ టౌన్ 27 ఆగస్ట్ 2026**వేములవాడ పట్టణంలోని 2వ వార్డులోనీ శాత్రాజుపల్లి రెడ్డి సంక్షేమ సంఘం వద్ద కృష్ణ సింధూర నేత్ర కేంద్రంలో ఎల్.వి. ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, సిరిసిల్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా పలువురికి నేత్ర పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలు ఉన్న వారికి వైద్యులు సూచనలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. మరింత వైద్యం అవసరమైన వారికి తదుపరి చికిత్సకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా 2వ వార్డు కౌన్సిలర్ ఎనుగు జ్యోతి. సొసైటీ చైర్మన్. ఏనుగు.తిరుమతి రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన నేత్ర వైద్య శిబిరానికి మంచి స్పందన రావడం సంతోషకరమన్నారు. శిబిరం నిర్వహించిన ఎల్.వి. ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# గుడిపల్లిలో ఘనంగా వనమహోత్సవం

- మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం: సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి

**దేవరకొండ, గుడిపల్లి, ఆగస్టు 27:** గుడిపల్లి మండల కేంద్రంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ముందుగా మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి



బాధ్యత అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. "భవిష్యత్తును కాపాడుదాం" అనే నినాదంతో ప్రభుత్వం మొక్కలు నాటడం, వాటి సంరక్షణపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తోందన్నారు.మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కాలుష్యాన్ని కట్టడి చేస్తూ గుడిపల్లి గ్రామాన్ని హరితమయంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు అటవీశాఖ, గ్రామపంచాయతీతో పాటు ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అరవపల్లి శ్రీనయ్య, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ భూతం అనిత, వి.బి.జి. రాంజీ, కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం లో పారిశుధ్య కార్మికుల కొరత

- ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి ని కలిసిన కార్మికులు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 27 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** పారిశుధ్య కార్మికుల కొరతపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన కార్మికులు ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో పారిశుధ్య కార్మికుల సంఖ్య తక్కువగా ఉండటంతో పనిభారం పెరిగి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు పారిశుధ్య కార్మికులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి తమ సమస్యను వివరించారు.ప్రస్తుతం కార్మికుల కొరత కారణంగా పారిశుధ్య నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయనిప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సంఖ్యలో సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ని కోరారు.కార్మికుల సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , ఈ విషయాన్ని సంబంధిత కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య సేవలు నిరంతరం కొనసాగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

# మమకారాల మురిపెం... సిద్ధార్థలో ముందస్తు రాఖీ సంబరం!

**చెన్నారావుపేట ఆగస్టు 27 ప్రజావాణి** అమ్మ ప్రేమ తర్వాత అంతటి పవిత్రమైన అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి వేదికైంది సిద్ధార్థ గురుకుల హైస్కూల్. మండల కేంద్రంలోని ఈ పాఠశాలలో గురువారం రక్షాబంధన్ వేడుకలు ముందస్తుగా, అత్యంత కోలాహలంగా



సాగాయి. విద్యార్థినులు తమ తోటి విద్యార్థుల మణికట్టుపై అనురాగ తోరణాలుగా రాఖీలు కట్టి, మధురాన్నాలు తినిపించి పండుగ వాతావరణాన్ని నింపారు.?ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. యుగయుగాల భారతీయ సంస్కృతికి, ఆప్యాయతలకు ప్రతీక రక్షాబంధనం అని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే ఇలాంటి సాంప్రదాయ వేడుకలు జరపడం వల్ల పిల్లల్లో సోదరభావం,బాధ్యతాయుతమైన ప్రవర్తన పెరుగుతాయని పేర్కొన్నారు.?ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ వీరమల్ల మాధవరెడ్డి, ప్రిన్సిపాల్ అండేం కరుణాకర్ రెడ్డి, మేడి రమేష్ గౌడ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్ ఓ సి అందజేత



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 27, ప్రజావాణి:**అనారోగ్యంతో బాధపడుతున్న కొండ్ర శ్రీనివాస్‌కు మంత్రి శ్రీధర్ బాబు భరోసా మంథని నియోజకవర్గం మంథని పట్టణంలోని మజీద్‌వాడకు చెందిన కొండ్ర శ్రీనివాస్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం కావాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం శ్రీనివాస్‌కు రూ.5 లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆస్పత్రి సహాయకులు ఈ ఎల్ఓసీని శ్రీనివాస్‌కు అందజేశారు.ఈ సందర్భంగా వైద్య సహాయం అందించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గూడెంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన

● సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్






**బెజ్జంకి,ఆగష్టు 27(ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గూడెం గ్రామంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీలో మరింత పారదర్శకత ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం SIR (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ )లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాపై గ్రామ సభ నిర్వహించారు. ప్రజలు తమ వివరాలను పరిశీలించుకొని, ఏవైనా అభ్యంతరాలు లేదా మార్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్శురాములు, కార్యదర్శి యాదగిరి, వార్డు సభ్యులు నూనె రాములు, బోనాల రమేశ్, జోసెఫ్ మేరీ, బీఎల్ఓ సరోజన, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, ఉద్యోగ నిరసన..టీజేఏసీ పిలుపుతో నల్లబ్యాడ్జీలతో ధర్నా



**చెన్నారావుపేట ఆగస్టు 27 ప్రజావాణి** హక్కుల సాధన కోసం ఉద్యోగ వర్గాలు మళ్లీ పోరుబాట పట్టాయి. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేఏసీ) పిలుపు మేరకు గురువారం చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణం ఉద్యోగుల నిరసన గళంతో హోరెత్తింది. మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మరియు నాల్గవ తరగతి (క్లాస్-నాల్గవ) ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవ్వడమే కాకుండా, కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఏళ్లుగా ఎదురుచూస్తున్నా తమ న్యాయమైన కోరికలపై ప్రభుత్వం మౌనం వహించడం తగదని నాయకులు మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కార్ కన్నుతెరిచి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.నూతన వేతన సవరణ కమిటీ నివేదికను వెంటనే ఆమోదించి ఉద్యోగులకు ఊరట నివ్వాలనీ, సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో పడిపోయిన ఆరు డిఎ కరువు భత్యం వాయిదాలను ఒకేసారి ఖాతాల్లో జమ చేయాలనీ,ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రత లేని సిపిఎస్ విధానానికి స్వస్తి చెప్పి, పాత పెన్షన్ పథకాన్ని తక్షణమే అమల్లోకి తేవాలనీ అన్నారు.పేరుకే ఉన్న ఆరోగ్య రక్షణ పథకాన్ని కాకుండా, ప్రతి కార్పొరేట్ ఆసుపత్రిలో ఉద్యోగులు, పెన్షనర్లకు రూపాయి ఖర్చు లేని 'క్యాష్‌లెస్' వైద్యం అందేలా ఈహెచ్‌ఎస్‌ను పటిష్టం చేయాలనీ కోరారు.?ప్రభుత్వం తీరు మారకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని, మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాన్ని తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, క్లాస్-నాల్గవ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో కన్నులపండువగా రక్షాబంధన్: సమాజ రక్షణే ధ్యేయంగా సాగాలి





**చెన్నారావుపేట ఆగస్టు 27 ప్రజావాణి** రాఖీ పండుగ కేవలం దారాల బంధం కాదు.. సమాజ పరిరక్షణకు, భరోసాకు సంకేతమని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సంగెం శంకర్ ఉద్ఘాటించారు. గురువారం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకలు గ్రామంలో అంబరాన్నంటాయి. స్థానిక గ్రామ పంచాయతీతో పాటు జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల ప్రాంగణాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

?ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. నేను నీకు రక్షణ.. నువ్వు నాకు రక్షణ.. మనిద్దరం ఈ దేశానికి శ్రీరామ రక్ష అనే ఆలోచన ప్రతీ ఒక్కరిలో రగిలినప్పుడే దేశ సంస్కృతి, సంప్రదాయాలు సురక్షితంగా ఉంటాయని పిలుపునిచ్చారు. రక్షాబంధన్ భారతీయ కుటుంబ వ్యవస్థ వైభవానికి, సోదరభావానికి అద్దం పడుతుందన్నారు.?ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఈదునూరి విజయ్ కుమార్ రెడ్డి, కాసాని కరుణాకర్, నవీన్ల రాజు, మద్ది మల్లేశం, గుల్లపల్లి వెంకన్న, రెడ్డబోయిన ధర్మ, బార్పట్ల రమేష్, మెరుగు కుమారస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో రక్షాబంధన్ వేడుకలు





**రాయికల్, ఆగస్టు 27 (ప్రజావాణి):** సోదర సోదరీమణుల అనుబంధానికి, ప్రేమకు ప్రతీక అయిన రక్షాబంధన్ పండుగను రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గురువారం అత్యంత వైభవంగా,కన్నుల పండుగగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ మొత్తం పండుగ శోభను సంతరించుకుంది. చిన్నారులందరూ సంప్రదాయ దుస్తుల్లో, చేతికి రంగురంగుల రాఖీలు కట్టుకుని ఉత్సాహంగా కనిపించారు.విద్యార్థినీ విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని, మిఠాయిలు పంచుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు.ఈ వేడుకల్లో విద్యార్థులు భారీ రాఖీ ఆకారంలో కూర్చుని ప్రధాన ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు ఒక క్రమ పద్ధతిలో కూర్చొని భారీ రాఖీ ఆకారాన్ని ఆవిష్కరించడం అందరినీ ఆకట్టుకుంది. దీనిని చూసేందుకు తల్లిదండ్రులు, స్థానికులు ఆసక్తి చూపారు. ఈ దృశ్యం పాఠశాలకే ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ జూపల్లి వేణుగోపాల్ రావు రక్షాబంధన్ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. రాఖీ అనేది కేవలం దారం మాత్రమే కాదు, అది జీవితాంతం అన్న తన చెల్లెలిని కాపాడుకుంటానని ఇచ్చే మాట అని, ప్రేమ, నమ్మకం, బాధ్యతకు ప్రతీక అని తెలిపారు. భారతీయ సంస్కృతిలో ఇలాంటి పండుగలు కుటుంబ వ్యవస్థను బలపరుస్తాయని,సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.పిల్లల్లో చిన్ననాటి నుండే భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, నైతిక విలువలు, సోదరభావం పెంపొందించాలనే ఉద్దేశ్యంతోనే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# రోస్టర్ విధానాన్ని సవరించి మాలలకు న్యాయం చేయాలి

● ఆగస్టు 31న చలో సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేయాలి:

● జై తెలంగాణ మాల మహానాడు






**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 27** విద్యా, ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి, రోస్టర్ విధానాన్ని సమీక్షించి వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 31న నిర్వహించనున్న చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జై తెలంగాణ మాల మహానాడు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, దళితరత్న నల్లల కనకరాజు పిలుపునిచ్చారు.గురువారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను నల్లల కనకరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ప్రధాన ఉద్దేశం అణగారిన వర్గాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడమేనని అన్నారు.

ప్రస్తుత రోస్టర్ విధానం కారణంగా మాలలకు దక్కాల్సిన అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోస్టర్‌లో 22వ స్థానం మహిళలకు, 46వ స్థానం పురుషులకు కేటాయించడం వల్ల ఉద్యోగ నియామకాల్లో మాలలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఈ విధానం కారణంగా ఒక తరం విద్యార్థులు, నిరుద్యోగులు అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.గత 30 ఏళ్లుగా వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేస్తున్నామని, రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. మాల విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుకున్నప్పటికీ నియామకాల సమయంలో రోస్టర్ లోపాల కారణంగా వారి కష్టం వృథా అవుతోందని అన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, ప్రస్తుత రోస్టర్ విధానం వల్ల మాల ఉద్యోగులు, విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోందని అన్నారు. మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేలా రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేశారు.ఆగస్టు 31లోపు ప్రభుత్వం ఈ సమస్యపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగర అధ్యక్షులు మద్దెల రాజేందర్, మానకొండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి లింగం కుమార్, రాష్ట్ర నాయకులు గూళ్ల రాజు, కోదాటి రాజకొమురయ్య, కుంచం మల్లయ్య, కట్టెకొల మధు, మట్ట రాజయ్య, కాసర్ల సాంబశివరావు, పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గొర్రె జితేందర్, జిల్లా నాయకులు ఎర్ర రాజయ్య, మద్దెల శ్రీను, బండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీని తక్షణమే ప్రకటించి ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి



**రాయికల్, ఆగస్టు 27 (ప్రజావాణి):**ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, రెండవ పీఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో గురువారం జగిత్యాల కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు.జగిత్యాల జిల్లా టీజీఈజేఏసీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాధర్నాకు వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్‌యుపిపిటిఎస్) జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరిని వీడాలన్నారు. రెండవ పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగులకు ఈహెచ్ఎస్ సౌకర్యాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏలు, ఇతర ఆర్థిక, సేవా సంబంధిత బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీజీయూఎస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్,బీటీఎఫ్ అధ్యక్షులు డి. శంకర్,ఎస్సీ-ఎస్టీ అధ్యక్షులు నకుమల్ల నర్సయ్య,గోవింద్ నాయక్,రవీందర్ రెడ్డి, హరికిరణ్,సురేష్,నర్సింగరావు, జి.మహేష్,లక్ష్మారెడ్డి,ఎస్. సతీష్,మ్యాన పవన్,అనీల్ తదితర వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతదేశ గొప్ప సంస్కృతి సాంప్రదాయాల నిలయం

● అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 27, ప్రజావాణి:** భారతదేశ గొప్ప సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని, రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్ల అనురాగానికి అనుబంధానికి ప్రతి రూపమని కాకతీయ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మంథని పట్టణం కాకతీయ పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీ కట్టి రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. నువ్వు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనం ఇద్దరం దేశానికి రక్ష అనే నినాదాలతో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం ఒక గొప్ప సాంప్రదాయ సాంస్కృతిక నిలయమని పేర్కొన్నారు. చరిత్రలో రక్షాబంధన్ కు అత్యంత విశిష్టమైన ప్రాధాన్యతను సంతరించుకుందని, ప్రతి ఒక్కరు మన సాంప్రదాయం గౌరవించుకోవాలని గుర్తు చేశారు. రక్షాబంధన్ సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రత్యేకగా జరుపుకునే పండుగ అని తెలిపారు. కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని అప్పుడే ఐక్యంగా ఉంటామని ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రక్షాబంధన్ పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

● మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 27 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** అకారణంగా అర్హులైన ఓటర్లను తొలగించకండి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఈరోజు బీరప్ప గడ్డ డివిజన్లోని ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వార్డు సభా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బి ఎల్ ఏ లతో కలిసి పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం వారు ఓటర్ సవరణ కార్యక్రమానికి విచ్చేసిన ఎలక్షన్ ఇంచార్జ్ బిఎల్ ఓ లతో మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్కరికి ఓట్ల తొలగించవద్దని బిఎల్ఏ లు కూడా బిఎల్ఓ లతో సమన్వయ పరుచుకుంటూ బూతుల వారీగా డాక్యుమెంట్లు సబ్మిట్ చేయవలసిన నోటీసులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఓటర్ కు చేరే విధంగా సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితాలో ప్రతి ఒక్క అర్హునికి ఓటు వచ్చే విధంగా చేయాలని వారిని అభ్యర్థించడం జరిగింది అదేవిధంగా కొత్త ఓటర్లు 18 ఏళ్లు సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలని అన్నారు కొత్త ఓటర్లకు ఎటువంటి అపోహలు ఉన్న బిఎల్ఏ లు గాని బిఎల్వోలు గాని వారికి సహకరిస్తారని తెలిపారు.కార్యక్రమంలో బీరప్ప గడ్డ డివిజన్ కు సంబంధించిన బి ఎల్ వో లు బిఎల్ఏ లు వారి ఎలక్షన్ ఇన్చార్జి లు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు

● ఉప్పల్ ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 27 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాన్ని ఎత్తిచూపుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో భాగంగా సెప్టెంబర్ తెలంగాణ భవన్‌లో లోగో ఆవిష్కరణ, 7 రోజుల కార్యక్రమాలపై ప్రారంభ ప్రెస్‌మీట్.సెప్టెంబర్ నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు, బహిరంగ కరపత్రాల పంపిణీ, 420 ఫీట్ల ఫ్లెక్సీల ప్రదర్శన.సెప్టెంబర్ వ్యవసాయ విధ్వంసంపై రైతు నిరసనలు, 22 ఏ సీడ్ల భూముల కోసం హైదరాబాద్‌లో ధర్నాలు.సెప్టెంబర్ విద్యార్థులు, వికలాంగులు, మహిళలతో నిరసనలు.సెప్టెంబర్ విద్యార్థులు, యువత ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు సెప్టెంబర్ ఆదిలాబాద్, హైదరాబాద్‌తో పాటు గ్రామస్థాయిలో వివిధ నిరసన కార్యక్రమాలు సెప్టెంబర్ ప్రజావాణిలో 420 హామీల అమలుపై వినతిపత్రాల సమర్పణ సెప్టెంబర్ జిల్లా కేంద్రాల్లో 7 రోజుల కార్యక్రమాలపై ప్రెస్‌మీట్ నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడం ఈ కార్యక్రమాలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి..

- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్





**భద్రాద్రి జిల్లా బ్యూరో మన ప్రజావాణి (27 ఆగస్టు 26):** జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను గురువారం ఆదేశించారు. ఐడిఓసీ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో వ్యక్తుల జీవితాలుదుర్భరమవుతాయని, ముఖ్యంగా యువత వీటి బారిన పడకుండా ముందస్తు అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులు, యువత, కార్మికులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్మికులు పనిచేసే ప్రాంతాల్లో గంజాయి సరఫరాపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణా వంటి చర్యలను తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సంబంధిత శాఖలన్నీ ప్రణాళికబద్ధంగా సమన్వయంతో పనిచేస్తూ నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గత సమావేశం నుండి ప్రస్తుత సమావేశం వరకు నమోదైన కేసులు, వాటి పురోగతి, మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఆర్టీసీ ద్వారా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆర్టీసీ కండక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, అనుమానాస్పద వస్తువులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు, ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి తవ్వితే కఠిన చర్యలు తప్పవు

- సీఐ మహేందర్ రెడ్డి, తహసీల్దార్ సునీతరెడ్డి :



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 27 (ప్రజావాణి న్యూస్) :** ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి తరలిస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం సీఐ మద్ది మహేందర్ రెడ్డి, మండల తహసీల్దార్ సునీతరెడ్డి, హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలు రెవెన్యూ భూముల్లో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు అక్రమ రవాణకు పాల్పడే వారిపై పోలీస్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా నిఘా కొనసాగిస్తున్నాయని తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతారాంపేట్ గ్రామ రెవెన్యూ పరిధిలో అక్రమంగా మట్టి తవ్వి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీస్ రెవెన్యూ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమ మట్టి తవ్వకాలకు ఉపయోగిస్తున్న ఒక ఇటాచి వాహనాన్ని అధికారులు సీజ్ చేశారు. అక్రమమట్టి తవ్వకాలకు పాల్పడుతున్న వ్యక్తులపై క్రైమ్ నంబర్ 588/ 2026 కింద ఖ/రా 303(2), 329 (3)సెక్షన్లతో కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా మట్టి తవ్వడం తరలించడం చట్ట విరుద్ధమని ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అక్రమ మట్టి తవ్వకాలు మట్టి రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం అందినా వెంటనే పోలీస్ రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. అక్రమమట్టి తవ్వకాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తెలంగాణ రాష్ట్రంలోని భూభారతి, 22-ఏ, సమగ్ర రీసర్వే చేపట్టాలి..

- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్.
- వీ.సీ కు హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి జిల్లా బ్యూరో మన ప్రజావాణి (27 ఆగస్టు 26):** తెలంగాణ రాష్ట్రంలోని భూభారతి, 22-ఏ, సమగ్ర రీసర్వే చేసేందుకు నిర్దేశించిన అంశాల పై గురువారం రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ వీ.సీకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ.డీ.ఓ.సీలోని వీ.సీ హల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ భూభారతి డాటా ఆధారంగా ఎక్కడైనా 22ఎ ఎక్స్ టెంట్ లో తేడాలు వస్తే వాటిని భూభారతి పోర్టల్ లోనే పరిష్కరించాలని సూచించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల్లో 22ఏ కింద నమోదు అయినట్లు ఉంటే వాటిని గుర్తించి నిర్ణీత ప్రొఫార్మాలో మండల తాహాసిల్దార్ ల నుంచి సేకరించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఇందుకోసం స్టాండర్డ్ ఆపరేషన్ సిస్టం అమలు చేయాలని తెలియజేశారు. ఎస్.ఆర్.ఓలో వచ్చిన ఫిర్యాదులను ఏరోజుకారోజు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంచుకొని ఆ గ్రామంలో సమగ్రంగా భూ రీసర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని వాటి సత్ఫలితాలు ఆధారంగా అన్ని గ్రామాల్లో రీ-సర్వే చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ 9వ వార్డులో SIR ప్రక్రియపై అభ్యంతరాల స్వీకరణ



**ప్రజావాణి వేములవాడ టౌన్ 27 ఆగస్ట్ 2026 :**వేములవాడ పట్టణంలో SIR (స్పెషల్ ఇంటెన్షవ్ రెవిషన్ ) ప్రక్రియలో భాగంగా 9వ వార్డు పరిధిలోని పద్మశాలి సంఘంలో వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా SIR నోటీసులు అందుకున్న ఓటర్లు హాజరై తమకు సంబంధించిన అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో =× సూపర్వైజర్ శ్రీనివాస్, దీూాలు గుర్రం లత, రజిత, నీతూ కుమారి, దేవయ్య, సురేందర్ పాల్గొని ఓటర్ల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఓటర్ల వివరాలు, జాబితాలోని అంశాలను పరిశీలిస్తూ అవసరమైన ప్రక్రియపై వారికి సూచనలు అందించారు. కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల మమత అజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుక రమేష్, మైలారం రాము పాల్గొన్నారు.

# ఆడపిల్ల వద్దంటే అబార్షన్... భార్యగా మాత్రం కావాలా?

- జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 27, ప్రజావాణి:**ఆడపిల్ల పుడుతుందని తెలిసి గర్భంలోనే అంతం చేయాలని చూసిన సమాజం.. అదే ఆడపిల్ల పెళ్లి వయసుకు వచ్చేసరికి తమ కొడుకుకు సంబంధం కోసం వెతుకుతూ పరుగులు తీయడం ఎంతటి విరుద్ధమైన మనస్తత్వమో ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు అన్నారు.ఒకప్పుడు ఆడపిల్ల పుట్టడం భారమని భావించిన కుటుంబాలు, నేడు తమ కుమారులకు పెళ్లి చేసేందుకు మంచి చదువు, ఉద్యోగం, అందం, ఆస్తి ఉన్న అమ్మాయి కావాలని కోరుకుంటున్నాయని అన్నారు. కూతురిగా వద్దనుకున్న ఆడపిల్లనే కోడలిగా కోరుకోవడం సమాజంలోని ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.ఆడపిల్లలను గర్భంలోనే అంతం చేస్తూ పోతే భవిష్యత్తులో పెళ్లి చేసుకునే అమ్మాయిల సంఖ్య తగ్గిపోవడం సహజమేనన్నారు. ఇది ఒక కుటుంబానికి సంబంధించిన సమస్య కాదని, సమాజం మొత్తం ఎదుర్కొనే ప్రమాదమని తెలిపారు.

**కూతురిగా వద్దు... కోడలిగా కావాలా?**

“కూతురిగా వద్దు.. కోడలిగా మాత్రం కావాలి” అనే ఆలోచనకు స్వస్తి చెప్పాలని దార మధు పిలుపునిచ్చారు. ఆడపిల్లను భారంగా కాకుండా కుటుంబానికి, సమాజానికి భవిష్యత్తు బలంగా చూడాలని సూచించారు.

**కూతురు అంటే ఖర్చు కాదు**

కూతురు అంటే ఖర్చు కాదని, కుటుంబానికి వెలుగని.. బాధ్యత కాదని, సమాజానికి భవిష్యత్తని అన్నారు. ప్రతి ఆడపిల్లను పుట్టనివ్వాలని, చదివించాలని, ఎదగనివ్వాలని, గౌరవించాలని కోరారు. ఆడపిల్లను కూతురిగా గౌరవించినప్పుడే ఆమెను భార్యగా గౌరవించే సంస్కారం సమాజంలో బలపడుతుందని పేర్కొన్నారు.

# ఆదర్శ రైతు గుమ్మడి లింగన్న

- నివాళులర్పించిన ప్రముఖులు
- లింగన్న మృతి రైతులకు తీరనిలోటు
- వరంగల్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ ,
- ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ గజ్జల శ్యాంసుందర్.



**ములుగు జిల్లా ప్రతినిధి(ప్రజావాణి):-** ఆదర్శ రైతు గుమ్మడి లింగన్న మరణం తీరని లోటు అని ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ గజ్జల శ్యాంసుందర్, వరంగల్ 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం అడవి రంగాపూర్ గ్రామానికి చెందిన గుమ్మడి లింగయ్య ఆదర్శ రైతు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, గురువారం పలువురు ప్రముఖులు గ్రామానికి చేరుకొని లింగయ్య చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవం తీసుకువచ్చిన ఆదర్శ రైతుగా గుమ్మడి లింగయ్య పేరు కీర్తి సంపాదించాడని, తెలిపారు. పత్తి, మిర్చి, మొక్కజొన్న, ఆధునిక వ్యవసాయ, పామ్ ఆయిల్ తదితర పంటలను డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేసి పలువురికి ఆదర్శప్రాయుడయ్యాడని వారు పేర్కొన్నారు. ఆయనకు భార్య, కుమారుడు గుమ్మడి తిరుమల్, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కలం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ సర్వర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల సలేంద్రం, కలాం ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్లబెల్లి సాంబయ్య పటేల్, ఆదర్శ ఉపాధ్యాయులు, సూత్రాల రవి, నాయకులు ముష్కమల్ల సాంబయ్య, వరంగల్ నాయకులు సంతోష్, సిరంగి వెంకన్న, మాజీ సర్పంచ్ గుమ్మడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసులపై అపోహలు వద్దు.. ప్రజలకు భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ స్పష్టత

- ఓటు హక్కు తొలగింపు కోసం కాదని వి వరణ అవసరమైన పత్రాలతో వివరాలు సమర్పించాలి ప్రజలు ఆందోళన చెందవద్దని సూచన



**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో ఆగస్టు 27:-** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కొంతమంది ఓటర్లకు అందుతున్న నోటీసులపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించేందుకు భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ స్పష్టత ఇచ్చారు. ఎస్ఐఆర్ నోటీసులు అందినంత మాత్రాన ఓటు హక్కు రద్దవుతుందని, ఓటరు జాబితా నుంచి పేరును తొలగిస్తారని భావించాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఓటర్ల వివరాల పరిశీలనలో భాగంగా అవసరమైన సమాచారాన్ని, ఆధారాలను నిర్ధారించుకునేందుకు మాత్రమే సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. నోటీసు అందుకున్న వారు అందులో సూచించిన తేదీలోగా సంబంధిత అధికారులను సంప్రదించి తమ వద్ద ఉన్న అర్హతకు సంబంధించిన పత్రాలను సమర్పించాలని సూచించారు.

**పుట్టిన తేదీ ఆధారంగా పత్రాల పరిశీలన**

ఎస్ఐఆర్ ప్రక్రియలో పుట్టిన తేదీ ఆధారంగా అవసరమైన పత్రాల పరిశీలన ఉంటుందని అధికారులు వివరిస్తున్నారు. 01-07-1987కు ముందు జన్మించిన వారు, 01-07-1987 నుంచి 02-12-2004 మధ్య జన్మించిన వారు, అలాగే 02-12-2004 తర్వాత జన్మించిన వారి విషయంలో నిబంధనలకు అనుగుణంగా అవసరమైన గుర్తింపు, జనన తేదీ, తల్లిదండ్రులకు సంబంధించిన ఆధారాలను పరిశీలించే అవకాశం ఉంటుంది. ఓటర్లు తమ వద్ద అందుబాటులో ఉన్న చెల్లుబాటు అయ్యే పత్రాలను సిద్ధంగా ఉంచుకుని, నోటీసులో పేర్కొన్న సూచనల ప్రకారం అధికారులకు సమర్పించాలని సబ్ కలెక్టర్ సూచించారు.

**అపోహలకు తావివ్వొద్దు**

ఎస్ఐఆర్ నోటీసులు జారీ కావడాన్ని ఓటు హక్కు కోల్పోయే ప్రక్రియగా భావించవద్దని, అర్హత కలిగిన ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా ధ్రువీకరించుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఎవరైనా అనవసరంగా ప్రజలను భయాందోళనలకు గురిచేసే ప్రచారం చేస్తే నమ్మవద్దని సూచించారు. నోటీసు అందుకున్న ఓటర్లు సంబంధిత బి ఎల్ ఓ/ఈ ఆర్ ఓ అధికారులను సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని, సరైన సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని సబ్ కలెక్టర్ కోరారు. ప్రజల ఓటు హక్కు, ఓటర్ల జాబితా పారదర్శకతను కాపాడే ఉద్దేశంతోనే ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేశారు.

# మహిళల సంక్షేమానికి జనని నర్సింగ్ హోమ్ హెల్త్ డ్రైవ్.. ఉప్పరపల్లిలో ఉచిత వైద్య శిబిరం

- ఆరోగ్యవంతమైన మహిళే కుటుంబానికి శ్రీరామరక్ష: డాక్టర్ నవత





**చెన్నారావుపేట ఆగస్టు 27 ప్రజావాణి**ఆరోగ్యకరమైన స్త్రీనే బలమైన కుటుంబానికి పునాది అనే ముఖ్య ఉద్దేశంతో నర్సంపేటలోని జనని నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో గురువారం ప్రత్యేక మహిళా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ నవత స్వయంగా విచ్చేసి గ్రామంలోని మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. మహిళలు తమ ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవాలని, ముందస్తు పరీక్షల ద్వారా తీవ్రమైన వ్యాధులను అరికట్టవచ్చని ఈ సందర్భంగా డాక్టర్ నవత తెలిపారు. గ్రామీణ మహిళల్లో ఎక్కువగా కనిపించే ఐరన్ లోపాన్ని (ఎనీమియా) గుర్తించి దానికి తగిన పోషకాహార సూచనలు అందించారు. మహిళలను ముప్పు తిప్పలు పెట్టె గర్భాశయ ముఖద్వార (సర్వికల్) క్యాన్సర్ ముందస్తు లక్షణాలు నివారణోపాయాలపై సమగ్ర అవగాహన కల్పించారు. రుతుక్రమ లోపాలు, గైనకాలజీ సమస్యలు, వయస్సు పై బడటంతో వచ్చే మెనోపాజ్ శారీరక మార్పులపై ఉచిత వైద్య సలహాలు ఇచ్చారు. సంతానలేమితో బాధపడుతున్న వారికి అవసరమైన సలహాలు ఇవ్వడంతో పాటు గర్భిణులు పాటించాల్సిన ఆహార నియమాలు, క్రమబద్ధమైన వైద్య తనిఖీల గురించి వివరించారు. కుటుంబ బాధ్యతల్లో పడి స్వంత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని మహిళలకు డాక్టర్ నవత పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో గ్రామ మహిళలు, జనని నర్సింగ్ హోమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ గౌడ్ ని పరామర్శించిన మంత్రి శ్రీదర్ బాబు

- మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచన.





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 27**పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిల్ల శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కోరుకొప్పుల సత్యనారాయణ గౌడ్ గుండెపోటుతో కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు గురువారం ఆసుపత్రికి వెళ్లి సత్యనారాయణ గౌడ్‌ను పరామర్శించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సత్యనారాయణ గౌడ్‌కు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.మంత్రి వెంట గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం



**రాయికల్, ఆగస్టు 27 (ప్రజావాణి):** రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో గురువారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ దిండిగాల గంగు రామస్వామి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో 573 మంది లబ్ధిదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.అనంతరం గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నమోదైన 1187 మంది ఓటర్ల డ్రాఫ్ట్ ముసాయిదా జాబితాను బీఎల్ఓ గ్రామసభలో చదివి వినిపించారు. అందులో 61 మందిని వివిధ కారణాలతో తొలగించగా 1126 మంది ఓటర్లు మిగిలారని తెలిపారు. తొలగించిన వారిలో మరణించిన వారు 29 మంది, డబుల్ ఎంట్రీ 14, వలస వెళ్లిన వారు 16, వేరే గ్రామానికి చెందిన వారు 02 మంది ఉన్నారని వివరించారు.18 సంవత్సరాలు నిండి ఉండి ఎస్ఐఆర్ లో ఇంకా నమోదు కాని వారు ఎవరైనా ఉంటే వెంటనే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ముసాయిదా జాబితాను గ్రామ పంచాయతీ నోటీసు బోర్డుపై అతికించడం జరుగుతుందని, జాబితాలో ఏమైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, జీపీవో సుచిత్ర, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, కారోబార్ ప్రశాంత్, రేషన్ డీలర్ గాజం నర్సయ్య, వార్డు సభ్యులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సలహాలు సూచనలు పాటించాలి



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 27.** ప్రతి రైతు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తే అధిక దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ ఏడిఏ అంజని అన్నారు. గురువారం గుండారం రైతువేదికలో సేంద్రియ వ్యవసాయ సాగు విధానం, నానో ఎరువుల వాడకం, పెరటి తోటల పెంపకం గురించి రైతులకు అవ గాహన కార్యక్రమం కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, మంథని,అంజని మాట్లాడుతూ... సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగింది,అదేవిధంగా కెవికె రామగిరి ఖిల్లా శాస్త్రవేత్త వినోద్ కుమార్ మాట్లాడుతూ పెరటి తోటల పెంపకం వలన సమతుల్య ఆహారం ప్రజలకు అందుతుందని కావున రైతు సోదరులు ఇంటి వెనకాల ప్రాంతాలలో తప్పకుండా కూరగాయల సాగు పండ్ల సాగు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి కమాన్ పూర్ గిరిరామకృష్ణ మాట్లాడుతూ నానో ఎరువుల యొక్క ప్రాధాన్యతను సమర్థవంతంగా వినియోగించవలసిన సందర్భాలను వివరించడం జరిగింది. అదేవిధంగా జీవన ఎరువుల వాడకం గురించి,వినియోగించు విధానం తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ అంజని, కెవికె రామగిరి ఖిల్లా శాస్త్రవేత్త వినోద్ కుమార్ , మండల వ్యవసాయ అధికారి గిరిరామకృష్ణ వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్,రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.

# సోదర భావానికి ప్రతీక రాఖీ పండుగ

- రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు.
- జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు రాఖీలు కట్టిన ...
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.






**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-** రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్, జి. సంపత్ రావులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.గురువారం ములుగులోని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో రాఖీ పండుగను పురస్కరించుకొని ముందస్తుగా మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదరసోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఓటర్ జాబితా సవరణను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ
- ఎస్ ఐ ఆర్ పై నర్సాయపల్లి గ్రామ పంచాయతీలో సమావేశం



**మద్దూరు ఆగస్టు27, ప్రజా వాణి,** మండలంలోని నర్సాయపల్లి గ్రామ పంచాయతీలో మద్దూరు మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు,సర్పంచ్ శనిగరం.సత్యనారాయణ అధ్యక్షతన నర్సాయపల్లి గ్రామ పంచాయతీలో నర్సాయపల్లి గ్రామానికి చెందిన 81 మరియు 82 భాగాల ఓటర్ లిస్ట్ (ఎస్ ఐ ఆర్)ను బూత్ లెవెల్ అధికారులు చదివి వినిపించారు.మరియు ఓటర్ లిస్ట్ లో పేరు రాని వారు మరియు 18 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో మండల సీనియర్ ప్రవీణ్,గ్రామ పరిపాలన అధికారి రవి, పంచాయతీ కార్యదర్శి పి.భాస్కర్,టెక్నికేల్ అసిస్టెంట్ రమేష్, బి ఎల్ ఓలు,గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం:

- నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజావాణి శాయంపేట** మండల కేంద్రంలోని గట్లకానిపర్తి, శాయంపేట, పెద్దకోడెపాక గ్రామాల్లో ఏర్పాటు చేసిన వేదికలలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గట్లకానిపర్తి, నర్సింహులపల్లి, శాయంపేట, పత్తిపాక, కాట్రపల్లి, మైలారం, పెద్దకోడెపాక, గోవిందాపూర్, కొప్పుల గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. అనంతరం పెద్దకోడెపాక గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే తో పాటు తహశీల్దార్ పాల్గొన్నారు.స్మార్ట్ కార్డు విశిష్టతలు: అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లతో రూపొందించిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఒక బలమైన గుర్తింపు కార్డుగా ఉపయోగపడతాయి.పారదర్శక పంపిణీ: కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో దుర్వినియోగానికి తావులేకుండా, అర్హులకు నేరుగా ప్రభుత్వ ప్రయోజనాలు అందుతాయి.ప్రజా సంక్షేమం: ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలలో చైతన్యం పెరిగిందని, ప్రతి ఒక్కరి సంక్షేమం మరియు సామాజిక భద్రతకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో , పణి చంద్ర వ్యవసాయ శాఖ అధికారిలు, సంబంధిత గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

# మహమ్మారిగా మారిన గంజాయి, సైబర్ నేరాలు.. యువతా మేల్కో!

- ఉప్పరపల్లి కళాజాత సదస్సులో కేసముద్రం సీఐ సత్యనారాయణ సమరభేరి.!
- భద్రతకు 'సీసీ కన్ను'.. ప్రాణానికి 'హెల్మెట్' రక్షణ కవచం.!
- తల్లిదండ్రుల కలలు నిజం చేయడమే యువత ధ్యేయం కావాలి.. సర్పంచ్ ఏర్పుల సునీత-కుమారస్వామి .!





**కేసముద్రం, ఆగస్టు 26, ప్రజావాణి.** క్షణకాలం అలసత్వం.. జీవితాంతం విషాదం! ఒకవైపు ప్రాణాలు తీస్తున్న రోడ్డు ప్రమాదాలు, మరోవైపు యువత భవిష్యత్తును బుగ్గిపాలు చేస్తున్న గంజాయి, సైబర్ నేరాలు. ఈ సామాజిక మహమ్మారులను అంతమొందించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి అని కేసముద్రం మండల సీఐ సత్యనారాయణ పిలుపునిచ్చారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో బుధవారం రాత్రి నిర్వహించిన 'పోలీస్ కళాజాత' చైతన్య సదస్సు ప్రజల్లో ఆలోచనలు రేకెత్తించింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సీఐ సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి, సమాజాన్ని పట్టి పీడిస్తున్న పలు అంశాలపై గర్జించారు.

**ఆన్‌లైన్ మాయలో పడకండి.. గంజాయిని తరిమికొట్టండి!**

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు అమాయకులను నిలువునా ముంచుతున్నారని, లాటరీలు, నకిలీ లింకులు, ఓటీపీల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. స్మార్ట్‌ఫోన్‌లలో ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగులకు బానిసలై విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయి మహమ్మారిని అరికట్టడానికి గ్రామస్తులంతా పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

**హెల్మెట్ ప్రాణబంధువు.. నేరాల అదుపునకు 'సీసీ కెమెరా'.!**

ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇంటి నుంచి బయలుదేరేటప్పుడు కుటుంబ సభ్యుల ముఖాలను గుర్తుచేసుకోవాలని సీఐ భావోద్వేగంగా పిలుపునిచ్చారు. గ్రామాల్లో మరియు ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను వంద శాతం అదుపు చేయవచ్చన్నారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కఠిన చట్టాలను అమలు చేస్తోందని, సమాజంలో ఇంకా కొనసాగుతున్న మూఢనమ్మకాలను నమ్మవద్దని కోరారు.గ్రామంలో అపరిచితులు, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తక్షణమే 'డయల్ 100'కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీత-కుమారస్వామి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలకోర్చి చదివిస్తున్న విషయాన్ని విద్యార్థులు, యువత మరువరాదన్నారు.

చెడు వ్యసనాల బారిన పడి జీవితాలను రోడ్డున పడేసుకోవద్దని, బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.పోలీస్ కళాజాత బృందం తమ ఆటపాటలు, బుర్రకథలు, వీధినాటకాల ద్వారా సామాజిక రుగ్మతలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించి, ప్రజల చేత చప్పట్లు కొట్టించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆవుల ఐలయ్య , వార్డు సభ్యులు జెనిగల అనిల్ కుమార్, రాజబోయిన శ్రీనివాస్, బోనగిరి జ్యోతి, కంచ రాజ్ కుమార్,కుశీడే బాల కుమార్, తండా సంపత్, బండారు యాకమ్మ - గోపీనాథ్, మంద ప్రవీణ్, కారోబార్ కంచ కట్టయ్య, కానిస్టేబుల్ రాజేందర్, రాజు మరియు కళాజాత బృంద ఇఛార్జ్ వడ్లకొండ సతీష్, సభ్యులు మచ్చ పృథ్వీరాజ్, మంద ప్రవీణ్, గ్రామస్తులు మంచాల కుమారస్వామి, మంచాల యాకరాజ్యం, చాగంటి శ్రీనివాస్ ,పలుస వెంకన్న, ఎసల్ల సత్యనారాయణ ఎటురోజు రాజకుమార్ మరియు పంచాయితీ సిబ్బంది విజయ్, వెంకన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు మరియు గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# గిరిజన ఉపాధ్యాయులు, ఉద్యోగుల క్రీడా పోటీలు..

- సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా క్రీడా పోటీ.
- డివిజన్ స్థాయి క్రీడా ఎంపికలు..
- ఐటీడీఏ పిఓ బి.రాహుల్



**భద్రాచలం/మన ప్రజావాణి (27 ఆగస్టు 26):** వచ్చే నెలలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ క్రీడా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు ఉద్యోగులకు ప్రత్యేకంగా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించిన క్రీడా ఎంపికల్లో ఎంపికైన క్రీడాకారులకు 27 ఆగస్టు 2026న డివిజన్ స్థాయి క్రీడా ఎంపికలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

నిర్వహించిన క్రీడలు

1. వాలీబాల్ -- పురుషులు ఒ మహిళలు
2. షటిల్ బ్యాడ్మింటన్ -- పురుషులు ఒ మహిళలు
3. టెన్నికాయిట్ -- మహిళలు
4. క్యారమ్స్ -- పురుషులు ఒ మహిళలు
5. చెస్ -- పురుషులు ఒ మహిళలు
6. షాట్‌పుట్ -- పురుషులు ఒ మహిళలు
7. 60 మీటర్ల పరుగు -- పురుషులు ఒ మహిళలు
8. క్రికెట్ -- పురుషులు

డివిజన్ స్థాయి క్రీడలు నిర్వహించిన కేంద్రాలు..

1. భద్రాచలం డివిజన్ ఏహెచ్ఎస్ ఉప్పుసాక,
2. దమ్మపేట డివిజన్, ఏహెచ్ఎస్ కమలాపురం
3. ఇల్లందు డివిజన్, ఏహెచ్ఎస్ బుజ్జాయిగూడెం
4. ఖమ్మం డివిజన్, గిరిజన సంక్షేమ పాఠశాలలు
5. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు
6. ఏకలవ్య గురుకుల పాఠశాలలు, పై డివిజన్లు, గురుకుల పాఠశాలల నుండి డివిజన్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొంటారని ఆయన అన్నారు.

జిల్లా స్థాయి క్రీడలు

ఈనెల 29 ఒ 30 తేదీలలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ మోడల్ క్రీడా పాఠశాల, కిన్నెరసాని నందు నిర్వహించబడతాయని ఆయన అన్నారు. డివిజన్ స్థాయి క్రీడలలో ఎంపికైన ఉపాధ్యాయులు ఒ ఉద్యోగులందరూ జిల్లా స్థాయిలో నిర్వహించబడే క్రీడలకు 29-08-2026న ఉదయం 9:00 గంటలకు కిన్నెరసాని క్రీడా ప్రాంగణంలో తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని ఆయన అన్నారు.

ముఖ్య సూచనలు డివిజన్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలలో తప్పనిసరిగా పాల్గొనాలని, డివిజన్ స్థాయిలో ప్రతి ఈవెంట్ నుండి రెండు టీములను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన ప్రతి క్రీడాకారుడు నిర్ణీత సమయానికి హాజరై, సంబంధిత పీడీ/పీఈటీలు, క్రీడల నిర్వాహకులకు సహకరించాలని ఆయన కోరారు.

# పరిశ్రమల అనుమతుల్లో ఎలాంటి జాప్యం ఉండొద్దు...!

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతుల మంజూరులో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి టీజీ ఐ-పాస్ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో కలిసి పరిశ్రమల స్థాపనకు సంబంధించిన దరఖాస్తులు, అనుమతుల మంజూరు, పారిశ్రామిక ప్రోత్సాహకాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను నిర్ణీత గడువు లోగా మంజూరు చేయాలని, అనుమతుల ప్రక్రియలో అనవసర జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గత సమావేశం నుంచి 28 కొత్త యూనిట్లు 64 రకాల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోగా, వాటిలో 32 అనుమతులను నిర్ణీత సమయంలో మంజూరు చేసినట్లు తెలిపారు.అనుమతుల మంజూరులో సాంకేతిక సమస్యలు తలెత్తితే సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయం చేసుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఏదైనా దరఖాస్తు అనుమతిలో జాప్యం జరిగితే అందుకు గల కారణాలను తప్పనిసరిగా లిఖిత పూర్వకంగా నమోదు చేయాలని ఆదేశించారు.అనుమతి మంజూరుకు అవసరమైన అదనపు సమాచారం, వివరణలు లేదా ప్రశ్నలను దరఖాస్తుదారులకు స్పష్టంగా లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. తిరస్కరించే దరఖాస్తుల విషయంలో కూడా తగిన, స్పష్టమైన కారణాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు అందినట్లయితే వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.డీఐపీసీ సమావేశంలో మొత్తం 22 యూనిట్లకు వివిధ పారిశ్రామిక ప్రోత్సాహకాల క్రింద రూ. 2,58,18,743 మంజూరుకు ఆమోదం లభించింది.ఈ సమావేశంలో జీఎం ఇండస్ట్రీస్ ప్రవీణ్ కుమార్, ఎల్‌డీఎం రవి ప్రసాద్, ఆర్టీఓ శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముజాహిద్, ఇండస్ట్రీస్ ఏడి నకుల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు తమ వివరాలు లో ఏమైనా తప్పులు ఉన్నట్లయితే గ్రామ సభలలో తెలియజేయాలి

● మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 27 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఓటర్లు తమ ఓటరు వివరాలను పరిశీలించి ఏవైన తప్పులు, అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రామ సభలలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.

గురువారం శామీర్ పేట్ మండలంలో శామీర్ పేట్ గ్రామంలో సర్ పై నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ హాజరై, మట్లాడతూ గ్రామసభను పూర్తి పారదర్శకతతో, నిబంధనల ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటరు సవరణ పై ఏలాంటి సందేహాలు ఉన్న గ్రామ సభలలో నివృత్తి చేసుకోవాలన్నారు. 2002 లో ఓటరు జాబితాలో ఉన్న వివరాలు, ప్రస్తుతం ఉన్న జాబితాలో వివరాలు సరిచూడడం జరిగింది. మీరు ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలలో 2002 నాటి వివరాలు లేకపోయినట్లయిన, చిన్న చిన్న సవరణలు, ఉన్నట్లుతే వారి డాక్యుమెంట్స్ వెరిఫై చేసుకొని సవరణ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్స్ దీూా లు వచ్చి నోటీస్ ఇస్తారు, ఓటరుకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఇవ్వగలిగితే మీ పేరు ఫైనల్ జాబితాలో ఉంటుందని, ప్రతి ఒక ఓటరు బిఎల్ ఓలతో సహాకరించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు సవరణ జాబితాకు సంబంధించి 11 డాక్యుమెంట్స్ ఏవైతే ఉన్నాయో, మీ







దగ్గర ఏది అందుబాటులో ఉందని చూసుకొని ఆ డాక్యుమెంట్స్ బిఎల్ఓకు ఇస్తే తప్పకుండా ఫైనల్ పబ్లికేషన్ చేసేటప్పుడు మీ పేరు, మీ కుటుంబ సభ్యులు వారందరి పేర్లు కూడా వస్తాయన్నారు. ఓటరు సవరణ పై ఏవైనా సందేహాలు ఉంటే అడగమని కలెక్టర్ కోరగా, కొంతమంది ఓటరు జాబితాలో ప్రస్తుత ఫోటో అప్ డేట్ కావడం లేదని తెలుపగా, కలెక్టర్ స్పందిస్తూ ఫైనల్ లిస్టులో ఫోటో సవరింపులు జరుగుతాయని తెలిపారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారు ఫార్మ్ 6, చనిపోయిన వాళ్లకు సంబంధించినది ఫార్మ్ 7, మీకు ఎటువంటి సవరణలు చేయాలన్నా అంటే పేరు, ఫోన్ నంబర్, అడ్రస్ వంటి ఎలాంటి సవరణలు ఉన్న ఫార్మ్ 8 లో చేసుకోవాలన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని సూచించారు. అనంతరం ప్రక్కనే ఉన్న అంగన వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రంలో ఎంత మంది పిల్లలు ఉన్నారని, వారికి సరైన పౌష్టికాహారం అందుతుందా అని కలెక్టర్ అంగన్ వాడీ టీచరును అడిగి తెలుసుకున్నారు. పిల్లలు హైట్ కు తగిన వెయిట్ ఉండేలా వారికి ఆహారం అందించాలని సూచించారు. బరువు తగ్గకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్నారులతో కలెక్టర్ ముచ్చటించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ వెంకట్ రెడ్డి, శామీర్ పేట్ తహాసీల్దారు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధరాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు, పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..

- సర్ పేజ్ టూ లో అర్హుల ఓట్లన్నీ ఉండేలా చూడాలి..
- స్మార్ట్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే మురళి నాయక్

**ప్రజావాణి,నెల్లికుదురు:** అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత ముమ్మాటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ అన్నారు. గత బిఆర్ఎస్ 10 సం.ల ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి గ్రామంలో సర్పంచి కొండ జనార్దన్ రెడ్డి, తహసిల్దార్ చంద నరేష్ ప్రభృతులతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్మార్ట్ కార్డుల తో బహుళ ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. స్మార్ట్ కార్డులపై క్యూఆర్ కోడ్ ఉంటుందని దీనిని స్కాన్ చేయడం ద్వారా క్షణాల్లో కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులు పొందడమే కాకుండా ప్రభుత్వ



సంక్షేమ పథకాలతో పాటు ఇతర సేవలకు స్మార్ట్ కార్డ్ గుర్తింపు కార్డుగా ఉపయోగపడుతుందన్నారు.

సర్ లో అర్హుల ఓట్లన్నీ నమోదు చేయించాలి..

ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సంవత్సర సవరణ పేజ్ టులో నైనా అర్హులైన వారందరి ఓట్లన్నీ ఉండేలా చూడాలని బిఎల్ఎ లకు ఎమ్మెల్యే సూచించారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు పారదర్శకంగా ఓటర్ నమోదు ప్రక్రియను నిర్వహించాలని కోరారు. బిఎల్ఏలు బిఎల్వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఓటరు నమోదు ప్రక్రియలో తప్పులు దొర్లకుండా, సరైన



చిరునామాతో నమోదు చేయాలన్నారు. అర్హుల ఓట్లు తిరస్కరణకు గురైతే పునర్ నమోదు చేయడం కష్టమవుతుందని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పార్టీ నాయకులు చొరవ చూపి అర్హులను విస్మరించకుండా సర్ ప్రక్రియలో ఓటు నమోదు చేయించాలని, ఈ మేరకు బిఎల్ఏలు తీవ్రంగా కృషి చేయాలన్నారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్ గణేష్,శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ దామోదర్ రెడ్డి, పత్తిపాక తిరుపత చారి, గోవర్ధన్ రెడ్డి, తూల్లనరేందర్,రామచంద్రారెడ్డ, డేగల వెంకన్న, తుళ్ళ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాను అభివృద్ధి వెలుగులతో విరాజిల్లేలా కృషి చేయాలి

- ఆరు నెలల్లో రహదారుల అభివృద్ధి పనులను పూర్తి చేయాలి.
- అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

**ములుగు జిల్లా ప్రతినిధి(ప్రజావాణి):-** వెనుకబడిన ములుగు జిల్లాను అభివృద్ధి వెలుగులతో విరాజిల్లేలా అధికారులు చిత్తశుద్ధితో, బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు.గురువారం ములుగులోని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావుతో కలిసి ఇంజనీరింగ్ శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నీటిపారుదల, రహదారులు--భవనాలు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ నీటిసరఫరా, జాతీయ రహదారులు, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్, మిషన్ భగీరథ, తెలంగాణ వైద్య సేవలు--మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, విద్యా--సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, పర్యాటక శాఖల పరిధిలో కొనసాగుతున్న పనులను శాఖలవారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టాల్సిన నూతన అభివృద్ధి పనులను గుర్తించి, సంబంధిత ప్రాజెక్టులకు సమగ్ర అంచనాలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల పురోగతికి సంబంధించిన వివరాలను శాఖలవారీగా నమోదు చేయాలని సూచించారు.అభివృద్ధి పనుల అమలులో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులు, పనులను సకాలంలో పూర్తి చేయని గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్ష సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.రామప్ప--లక్నవరం గ్రావిటీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నీటిపారుదల



శాఖ అధికారులను ఆదేశించారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను నిరంతరం రామప్ప సరస్సుకు తరలించే సాధ్యాసాధ్యాలను వెంటనే పరిశీలించాలని సూచించారు.రామప్ప సరస్సు నుంచి ములుగు నియోజకవర్గం లోని చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లకు నీటిని తరలించేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలను రూపొందించాలన్నారు.

రామప్ప ప్రాంతంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతోపాటు నూతన పర్యాటక అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

మేడారం జాతర ప్రాంతంలో జంపన్నవాగు సుందరీకరణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. మేడారంలో నూతనంగా నిర్మించనున్న అతిథిగృహాన్ని రెడ్డిగూడెం ప్రాంతంలోని గుట్టపై నిర్మించే అవకాశాలను పరిశీలించాలన్నారు. మేడారం రింగ్‌రోడ్డు ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కర ఘాట్ వరకు రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

జిల్లాలో కొనసాగుతున్న రహదారుల అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేడియం నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మల్లూరు ప్రాంతంలో నూతన మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల, నర్సింగ్ కళాశాలతోపాటు జిల్లాలో కొనసాగుతున్న ఇతర భవన నిర్మాణ పనులను నిర్ణీత సమయంలో, నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు విధి నిర్వహణను బాధ్యతగా భావిస్తూ ఉత్తమ పనితీరుతో ప్రజల ప్రశంసలు పొందాలని మంత్రి సూచించారు.అనంతరం మంత్రి సీతక్క మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, జిల్లాలోని పాఠశాల భవనాల నిర్మాణ పురోగతిపై సమీక్షించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.గోదావరి జలాలు ఈ ప్రాంతం నుంచి అనేక ప్రాంతాలకు తరలిపోతున్నప్పటికీ, స్థానికంగా సాగునీటి సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలతో, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కోసం సుమారు రూ.200 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.రామప్ప--లక్నవరం అనుసంధాన పనులు, పొట్లాపూర్ ఎత్తిపోతల పథకం, రామచంద్రాపురం--మల్లంపల్లి ప్రాంతాల్లో కొనసాగుతున్న, చేపట్టబోయే పనుల పురోగతితోపాటు వాటికి అవసరమైన భూసేకరణ ప్రక్రియపై సమీక్షించినట్లు తెలిపారు.రామప్ప సరస్సును నింపడం వల్ల పరిసర ప్రాంతాల్లోని భూములు ముంపునకు గురవుతున్న నేపథ్యంలో అవసరమైన భూసేకరణ చేపట్టి, బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించేలా ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.నీటిపారుదల శాఖ పరిధిలో అవసరమైన ఘాట్ల నిర్మాణంతోపాటు పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అభివృద్ధి పనుల పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని సూచించినట్లు వెల్లడించారు.కొన్ని కార్యాలయాల్లో అధికారులు సక్రమంగా విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. అధికారులు నిర్ణీత సమయానికి విధులకు హాజరుకావాలని, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు మంత్రి సీతక్క తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మని మర్యాదపూర్వకంగా కలిసిన టి ఆర్ జి ఎస్ (TRGS)రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ మరియు వారి బృందం



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 27** ఈరోజు తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య వచ్చిన సందర్భంగా కలవడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందినటువంటి అర్హులైన వికలాంగులకు మూడు చక్రాల ఎలక్ట్రికల్ వాహనాలతో పాటు వారికి కావలసినటువంటి ఇతర సదుపాయాన్ని కల్పించడంలో గత మూడు సంవత్సరాల నుండి విశేషమైన కృషి చేస్తున్నారని టీఆర్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు దీరావత్ రవి నాయక్ పేర్కొన్నారు. వీరయ్య సేవలు తెలంగాణ రాష్ట్ర వికలాంగ ప్రజలకు మరింత అవసరమని రానున్న రోజుల్లో తెలంగాణలోని ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ పథకాలు అందుబాటులో తెచ్చే విధంగా వీరయ్య కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా వికలాంగులకు కేంద్రం నుంచి రావాల్సినటువంటి వాటా నిధులను సమర్థవంతంగా రాష్ట్రానికి తీసుకొచ్చి దివ్యాంగ ప్రజలకు అండదండలుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ జి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్ బాలునాయక్ పాల్గొన్నారు.

## కూకట్పల్లి ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు.. మీ మొలుగు ఆనందరావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**(తెలంగాణ గళం)ఆగస్టు 27 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** కూకట్పల్లి విలేజ్: బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు మొలుగు ఆనందరావు గ్రామ ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ శ్రావణ పౌర్ణమి రోజున జరుపుకోబడుతుంది మరియు అన్నాచెల్లెళ్ల మధ్య పవిత్ర ప్రేమానుబంధానికి, రక్షణకు ప్రతీకగా భావించబడుతుంది. రాఖీ అనగా రక్షణ బంధం. చెల్లెల్లు తమ అన్నల చేతికి రాఖీ కట్టి, వారి క్షేమం కోసం ప్రార్థిస్తారు. అన్నదమ్ములు జీవితాంతం అండగా ఉండాలని, రక్షణగా నిలవాలని వాగ్దానం చేస్తారు. శ్రీకృష్ణుడు ద్రౌపదికి, ఇంద్రుని భార్య శచీదేవి ఇంద్రునికి రక్షణగా నిలవడం వంటి పురాణ కథలు ఈ పండుగ గొప్పతనాన్ని తెలియజేస్తాయి. జంధ్యాల పౌర్ణమి రోజున ఉపనయనం అయిన వారు పాత జంధ్యాన్ని మార్చుకుని కొత్త జంధ్యాన్ని ధరించడం కూడా ఈ పండుగ ముఖ్యాంశం.





# జూలపల్లి పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు





**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 27.** కమాన్ పూర్ మండలంలోని జెడ్పీహెచ్ఎస్ జూలపల్లి పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సోదర,సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్‌ను పురస్కరించుకుని విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని, ప్రేమాభిమానాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంగా మార్చారు.బాలికలు తమ సోదరులకు రాఖీలు కట్టి, వారి శ్రేయస్సును ఆకాంక్షించగా,సోదరులు ఆప్యాయంగా బహుమతులు అందించి తమ సోదరీమణులను గౌరవించారు.ఐక్యత, సోదరభావం,పరస్పర గౌరవం వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా ఈ కార్యక్రమం సాగింది.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతతో పాటు ఉపాధ్యాయులు నాగరాజు, గంగారం,శ్రీనివాస్, శిరోమణి,శ్రీలక్ష్మి,శ్రీదేవి, వేణుగోపాల్,జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు రక్షాబంధన్ ప్రాముఖ్యతను వివరిస్తూ, సోదర,సోదరీమణుల బంధాన్ని జీవితాంతం గౌరవించాలని సూచించారు.విద్యార్థులందరూ ఆనందోత్సాహాలతో పాల్గొనడంతో పాఠశాలలో సోదరభావం,ఆత్మీయత, ఆనందంతో కూడిన పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమం విద్యార్థుల మధ్య ప్రేమ, ఐక్యత, మానవీయ విలువలను మరింత బలోపేతం చేసింది.

# ప్రతి ఒక్కరి ఓటు పరి రక్షణే సర్-2 లక్ష్యం...

● భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**ఆగస్టు 27 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సర్-2 వార్డు సభ నిర్వహించారు. ప్రజలకు మరింత చేరువగా ఉండాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ప్రజలతో కలిసి నేలపై కూర్చొని సభ నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై సర్-2 కార్య క్రమం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి అర్హుడి ఓటు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని , ఒక్క అర్హుడి ఓటు కూడా పోకుండా కాపాడు కోవడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఏవైనా లోపాలు ఉన్నట్లయితే సంబంధిత బీఎల్ఓలను సంప్రదించి సరిచేసుకోవాలని సూచించారు. ప్రతి ఓటు విలువైనదని , ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బల మైన పునాది అని పేర్కొంటూ , ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భువనగిరి సర్ కోఆర్డినేటర్ ఇ.వి శ్రీనివాస్ రావు , మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , పిఏసిఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి , ఆర్డీవో కృష్ణారెడ్డి , ఎంఆర్ఓ జగన్ , పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ , వార్డు కౌన్సిలర్ గుర్రాల సంతోష శ్రీనివాస్ , కౌన్సిలర్లు , ప్రజా ప్రతి నిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , బిఎల్ఓలు పాల్గొన్నారు. ప్రజల భాగ స్వామ్యంతో పారదర్శక మైన ఓటరు జాబితా -- ప్రజాస్వామ్య పరిరక్షణే మనందరి లక్ష్యం అని నాయకులు పేర్కొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## చెన్నారావుపేట సొసైటీలో ఘనంగా వనమహోత్సవం: మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మార్వో పిలుపు



**చెన్నారావుపేట ఆగస్టు 27 ప్రజావాణి** మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఎమ్మార్వో మహమ్మద్ ఆబిద్ అలీ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. చెట్లు పర్యావరణ పరిరక్షణతో పాటు సమృద్ధిగా వర్షాలు కురిసేందుకు, జీవరాశుల మనుగడకు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ నాటిన ప్రతి మొక్కనూ కాపాడుకోవాలని సొసైటీ చైర్మన్ గోపాల్ నాయక్, నాయకుడు మొగిలి వెంకట్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో తండా జగదీశ్, బ్యాంక్ మేనేజర్ అనంతారం, ఫీల్డ్ ఆఫీసర్ మురళీధర్, సీఈవో చిట్టె రవి, డైరెక్టర్లు ఆవుల రాములు, స్వరూప, తిరుపతిరెడ్డి, మహేందర్ రెడ్డి, వీరస్వామి, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**కోదాడ ఆగస్టు 27,ప్రజావాణి :** ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా రాఖీ పండుగ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పుల్లయ్య మాట్లాడుతూ రాఖీ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ అభిమానాలు ఎల్లప్పుడూ కొనసాగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సోదర విద్యార్థులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ పండుగ విశిష్టతను తెలియజేశారు. పాఠశాల ఆవరణలో పండగ వాతావరణం నెలకొంది విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకొని అన్నాచెల్లెళ్ల అనుబంధం ప్రేమ ఆప్యాయతలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి
- హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ నాయకులు బండారి ప్రశాంత్



**జమ్మికుంట ఆగస్టు 27 (ప్రజావాణి)**తెలంగాణలో పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకం అయితే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విషయంలో ఏర్పడుతున్న జాప్యం కారణంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుకళాశాలలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి చేయడంసర్టిఫికెట్లు నిలిపివేయడం వంటి సమస్యలు విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నాయి. విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలి బండారి ప్రశాంత్ డిమాండ్ చేశారువిద్యార్థుల ఖాతాల్లో నిధులు జమ చేయడంతో పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రక్రియను పారదర్శకంగా ఎలాంటి జాప్యం లేకుండా కొనసాగించాలి పేద విద్యార్థుల చదువు ఆగకుండా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలివిద్యార్థుల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది

## మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమిపూజ

- మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాలి : సర్పంచ్ ఇంగే నరేష్



**నంగునూరు, ఆగస్టు 27 (ప్రజావాణి):** నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలో మహిళల సంఘటిత అభివృద్ధికి దోహదపడే మహిళా సమైక్య భవన నిర్మాణానికి గురువారం ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు చొరవతో చేపట్టిన ఈ భవన నిర్మాణ పనులకు గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ఇంగే నరేష్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలనే లక్ష్యంతో మహిళా సమైక్య భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఇతర మహిళా సంక్షేమ కార్యక్రమాలను ఒకే వేదికపై నిర్వహించుకునేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అవసరమైన కార్యక్రమాలకు భవనం వేదికగా నిలుస్తుందని తెలిపారు.

మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడంతో పాటు గ్రామంలో మహిళల ఐక్యత, సాధికారతకు ఈ భవనం దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు. భవన నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తిప్పని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తిప్పని రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాండ్ల రమేష్, మాజీ ఉపసర్పంచ్ మంగళారపు తిరుపతి, వార్డు సభ్యులు ఎర్రబాబు, నోముల రవీందర్, పంచాయతీరాజ్ ఏఈ సతీష్, ఏపీఓ రాజబాబు, టీఏ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి అనిల్, గ్రామస్తులు సత్తయ్య, రాజయ్య, వెంకటేష్, వంశీ, రాజు, మల్లేశం, VO అధ్యక్షురాలు, VOAలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీరభైరాన్‌పల్లి పోరాట స్ఫూర్తి ఘట్టం భావితరాలకు స్ఫూర్తి

- 27 ఆగస్టు 1947న రజాకారుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 118 మంది అమరవీరులు
- అమరవీరులకు తెలంగాణ విమోచన ఉత్సవ కమిటీ ఘన నివాళులు
- తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను విస్మరించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు
- నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, తెలంగాణ విమోచన ఉత్సవ కమిటీ కన్వీనర్





**మద్దూరు ఆగస్టు27, ప్రజా వాణి,** సిద్దిపేట జిల్లాలోని వీరభైరాన్‌పల్లి అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ విమోచన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ విమోచన ఉత్సవ కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, కమిటీ సభ్యులు కప్పర ప్రసాద్, బీజేపీ అధికార ప్రతినిధి కేవీఎల్ఎన్ రెడ్డి, సురేష్, కార్యక్రమ కన్వీనర్ శ్రీనివాస్, కో-కన్వీనర్ సురేష్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 27న రజాకారుల దాడిలో వీరభైరాన్‌పల్లిలో 118 మంది ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. నిజాం, రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని తెలిపారు. రజాకారుల దమనకాండకు వ్యతిరేకంగా రెండు దఫాలుగా దాడులను ఎదుర్కొని వీరభైరాన్‌పల్లి ప్రజలు, అమరవీరులు చూపిన ధైర్యసాహసాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానంలో నిజాం నిరంకుశ పాలన కొనసాగిందని తెలిపారు. తెలంగాణ ప్రజలపై సాగిన దమనకాండకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వీరభైరాన్‌పల్లి ఘట్టం విషాదకరమైనదైనా, ప్రజల పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిందన్నారు.

వీరభైరాన్‌పల్లి పోరాట ఘట్టంతో పాటు తెలంగాణ విమోచన పోరాటంలోని చారిత్రక సంఘటనలను నేటి, భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నాయకత్వంలో భారత ప్రభుత్వం చేపట్టిన పోలీస్ యాక్షన్ అనంతరం హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చరిత్రను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

### అధికారం కోసం చరిత్రను విస్మరించారు

తెలంగాణలో అనేక సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వాలు తెలంగాణ విమోచన పోరాట చరిత్రకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి విమర్శించారు.

ఎంఐఎంకు భయపడి, ఓట్ల కోసం అప్పీజ్మెంట్ రాజకీయాలు చేస్తూ తెలంగాణ ప్రజల గొప్ప పోరాట చరిత్రను మరుగునపరిచారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, అమరవీరుల చరిత్రను విస్మరించడం బాధాకరమన్నారు.

### సెప్టెంబర్ 17ను అధికారికంగా విమోచన దినోత్సవంగా నిర్వహించాలి

సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం, చరిత్ర గురించి మాట్లాడిన గత పాలకులు అధికారంలో ఉన్న సమయంలో సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించేందుకు ఎందుకు ముందుకు రాలేదని ప్రశ్నించారు

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తూ తెలంగాణ విమోచన చరిత్రకు తగిన గౌరవం కల్పిస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే స్ఫూర్తితో సెప్టెంబర్ 17ను అధికారికంగా ఘనంగా నిర్వహించాలని కోరారు.

తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే అమరవీరుల త్యాగాలు, తెలంగాణ విమోచన పోరాట చరిత్రను ప్రజలకు విస్తృతంగా తెలియజేసేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

### చరిత్రను వాస్తవాలతో ప్రజలకు తెలియజేయాలి

మాజీ ఎమ్మెల్యే ధర్మారావు మాట్లాడుతూ.. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను వాస్తవాలతో ప్రజలకు తెలియజేయడం కోసం బీజేపీ అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తోందన్నారు. అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

### కాపర ప్రసాద్

మాట్లాడుతూ.. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను వాస్తవాలు, చారిత్రక ఆధారాలతో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ రాజకీయ పార్టీల పాత్రను కూడా చారిత్రక ఆధారాలతో ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు.

అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులను కలిసి వారిని సన్మానించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. వీరభైరాన్‌పల్లి పోరాట ఘటనలను చిన్నతనంలో ప్రత్యక్షంగా చూసిన పెద్దలతో మాట్లాడి నాటి పరిస్థితులను తెలుసుకున్నారు. అమరవీరుల కుటుంబాలకు తగిన గౌరవం, గుర్తింపు కల్పించాలని నాయకులు కోరారు.

కార్యక్రమంలో అమరవీరుల కుటుంబ సభ్యులు, నాటి సంఘటనలను ప్రత్యక్షంగా చూసిన పెద్దలు, బీజేపీ గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వీరభైరాన్‌పల్లి అమరవీరుల త్యాగం చిరస్మరణీయం. వారి పోరాట స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకం. తెలంగాణ విమోచన చరిత్రను ఎవరూ మరుగునపరచలేరని అన్నారు.

# అప్పులు ఇచ్చి, ప్రజల నడ్డి విరుస్తున్న వారిపై కొరడా ఇసురుతున్న ఎస్పీ

- అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేసేవారిపై చట్టపరమైన చర్యలు
- ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులను మోసం చేసేవారిని ఉపేక్షించేది లేదు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (27 ఆగస్టు 26):** ప్రజల ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి, అనంతరం అధిక మొత్తాలను వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేసే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ హెచ్చరించారు. అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి, రుణాలు చెల్లించలేని పరిస్థితుల్లో ప్రజలను బెదిరించడం, వేధింపులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడే వ్యక్తులపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. ప్రజలు తమ ఆర్థిక అవసరాల కోసం ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రుణం తీసుకునే ముందు వడ్డీ, తిరిగి చెల్లింపు విధానం తదితర వివరాలను పూర్తిగా తెలుసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగ యువతను ప్రలోభాలకు గురిచేసి, వారి నుంచి డబ్బులు వసూలు చేసే మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ముందస్తుగా డబ్బులు వసూలు చేసే వ్యక్తుల మాటలు నమ్మవద్దని, ఉద్యోగాల కోసం ఎటువంటి ముందస్తు చెల్లింపులు చేయవద్దని తెలిపారు. ఉద్యోగాలకు సంబంధించిన వివరాలను సంబంధిత సంస్థల అధికారిక మార్గాల ద్వారా నిర్ధారించుకోవాలని సూచించారు. ఉద్యోగాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాల పేరుతో వచ్చే అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటిపిలు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. అక్రమంగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు, ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేస్తున్న వ్యక్తుల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఖమ్మం ప్రభుత్వాసుపత్రి ని సూపర్ స్పెషాలిటీ వైద్య శాల గా ఆధునికరించాలి...!

- సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జిల్లా ప్రభుత్వ వైద్యశాలను సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ గా వెయ్యి పడకలు కేటాయించి అప్ గ్రేడ్ చెయ్యాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు కీలకమైన విద్యా,వైద్య రంగాలపై తమ ప్రజాసంఘాల ఆద్వర్యంలో సర్వే నిర్వహించామని,ఈ సర్వే లో ప్రభుత్వ వైద్య రంగం పడకే సినట్లు తమ దృష్టి కి వచ్చిందన్నారు. జిల్లా ప్రభుత్వ హాస్పటల్ తో పాటు 55 వైద్య సెంటర్లు ఉన్న జిల్లాలో ప్రస్తుత వర్షాకాల సీజన్ లో మౌలిక వసతులు లేక ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని పేర్కొన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి లో కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఎం ఆర్ ఐ నీ ఆపరేట్ చేసేందుకు కనీసం ఆపరేటర్ లేరని దీనివల్ల ప్రజలు బయట చేయించుకొని ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. జిల్లాలో కనీస సౌకర్యాలు లేకపోవడంవల్ల 70శాతం మంది ప్రజలు ప్రవేట్ వైద్య శాలలనే ఆశ్రయిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ హాస్పటల్ లోప్రజల రోగాలకి 6వేలు ఖర్చు అయితే ప్రవేట్ ఆసుపత్రి లో 60వేలు అవుతుందని,దీంతో పేద ప్రజలు వైద్యం చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రి ల్లో సిబ్బంది కొరత కూడా తీవ్రంగా వున్నదని,జిల్లా కేంద్ర ఆసుపత్రి లో ఉన్న కొద్దిమంది కి కూడా జీతాలు నెల నెల ఇవ్వడంలేదన్నారు. వైద్యులు కూడా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారని ఈ ప్రభావం ఆసుపత్రికి వచ్చే రోగుల పై పడుతుందన్నారు. గ్రామాలలో ఉన్న ఒక్క డా క్టర్ కి మరో రెండు చోట్ల ఇన్చార్జి ఇస్తున్నారని తెలిపారు. ఈ సమస్యలను ఆసరా గా చేసుకొని ప్రవేట్ వైద్యశాలలు ప్రజల ను ఇష్టానుసారం గా దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఈఎస్ఐ హాస్పటల్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇక విద్యా రంగానికి వస్తే ప్రభుత్వం దృష్టి సారించక పోవడం వల్ల సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల 70 శాతం మంది విద్యార్థులు ప్రవేట్ పాఠశాలల్లో నే తప్పక చేరుతున్నారన్నారు. పాఠశాలల్లో సరిపడ గదులు లేవని,బాలికలకు మూత్ర శాలలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెల్లడించారు. ప్రభుత్వం ఇస్తామన్న పెన్షన్ లను వెంటనే పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రైతు సంఘాల ఆందోళన ఫలితంగా కేసిఆర్ ప్రభుత్వం రైతు భీమా పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేసిందని,కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిని నిలుపుదల చేసిందని దుయ్య బట్టారు. వెంటనే ప్రీమియం చెల్లించి పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల31న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తమ పార్టీ ఆద్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు,అభిమానులు,సానుభూతి పరులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, వై. విక్రం,మాదినేని రమేష్,యర్రా శ్రీనివాస రావు, మెరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన వేలాది ఉద్యోగ జేఏసీ నాయకులు...

- జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన మహా ధర్నా.
- డిమాండ్లు నెరవేర్చని పక్షంలో సెప్టెంబర్ 10న లక్షలాది ఉద్యోగులతో చలో హైదరాబాద్.
- రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఉద్యోగ జేఏసీ నేతలు.








**ఆగస్టు 27 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ గెజిటడ్ కార్మిక పెన్షనర్ల సమస్యలను పరిష్కరణ కోసం గురువారం రోజున ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 01.30 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగ జేఏసీ ఆద్వర్యం లో జిల్లా కలెక్టరేట్ ముందు వేలాది మందితో ఆందోళన మహా ధర్నా కార్యక్రమం పెద్దయెత్తున నిర్వహించడం జరిగింది. మహా ధర్నా కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ గెజిటడ్ కార్మిక పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వా నికి తమ డిమాండ్ల సాధనకై ఆందోళన వ్యక్తం చేశారు. మహాధర్నాలో ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం పదేపదే హామీ ఇస్తున్న సమస్యల అమలుకు నోచుకోలేక అనేకసార్లు వేచి చూసి చివరికి ముఖ్యమంత్రి స్వయంగా ఉద్యోగ సంఘాలను పిలిచి సుమారు 3.00 గంటల పాటు చర్చలు జరిపి స్వయంగా హామీ ఇచ్చి నప్పటికిని నేటి వరకు ఎలాంటి అమలుకు నోచుకోలేదు. అందువలనే ఉద్యోగులు నేడు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు. ఆందోళన కార్యక్రమంలో ముఖ్యంగా ఉద్యోగులకు నగదు రహిత వైద్యం (ఈహెచ్ఎస్) పూర్తి స్థాయిలో అమలు జరపాలి. ముఖ్యమంత్రి హామీ మేరకు పిఆర్సి నివేదికను తెప్పించి అమలు చేయాలి. ఉద్యోగులకు రావలసిన 6 పెండింగ్ డిఏలను ఒకేసారి మొత్తం విడుదల చేయాలి. నూతన పెన్షన్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలి. ఉద్యోగులకు మరియు పెన్షనర్లకు రావలసిన పెండింగ్ బిల్లులను ఏకకాలంలో మొత్తం విడుదల చేయాలి. 317 జీఓ బాధితులకు న్యాయం చేయాలి. 190 జీఓను అన్ని శాఖలలో అమలుపరచాలి. వీటి అన్నింటిని మహాధర్నాలో తీర్మానించనైనది. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి వెంటనే తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చలని , లేని పక్షం లో సెప్టెంబర్ 10 వ తేదీన లక్షలాది మంది ఉద్యోగు లతో ఛలో హైదారాబాద్ కార్యక్రమాన్ని నిర్వ హిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఈ కార్య క్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగ జె.ఏ.సి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి , సెక్రెటరీ జెనరల్ ధరణికోట భగత్ , అడిషనల్ సెక్రెటరీ జెనరల్ కుంట్ల అమ రేందర్ రెడ్డి , కొ చైర్మెన్స్ ఎం. యాదయ్య , చీకూరి జగన్ , పదురి శ్రీకాంత్ రెడ్డి , డి.ఆర్.డి.ఓ నాగి రెడ్డి , డిప్యూటీ సి.ఈ.ఓ. శ్రీనివాస్ , టి.ఎన్.జి.ఓ జిల్లా కార్యదర్శి ఎం.డి ఖదీర్ , కోశాధికారి కంచన పల్లి శ్రీకాంత్ , ఉ పాద్యక్షుడు పెండెం శ్రీనివాస్ , పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు కె.మోహన్ రెడ్డి , బి. బాల రాజు , అరుణ , ఆర్. శైలజ , కె. ఆనంద్ , ఎం.డి అజీజ్ అలీ ఖాన్ , డాక్టర్ పి. శ్రీకాంత్ ,వి. అశోక్ కుమార్ , కె. వినోద్ రెడ్డి , మొయిజున్నిసా బేగం ,మాటూరి అశోక్ , యదాద్రి దేవాలయ జె.ఏ.సి. నేతలు సురేంద్ర చార్యులు , రఘు , పరమేష్ , గుట్ట శ్రవణ్, ఎన్ లక్ష్మీనరసింహ రెడ్డి,మెహతాబ్ సైదులు , పంచాయత్ సెక్రెటరీ ఫోరం అధ్యక్షుడు గణగాని శశికాంత్ గౌడ్ , నరేందర్ , పి. శ్రీకాంత్ , మెడికల్ ఫోరం అధ్యక్షులు వెంకట రమణ రెడ్డి , కార్యదర్శి సత్య నారాయణ , గజిటెడ్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి , కార్యదర్శి ప్రవీణ్ కుమార్ , కె. శ్రీనివాస్ , జి. అంబిక , వై. శ్రీనివాస్ రెడ్డి , ఎం.పి.డి.ఓ , ఏ.ఓ ఎన్. అంజిరెడ్డి , బి. శ్రీనివాస రాజు బోయ రాములు , జి. లింగయ్య , జి. శ్రీనివాస్ , కె. రమేష్ , వి. నరేందర్ , కె. యశోద ,ఎం. కృష్ణ , బి. బాలరాజు జిల్లాలోని అన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమగ్ర సవరణ సార్ ముసాయిదా ఓటర్ జాబిత పరిశీలన కార్యక్రమం

- వార్డు సభలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట ఆగస్టు 27 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమగ్ర సవరణ సార్ 2026 ముసాయిదా ఓటర్ జాబిత పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ మొన్నటి వరకు మనం సార్ ఫారం నింపి ఓటర్లవన్నీ కూడా సబ్మిట్ చేయడం జరిగింది ఎవరైనా కొంతమంది 2002లో వాళ్ల తల్లిదండ్రులసంబంధించినటువంటి వివరాలు నింపకపోయినా వాళ్లు సరైన రికార్డులు ఇవ్వకపోయినాతిరిగి మళ్లీ వాళ్లకు నోటీసులు ఇచ్చి వాళ్ల దగ్గర నుంచి మళ్లీ సమాచారం తీసుకోవడానికి ఈరోజు రెవెన్యూ వాళు బి ఎల్ ఓవాళ్లు మున్సిపల్ వాళ్లు అందరూ కూడా మీకు అందుబాటులో ఉండడం జరిగింది మీ ఓటర్లలో పేరు తప్పుగా నమోదైనా అందులో ఇంటి నెంబర్ తప్పుగా నమోదైనా లేకపోతే ఓటు మిస్ అయినా గానీ మీరు వెంటనే సంబంధించినటువంటి బి ఎల్ ఓకి గానీ వార్డ్ ఆఫీసర్లకు గానీ లేదూ రెవెన్యూ ఆఫీస్‌లో గానీ సంప్రదించాలి ఎందుకంటే ఒకసారి ఇప్పుడు గనుక ఈ ముసాయిదాలో గనుక మీ ఓటు పోతే మళ్లీ ఓటు రాదు దయచేసి సకాలంలో అందరూ కూడా అందుబాటులో ఉన్న వాళ్లందరూ కూడా బి ఎల్ ఓలకు గానీ వార్డ్ ఆఫీసర్, రెవెన్యూ వాళ్లకు ఈ సమాచారం తెలియజేసి మీ ఓటును మళ్లీ తిరిగి నమోదు చేసుకోవడానికి మా వంతుగా మా వాళ్లందరూ కూడా ఉంటున్నారు ప్రజలందరూ కూడా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి రాము ఆర్ పి విజయ సరళ బి ఎల్ ఓలు జిపిఓ శ్రావణ్ అంగన్వాడి టీచర్స్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు

- అంబేద్కర్ కమిటీ చైర్మన్ మారపల్లి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో





**జమ్మికుంటఆగస్టు 27 (ప్రజావాణి)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోనిధర్మారం లో అంబేద్కర్ విగ్రహ కమిటీ చైర్మన్ మారపల్లి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి సోదరభావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థులకు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు పండుగల విశిష్టతను తెలియజేయాల్సిన అవసరంఉందన్నారురక్షాబంధన్ సందర్భంగా ప్రతి మహిళను సోదరిగా భావించి ప్రేమఆప్యాయత పరస్పర గౌరవం రక్షణ భావనలను పెంపొందించుకోవాలని సూచించారుభావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాల విలువలను తెలియజేయాలని అన్నారు.ఉపాధ్యాయులు రక్షాబంధన్ పండుగ విశిష్టతను భారతీయ సంస్కృతిలో కుటుంబ బంధాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారుసోదరసోదరీమణుల మధ్య ప్రేమ ఆప్యాయత రక్షణకు ప్రతీకగా రక్షాబంధన్ నిలుస్తుందని తెలిపారు కార్యక్రమంలో శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ ముద్దమల్ల రవి పోతుల శ్రీనివాస్, బుర్ర సంపత్ గౌడ్ గడ్డం రమేష్ నెల్లి అశోక్ ఎం.డీ ముస్తఫాపాఠశాలఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు...

- భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**ఆగస్టు 27 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** భువనగిరి నియోజకవర్గం ప్రజలందరికీ ప్రజలందరికీ రాఖీ (పౌర్ణమి) పండుగ శుభాకాంక్షలను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పండుగ శ్రావణ పౌర్ణమి రోజున జరుపు కోబడుతుంది. అన్నా చెల్లెళ్ల మధ్య పవిత్ర ప్రేమానుబంధానికి , రక్షణకు ప్రతీకగా భావించ బడుతుంది. రాఖీ అనగా రక్షణ బంధం. చెల్లెల్లు తమ అన్నల చేతి కి రాఖీ కట్టి , వారి క్షేమం కోసం ప్రార్థిస్తారు. అన్న దమ్ములు జీవితాంతం అండగా ఉండాలని , రక్షణగా నిలవాలని వాగ్దానం చేస్తారు. శ్రీ కృష్ణుడు ద్రౌపదికి , ఇంద్రుని భార్య శచీదేవి ఇంద్రునికి రక్షణగా నిలవడం వంటి పురాణ కథలు ఈ పండుగ యొక్క గొప్పతనాన్ని తెలియ జేస్తాయి. జంధ్యాల పౌర్ణమి రోజున ఉప నయనం అయిన వారు పాత జంధ్యాన్ని మార్చుకుని కొత్త జంధ్యాన్ని ధరించడం కూడా ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశమని కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.

# గురువు ఆశీస్సులతో శ్యాంప్రసాద్ మరో విజయ ప్రస్థానం

- మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా శ్యామ్ రియల్ ఎస్టేట్ కార్యాలయం ఘన ప్రారంభోత్సవం.






**కొండాపూర్, ఆగస్టు 27(ప్రజావాణి):** సాహసమే ఊపిరిగా.. లక్ష్యమే గమ్యంగా.. స్వయంకృషినే ఆయుధంగా చేసుకుని విజయాల బాటలో ముందుకు సాగుతున్న సైదాపూర్ గ్రామానికి చెందిన పల్గటి శ్యాంప్రసాద్ మరో కీలక విజయానికి శ్రీకారం చుట్టారు. కొండాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్యామ్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గురువారం ఘనంగా ప్రారంభించారు.ప్రవీణ్ కుమార్ రాకతో కార్యాలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. అభిమానులు, శ్రేయోభిలాషులు, వివిధ గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఘన స్వాగతం, బాణసంచా పేలుళ్లు, డీజే సౌండ్స్‌తో కొండాపూర్‌లో సందడి వాతావరణం నెలకొంది.

**పర్వత శిఖరాల నుంచి వ్యాపార విజయాల వైపు..**

సైదాపూర్‌కు చెందిన పల్గటి శ్యాంప్రసాద్ తన జీవిత ప్రయాణంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, ప్రతి అడ్డంకిని ఒక అవకాశంగా మలుచుకుంటూ ముందుకు సాగుతున్నారు. 2012లో హిమాలయ పర్వతాలను అధిరోహించి తన సాహస స్ఫూర్తిని చాటుకున్న ఆయన, అక్కడితో ఆగకుండా 2019లో దక్షిణాఫ్రికాలోని కిలిమాంజారో పర్వతాన్ని అధిరోహించి మరో అరుదైన విజయాన్ని సొంతం చేసుకున్నారు.పర్వత శిఖరాలను అధిరోహించేందుకు అవసరమైన పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని జీవితంలోనూ కొనసాగిస్తూ శ్యాంప్రసాద్ వ్యాపార రంగంలో అడుగుపెట్టారు. స్వీయ ప్రతిభ, కష్టపడే తత్వం, లక్ష్యంపై స్పష్టమైన దృష్టితో వ్యాపార రంగంలో అంచెలంచెలుగా ఎదిగారు. ప్రారంభ దశలో ఎదురైన అనేక సవాళ్లను అధిగమిస్తూ ఒక్కో అడుగు ముందుకు వేస్తూ తన వ్యాపార ప్రస్థానాన్ని విస్తరించుకున్నారు.

**గురువు ఆశీస్సులతో మరో అడుగు..**

శ్యాంప్రసాద్ జీవిత ప్రయాణంలో గురువు--శిష్యుల అనుబంధానికి ప్రత్యేక స్థానం ఉంది. తన గురువు, మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా నూతన కార్యాలయం ప్రారంభం కావడం ఆయనకు మరింత ప్రత్యేకంగా నిలిచింది.ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ శ్యాంప్రసాద్‌ను ఘనంగా సన్మానించి ఆశీస్సులు అందించారు. శ్యాంప్రసాద్‌లోని పట్టుదల, సాహస స్ఫూర్తి, లక్ష్యసాధన తపన ఆయనను భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

"ఇది మరో విజయానికి ఆరంభం కావాలి.. భవిష్యత్తులో మరిన్ని విజయ శిఖరాలను అధిరోహిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలి" అని ఆకాంక్షిస్తూ శ్యాంప్రసాద్‌కు ఆశీస్సులు అందించారు.

**యువతకు స్ఫూర్తిగా శ్యాంప్రసాద్**

పర్వత శిఖరాలను అధిరోహించిన సాహసికుడిగా గుర్తింపు పొందిన శ్యాంప్రసాద్, ఇప్పుడు వ్యాపార రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. స్వయంకృషితో ఎదుగుతూ తాను మాత్రమే అభివృద్ధి చెందకుండా ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి చేరుకోవడం ఆయన విజయ ప్రస్థానానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చిందని పలువురు అభినందించారు.

"శిఖరాలను అధిరోహించేది అడుగుల వేగం కాదు.. లక్ష్యంపై ఉన్న నమ్మకం" అనే స్ఫూర్తితో శ్యాంప్రసాద్ సాగిస్తున్న విజయ ప్రస్థానం యువతకు ఆదర్శంగా నిలుస్తోందని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా సీనియర్ న్యాయవాది విజయరాజ్, స్వేరోస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బీబీపేట్ రాజు, వినోద్ కుమార్, లలిత, పల్లవి, అనిత, మల్లేష్ గౌడ్, ప్రకాష్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు...

- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.



**ఆగస్టు 27 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ ప్రజలందరికీ రాఖీ (పౌర్ణమి) పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ శ్రావణ పౌర్ణమి రోజున జరుపు కోబడుతుంది. అన్నా చెల్లెళ్ల మధ్య పవిత్ర ప్రేమానుబంధానికి , రక్షణకు ప్రతీకగా భావించబడుతుంది.రాఖీ అనగా రక్షణ బంధం. చెల్లెల్లు తమ అన్నల చేతి కి రాఖీ కట్టి , వారి క్షేమం కోసం ప్రార్థిస్తారు. అన్న దమ్ములు జీవితాంతం అండగా ఉండాలని , రక్షణగా నిలవాలని వాగ్దానం చేస్తారు. శ్రీ కృష్ణుడు ద్రౌపదికి , ఇంద్రుని భార్య శచీదేవి ఇంద్రునికి రక్షణగా నిలవడం వంటి పురాణ కథలు ఈ పండుగ యొక్క గొప్పతనాన్ని తెలియ జేస్తాయి. జంధ్యాల పౌర్ణమి రోజున ఉప నయనం అయిన వారు పాత జంధ్యాన్ని మార్చుకుని కొత్త జంధ్యాన్ని ధరించడం కూడా ఈ పండుగ ముఖ్యాంశమని బీర్ల ఆయిలయ్య తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల నూతన కమిటీలు..

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా వెంక న్న
- ఎంఎస్పి మండల అధ్యక్షులుగా ఐలయ్య





**ప్రజావాణి,నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల కమిటీలను స్థానిక అమూల్య గార్డెన్ లో గురువారం ఎన్నుకున్నారు. మండల ఇన్చార్జి పోలేపాక ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి జన్ను దినేష్ హాజరయ్యారు.

**ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా తూల్ల వెంకన్న**

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన ఉద్యమకారుడు,సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు తూల్ల వెంకన్న వరుసగా 4వ,సారి ఎంపికయ్యారు. అధికార ప్రతినిధిగా జల్లే ఉపేందర్,ప్రధాన కార్యదర్శిలుగా హెచ్ రవి, చాగంటి ప్రశాంత్ మాదిగ,ఉపాధ్యక్షులుగా జల్ల రమేష్, వెల్తూరి నవీన్, లంజాపెల్లి సురేష్,కోశాధికారి శివల నాగేష్,కార్యదర్శిలు ఈశ్వర్,హెచ్ అశోక్ లను ఎన్నుకున్నారు.

**ఎంఎస్పి మండల అధ్యక్షులుగా ఐలయ్య.**

ఎంఎస్పి మండల అధ్యక్షులుగా రావిరాల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కడారి ఐలయ్య ఎన్నికయ్యారు.అధికార ప్రతినిధి ఇడపాక రవి,కార్యదర్శి ఎల్లయ్య, ఉపాధ్యక్షులు గుండెపాక వెంకన్న లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తూల్ల వెంకన్న,కడారి ఐలయ్యలు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర జిల్లా మండల గ్రామస్థాయి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో జాతి హక్కుల కోసం, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సీనియర్ నాయకులు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 27:** గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గురువారం ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయినులు ఉపాధ్యాయులకు, కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రవీందర్‌లకు సోదరభావంతో రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా "నేను నీకు రక్ష.. నువ్వు నాకు రక్ష.. మనిద్దరం దేశానికి రక్ష" అనే నినాదంతో రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శారద మాట్లాడుతూ.. రక్షాబంధన్ అనేది రక్షణకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన బంధమని అన్నారు. అన్నాచెల్లెలు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతను చాటే పండుగగా రక్షాబంధన్‌ను జరుపుకుంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు శారద, ఆమని, రవళి, శ్రీవిద్య, సరస్వతి, లీనా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌర్ణమి వేళ బోయకొండలో ఘనంగా చండీ హోమం



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఆగస్టు 27:** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం దిగువపల్లి గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా గురువారం చండీ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య హోమ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. పలువురు దంపతులు చండీ హోమంలో పాల్గొని అభీష్టసిద్ధి కోసం ప్రత్యేక పూజలు చేశారు. హోమగుండంలో ఆహుతులు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. హోమంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన ఉపకమిషనర్, కార్యనిర్వహణాధికారి ఏకాంబరం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వారికి ఆలయ తీర్థప్రసాదాలను అందజేశారు. పౌర్ణమి కావడంతో బోయకొండ గంగమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి.

# కోహెడలో వైర్ దొంగల అరెస్ట్.. ఇద్దరు రిమాండ్




**కోహెడ, ఆగస్టు 27 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా కోహెడ మండల పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్లు, వ్యవసాయ మోటార్లకు సంబంధించిన కాపర్, అల్యూమినియం వైర్ల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను కోహెడ పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. వెంకటేశ్వరపల్లి, ఆరేపల్లి, బస్వాపూర్ గ్రామాల శివారుల్లో ట్రాన్స్‌ఫార్మర్లను పగలగొట్టి కాపర్, అల్యూమినియం వైర్లను, తంగళ్లపల్లి గ్రామ శివారుల్లో రైతుల వ్యవసాయ పొలాల వద్ద ఉన్న కరెంట్ మోటార్ వైర్లను దొంగతనం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కరీంనగర్ జిల్లా వీ.సైదాపూర్ మండలం సోమారం గ్రామానికి చెందిన లోకిని మహేష్ ఏ లడ్డూ (29), హన్మకొండ గోకుల్‌నగర్‌కు చెందిన దేవర రాజశేఖర్ ఏ శేఖర్ (33) దొంగతనం చేసిన కాపర్ వైర్లను ప్యాసింజర్ ఆటోలో తరలిస్తుండగా సముద్రాల గ్రామం ఎక్స్‌రోడ్డు వద్ద కోహెడ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి TS 03 UA 0774 నంబర్ గల ప్యాసింజర్ ఆటో, కరెంట్ మోటార్ స్టార్టర్, వైర్లు, సుమారు 10 కిలోల ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్, 100 కిలోల అల్యూమినియం వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దొంగతనాలకు సంబంధించి మరికొందరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన హుస్నాబాద్ సీఐ శ్రీధర్, కోహెడ ఎస్ఐ పి. అభిలాష్, హెడ్ కానిస్టేబుల్ సంపత్, కానిస్టేబుల్ వేణులను హుస్నాబాద్ ఏసీపీ అభినందించారు.

# సృజన లక్ష్మీనగర్‌కు అభివృద్ధి బాట.. సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

- మంత్రి వివేక్ వెంకటస్వామి, కాటా శ్రీనివాస్ గౌడ్ చొరవతో పలు అభివృద్ధి పనులు



**అమీన్పూర్, ఆగస్టు 27 (ప్రజావాణి):** సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ చొరవతో బీరంగూడ సీఏంసీ డివిజన్ పరిధిలోని సృజన లక్ష్మీనగర్ కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కాలనీలో ఇప్పటికే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తికాగా, తదుపరి దశలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి గురువారం సంబంధిత అధికారులతో కలిసి సృజన లక్ష్మీనగర్ కాలనీలో పర్యటించారు. సీసీ రోడ్డు పనులు చేపట్టనున్న ప్రాంతాలను పరిశీలించి, పనులను త్వరితగతిన ప్రారంభించాలని అధికారులను కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి గతంలో అమీన్పూర్ సర్కిల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారని, అందులో భాగంగానే సృజన లక్ష్మీనగర్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు శశిధర్ రెడ్డి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తవడంతో ఇప్పుడు సీసీ రోడ్ల నిర్మాణానికి మార్గం సుగమమైందన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సీసీ రోడ్డు పనులు పూర్తయితే సృజన లక్ష్మీనగర్ కాలనీవాసులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రావడంతో పాటు కాలనీ అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రోడ్లపై బారీ వాహనాలను నిలుపరాదు.

- హుజూర్నగర్ ఎస్ఐ చలికంటి నరేష్.



**హుజూర్నగర్ ఆగస్టు 27 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రధాన రహదారిపై, వ్యాపార వాణిజ్య సంస్థల వద్ద బారీ వాహనాలను నిలుపరాదని ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై పక్కన వ్యాపారులు చేస్తున్న షాపుల నిర్వాహకులకు గురువారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో రహదారులపై వాహనాలను నిలపటం వలన జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కోదాడ లో ప్రధాన రహదారిపై బారీ ఐరన్ లోడ్ నిలుపుదల చేయడం వలన 6 వ్యక్తులు చనిపోవడం 20 మందికి పైగా ప్రమాద బారిన పడిన సంఘటన నిర్లక్ష్యం వల్లనే జరిగిందన్నారు. ప్రధాన రహదారిపై వ్యాపారాలు చేసుకునే వారు మీ దుకాణాల ముందు రహదారిపై ఎటువంటి వాహనాలు పార్కింగ్ చేయకుండా చూసుకోవాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ నరేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల నేత కారింగుల అంజన్‌గౌడ్ జన్మదిన వేడుకలలో అన్నదానం...

- కోదాడ శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో ఘనంగా నిర్వహణ...
- దివ్యాంగులతో కేక్ కట్ చేయించి, అన్నదానం చేసిన జర్నలిస్టులు..





**కోదాడ ఆగష్టు 27,ప్రజావాణి :** రాష్ట్ర జర్నలిస్టుల నాయకులు కారింగుల అంజన్‌గౌడ్ జన్మదిన వేడుకలను కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ జర్నలిస్ట్ తోటపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశ్రమ పిల్లలతో కలిసి ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల సమక్షంలో వారి చేతుల మీదుగా కేక్‌ను కట్ చేశారు. పిల్లలకు కేక్ తినిపించి వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించారు. అనంతరం ఆశ్రమంలోని వికలాంగులందరికీ ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ తోటపల్లి నాగరాజు మాట్లాడుతూ.. నిత్యం ప్రజా సమస్యలపై, సమాజహితం కోసం కలం పట్టే జర్నలిస్టులు.. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమన్నారు. సమాజంలో ఆపన్నులను ఆదుకోవడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఈ వేడుకలు నిర్వహించడం ద్వారా అంజన్‌గౌడ్ ఆశయానికి తగినట్లుగా మంచిని చాటుకున్నారని కొనియాడారు. తోటి జర్నలిస్టుల ఆప్యాయతానురాగాల మధ్య జరిగిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖ జర్నలిస్టులు కుడుముల సైదులు, సన్నీరు మురళి, నజీర్ , గంధం వెంకటనారాయణ, చెరుకుపల్లి శ్రీకాంత్, దామోదర్ సంపత్, శ్రీనివాస్, వాసు, శేఖర్ సునీల్ ,రంగా ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం ఉధృతం

- పెద్దపల్లిలో టీజీఈ జె ఏ సి మహా ధర్నా విజయవంతం





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 27**

ఉద్యమ గీతాలు, నృత్యాలతో మార్మోగిన ఐడీఓసీ ప్రాంగణం తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ టి జి ఈ జె ఏ సి రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ గేట్ వద్ద నిర్వహించిన మహా ధర్నా ఘన విజయం సాధించింది. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు తరలివచ్చి కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు.

ఉదయం నుంచే ధర్నా ప్రాంగణం ఉద్యోగుల నినాదాలతో హోరెత్తింది. జానపద కళాకారుల బృందాలు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటే ఉద్యమ గీతాలు, జానపద పాటలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించడంతో ఐడీఓసీ ప్రాంగణం ఉద్యమోత్సాహంతో మార్మోగింది. కళాకారుల ప్రదర్శనలు ఉద్యోగుల్లో ఐక్యత, పోరాట స్ఫూర్తిని మరింత పెంచాయి.

ఈ సందర్భంగా టీజీఈ జె ఏ సి చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం ఇకనైనా సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి అమలు, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయడం, సీపీస్ రద్దు చేసి ఒపీస్ ను పునరుద్ధరించడం, పెండింగ్ బిల్లులు చెల్లించడం, హెల్త్ కార్డుల సమర్థవంతమైన అమలు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టడం, జి వో -25ను సవరించడం, జి వో -190ను అమలు చేయడం వంటి ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఉద్యోగుల ఉద్యమం ఎవరికీ వ్యతిరేకం కాదని, హక్కుల సాధన కోసమేనని శంకర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెద్దపల్లిలో ఉద్యోగులు ప్రదర్శించిన ఐక్యత సెప్టెంబర్ 1న నిర్వహించనున్న పెన్షన్ విద్రోహ దినంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న తదుపరి ఉద్యమ కార్యక్రమాలకు మరింత బలాన్నిస్తుందని అన్నారు. టీజీఈ జె ఏ సి కన్వీనర్ తూము రవీందర్ మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యతే ఉద్యమానికి అతిపెద్ద బలమని అన్నారు. పెద్దపల్లి జిల్లా ఉద్యోగులు అన్ని వర్గాలుగా ఒకే వేదికపైకి వచ్చి మహా ధర్నాను విజయవంతం చేయడం ఉద్యమ చరిత్రలో ప్రత్యేక ఘట్టమని పేర్కొన్నారు.

టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి ధర్నా విజయవంతం కోసం ప్రత్యేకంగా కృషి చేసి కార్యక్రమానికి వెన్నుముకగా నిలిచారు. కార్యక్రమంలో టీఎన్జీఓ రాష్ట్ర నాయకులు సందీప్ రావు, అసోసియేట్ అధ్యక్షురాలు గోపు అనిత, కోశాధికారి కొమురయ్య, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, స్వప్నకుమారి, ప్రవీణ్, శ్రీధర్, రమేష్, రాజారత్నం, సౌమ్య, అంజయ్య, నిశాంత్ రావు, శిల్ప, స్వప్న, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే టీజీఓ జె ఏ సి జిల్లా కార్యదర్శి గండు సురేష్, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు దివ్యదర్శన్ రావు, పెన్షనర్ల సంఘం కార్యదర్శి రాజంరాజు, వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యోగ సంఘాల నాయకులు, పీఏఓ, ట్రెజరీ, మెడికల్, పంచాయతీ సెక్రటరీ, వెటరినరీ, హాస్టల్ వార్డెన్ ఫోరమ్ ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, సుల్తానాబాద్, రామగుండం, మంథని యూనిట్ల నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

"ఉద్యోగుల ఐక్యతే విజయానికి మార్గం", "మా హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగుతుంది" అంటూ నినాదాలు చేస్తూ మహా ధర్నాను విజయవంతంగా ముగించారు.

# రాఖీ పండుగ: అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక

- అన్నాచెల్లెళ్ల అనురాగానికి రక్షాబంధన్ వేడుకలు
- ప్రేమ, ఆప్యాయత, బాధ్యతలకు ప్రతీకగా రాఖీ



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 27, ప్రజావాణి:** అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానుబంధాన్ని మరింత బలోపేతం చేసే పవిత్ర పండుగ రక్షాబంధన్. 'రాఖీ'గా ప్రసిద్ధి చెందిన ఈ పండుగ శ్రావణ పౌర్ణమి రోజున దేశవ్యాప్తంగా సంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు. 'రక్ష' అంటే కాపాడటం, 'బంధన్' అంటే బంధం. అందుకే రాఖీ కేవలం చేతికి కట్టే దారం మాత్రమే కాకుండా ప్రేమ, నమ్మకం, పరస్పర బాధ్యతలకు ప్రతీకగా భావిస్తారు.

**రాఖీ కట్టడం వెనుక ఆత్మీయత**

పండుగ రోజున సోదరీమణులు తమ సోదరులకు తిలకం దిద్ది, హారతి ఇచ్చి, మిఠాయిలు తినిపించి రాఖీ కడతారు. సోదరులు తమ సోదరీమణులకు బహుమతులు అందించి, వారికి అండగా నిలుస్తామని హామీ ఇస్తారు. కాలానుగుణంగా ఈ సంప్రదాయం కూడా మారుతోంది. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమతో పాటు పరస్పర గౌరవం, సహకారం, బాధ్యతలను గుర్తుచేసే రోజుగా రాఖీ పండుగ రూపుదిద్దుకుంది.

**పురాణాల్లో రాఖీ ప్రస్తావన**

రక్షాబంధన్‌కు సంబంధించి భారతీయ పురాణాలు, ఇతిహాసాల్లో అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. మహాభారతంలో శ్రీకృష్ణుడి వేలికి గాయం కాగా ద్రౌపది తన చీర కొంగును చించి కట్టిందనే కథ ప్రసిద్ధి చెందింది. అలాగే దేవతలు--రాక్షసుల యుద్ధ సమయంలో ఇంద్రుడికి శచీదేవి రక్షాసూత్రం కట్టిన కథను కూడా రక్షాబంధన్ సంప్రదాయంతో అనుసంధానిస్తారు. ఇవి చారిత్రకంగా నిర్ధారిత ప్రారంభకథలు కాకపోయినా, పండుగలోని 'రక్షణ' భావనను ప్రతిబింబించే ప్రజా-పురాణ సంప్రదాయాలుగా కొనసాగుతున్నాయి.

**కుటుంబాలను ఒక్కచోటికి చేర్చే పండుగ**

రాఖీ పండుగ సందర్భంగా దూర ప్రాంతాల్లో ఉంటున్న అన్నాచెల్లెళ్లు సైతం స్వస్థలాలకు చేరుకోవడం ఆనవాయితీ. పెళ్లైన ఆడపిల్లలు పుట్టింటికి వచ్చి సోదరులకు రాఖీ కట్టడం, కుటుంబ సభ్యులంతా కలిసి పండుగ జరుపుకోవడం గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకంగా కనిపిస్తుంది. దీంతో రాఖీ పండుగ కుటుంబ బంధాలను పునరుద్ధరించే సందర్భంగా మారింది.

**మారుతున్న రాఖీ రూపం**

ప్రస్తుతం మార్కెట్లలో వివిధ రకాల రాఖీలు అందుబాటులోకి వచ్చాయి. సాధారణ దారాలతో పాటు కార్టూన్ రాఖీలు, పేర్లతో కూడిన రాఖీలు, వెండి తదితర లోహాలతో తయారైన రాఖీలు, పర్యావరణహిత రాఖీలు వినియోగంలో ఉన్నాయి. బహుమతుల విషయంలోనూ ఖరీదైన వస్తువులకన్నా వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తుచేసే బహుమతులు, చేతిరాత లేఖలు, ఫోటో జ్ఞాపకాలు వంటి వాటికి ప్రాధాన్యం పెరుగుతోంది.

**రక్షణ ఒక్కరి బాధ్యత కాదు**

నేటి సమాజంలో రక్షాబంధన్ భావనను కేవలం 'అన్న తన చెల్లిని రక్షించాలి' అనే పరిమిత అర్థంలో కాకుండా, అన్నాచెల్లెళ్లు ఒకరికొకరు అండగా నిలవాలి అనే విస్తృత భావనతో చూడాల్సిన అవసరం ఉంది. చదువు, ఉద్యోగం, కుటుంబం, జీవితంలోని కష్టసుఖాల్లో పరస్పరం సహకరించుకోవడం ద్వారా ఈ పండుగ అసలైన స్ఫూర్తిని నిలబెట్టుకోవచ్చు.

**ప్రేమే అసలైన రక్షాసూత్రం**

చేతికి కట్టే రాఖీ కొన్ని రోజుల్లో పాతబడిపోవచ్చు. కానీ దానితో ముడిపడిన ప్రేమ, ఆప్యాయత, నమ్మకం జీవితాంతం నిలిచిపోతాయి. అందుకే రక్షాబంధన్ పండుగ ఒకరోజు జరిగే వేడుక మాత్రమే కాదు.. కుటుంబ బంధాల విలువను గుర్తుచేసే ఆత్మీయ సందర్భం. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, పరస్పర గౌరవం, కష్టకాలంలో అండగా నిలిచే మనసే నిజమైన రక్షాబంధన్ స్ఫూర్తి.

# ఎర్ధనూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 27 సంగారెడ్డి** కంది మండలం ఎర్ధనూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న ఇద్దరు లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంబల్ల జ్యోతి దుర్గాప్రసాద్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ అంజన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రనాయక్, మండల అధ్యక్షులు మొగులయ్య హాజరయ్యారు. అలాగే హౌసింగ్ ఏఈ సుమ, పంచాయతీ కార్యదర్శి అరుణ్తో పాటు గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం అవుతోందని వారు పేర్కొన్నారు.





# విద్యా ప్రగతిపై దృష్టి సారించాలి

- ఓదెల మండలంలో ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం



పెద్దపల్లి ఆగస్టు 27 ప్రజావాణి :విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని మండల విద్యాధికారి సూచించారు. ఓదెల మండల పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో గురువారం మండల విద్యాధికారి కార్యాలయంలో మండల విద్యాధికారి అధ్యక్షతన మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని పాఠశాలల్లో అమలవుతున్న వివిధ విద్యా కార్యక్రమాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా తొలిమెట్టు, పునాది స్థాయి అభ్యసన, అభ్యసన మెరుగుదల కార్యక్రమాల అమలు తీరును పాఠశాలల వారీగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రస్తుత అభ్యసన స్థాయిని గుర్తించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారికి అర్థమయ్యే రీతిలో బోధన అందించాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పాఠశాలల్లో బోధనాభ్యసన కార్యక్రమాలు సక్రమంగా కొనసాగుతున్నాయా లేదా అనే విషయాలను ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని తెలిపారు. తరగతి గదుల్లో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచి, చదువు పట్ల ఆసక్తి కలిగించే విధంగా బోధన సాగించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలకు సంబంధించిన విద్యార్థుల వివరాలు, పాఠశాల విద్యా సమాచారం, విద్యార్థుల హాజరు వివరాలను సకాలంలో నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల హాజరును ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేయడంతో పాటు, పాఠశాలలకు సంబంధించిన అన్ని వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. నమోదులో ఎలాంటి జాప్యం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పాఠశాలల వారీగా విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, వివిధ కార్యక్రమాల అమలు, ఉపాధ్యాయుల బోధన తదితర అంశాలపై వివరాలను తెలుసుకున్నారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను కూడా ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పాఠశాలలకు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసిన పాదరక్షలు, నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, అభ్యాస పుస్తకాల పంపిణీ, వినియోగానికి సంబంధించిన వివరాలను సమీక్షించారు. విద్యార్థులకు అందాల్సిన విద్యా సామగ్రి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని, వాటి వినియోగాన్ని కూడా పర్యవేక్షించాలని సూచించారు.అలాగే ప్రశస్త విద్యా వేదిక, దీక్ష విద్యా వేదిక వినియోగం, మాదకద్రవ్యాల రహిత భారత కార్యక్రమం, ప్రాథమిక స్థాయి పరీక్షల నిర్వహణ, పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణ సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఆయా కార్యక్రమాలను విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు, మొక్కల పెంపకం, పరిశుభ్రత, పరిసరాల పరిరక్షణ వంటి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులలో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యకరమైన జీవన విధానం పట్ల చైతన్యం తీసుకురావాలని తెలిపారు. సమావేశంలో పాఠశాలల ప్రస్తుత స్థితిగతులు, విద్యార్థుల అభ్యసన ఫలితాలు, బోధనలో ఎదురవుతున్న సమస్యలు, పాఠశాలల్లో చేపడుతున్న వివిధ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో విధులు నిర్వహించాలని, పాఠశాలలను విద్యార్థులకు అనుకూలమైన వాతావరణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. మండలంలోని ప్రతి పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల విద్యా ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారితో పాటు పాఠశాలల సముదాయ ప్రధానోపాధ్యాయులు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయినులు, ఉపాధ్యాయులు, సముదాయ వనరుల వ్యక్తులు, మండల వనరుల కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు జిల్లా కమిటీలో.. నెల్లికుదురు మండలంలో 14 మందికి చోటు..

ప్రజావాణి,నెల్లికుదురు:టీఎస్ పి ఆర్ టి యు మహబూబాబాద్ జిల్లా కమిటీలో పదవుల పంట పండింది.మండలంలో వివిధ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న 14 మంది ఉపాధ్యాయులకు చోటు లభించింది. ఆరుగురికి అసోసియేట్ అధ్యక్ష పదవులు దక్కగా, నలుగురికి జిల్లా ఉపాధ్యక్షులుగా ,మరో నలుగురిని జిల్లా కార్యదర్శి పదవులు వరించాయి. ఈ మేరకు పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు మిరియాల సతీష్ రెడ్డి గురువారం ప్రకటించినట్లు పి ఆర్ టి యు మండల అధ్యక్షులు సొంటి రెడ్డి యుగేందర్ రెడ్డి వివరాలు తెలిపారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా సిహెచ్ శ్రీనివాస్, గాయపు లింగారెడ్డి, బిక్కు, రౌతు లక్ష్మినారాయణ, వెంకటేశ్వర్లు,వీరేందర్ లను నియమించారు.జిల్లా ఉపాధ్యక్షులుగా ఫణీంద్ర, రాజు, దేవన్న, సాయిప్రసాద్ ఎంపికయ్యారు.జిల్లా కార్యదర్శులు గా చంద్రశేఖర్, సోములు, చంద్రశేఖర్, రవి కుమార్ లు ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ లో చోటు దక్కిన వారందరికీ మండల అధ్యక్షులు యుగేందర్ రెడ్డి శుభాభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## 200 మంది మహిళల స్వహస్తాలతో రూపుదిద్దుకున్న అదిరిపోయే రాఖీ డిజైన్లు




కూకట్పల్లి విలేజ్ : (ప్రజావాణి) ఆగస్టు 27 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్. రాఖీ పండుగ వేళ మార్కెట్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బలరామ్‌పూర్‌కు చెందిన 'లక్ష్మీ మహిళా స్వయం సహాయక బృందం' (SHG) లోని సుమారు 200 మంది మహిళలు తమ సొంత చేతులతో అద్భుతమైన, వైవిధ్యభరితమైన రాఖీలను తయారు చేస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు.ఎకో-ఫ్రెండ్లీ రాఖీలు: కాటన్ మౌళి, పట్టు దారాలు, పర్యావరణ అనుకూల పదార్థాలతో చేసినవి.కుందన్ & పూసల వర్క్: మెరిసే కుందన్లు, రంగురంగుల పూసలతో చేతితో అల్లిన డిజైన్లు.సాంప్రదాయ మోటిఫ్స్: ఓం, స్వస్తిక్, నెమలి పింఛం మరియు రుద్రాక్షలతో కూడిన పవిత్ర డిజైన్లు.భయ్యా-భాభీ సెట్స్: అన్నయ్యతో పాటు వదిన కోసం ప్రత్యేకంగా తయారుచేసిన లుంబా రాఖీలు.ఫ్యాబ్రిక్ & థ్రెడ్ ఆర్ట్: చేనేత వస్త్రాల ముక్కలు, రంగుల జరీ దారాలతో చేసిన వినూత్న కలెక్షన్లు.మహిళా శక్తికి నిదర్శనంగా నిలిచిన ఈ హోమ్‌మేడ్ రాఖీలు ఇటు పండుగ శోభను పెంచుతూ, అటు గ్రామీణ మహిళలకు చక్కటి ఉపాధిని అందిస్తున్నాయి.

# మన ప్రజావాణి వార్త కథనానికి స్పందన...!

- క్షేత్రస్థాయిలో వి వెంకటాయపాలెం దొంకను పరిశీలించిన అధికారులు...?
- ఆ సర్వే నెంబర్ లో ఎటువంటి వివాదాలు సమస్యలు లేవా....?
- రెవిన్యూ అధికారుల తీరుతో గందరగోళంగా మారిందా...?
- అభివృద్ధి పనుల్లో భాగంగా దొంకను వక్రీకరించే యత్నం....?
- 50 ఏళ్ల నుండి లేని సమస్యను రె వెన్యూ అధికారులే రాజేశారా...?
- రెవిన్యూ శాఖలో మన ప్రజావాణి కలకలం....?
- ఇప్పటికైనా రీ సర్వే ప్రక్రియ కొనసాగిస్తారా....?


జనరల్ న్యూస్
అంతా" రెవిన్యూ" కనికట్టు...!


Date:25-09-2025
To
The Tahashildar,
Raghunadhapalem Mandal,
Khammam Dist.

Respected Sir,

Subject:- Yarragorla Nageswara Rao, V.Venkatayapalem – Request for Survey and De-limitation of Agricultural Land bearing Survey No.162/AA/1/1 & 162/AA/2/2 at V.Venkatayapalem Village, Raghunadhapalem Mandal – Regarding

Ref:- Pattadar Pass Book No.T26140110417 bearing Khatha No.724.

Thanking You Sir,

Yours faithfully,

ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల పరిధిలోని వి వెంకటాయపాలెం వరకు ఉన్న దొంక వ్యవహారం ఖమ్మం జిల్లా రెవెన్యూ శాఖలో సంచలనం కలిగించిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఖమ్మం బ్యూరో ప్రతినిధి సేకరించిన సమాచారం ప్రకారం టేకులపల్లి వయా ఓ గ్రానైట్ క్వారీ ద్వారా వి వెంకటాయపాలెం వరకు పురాతన దొంక ఉన్నట్లు సుమారు 60 అడుగులు ఉంటుందని స్థానిక రైతులు తెలిపారు. 2015 కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగించి సాగు చేసుకుంటూ హక్కులు పొందినటువంటి రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఇతర లావాదేవీలు నిర్వహించినట్లు సమాచారం. కాగా సర్వే నెంబర్ 162లో 19.20 ఎకరాలు విస్తీర్ణం ఉన్నదని ఆ సర్వే నెంబర్ లో ఉన్న రైతులు యధావిధిగా యాజమాన్య హక్కులు పొంది ఎటువంటి వివాదాలు లేకుండా యధావిధిగా సాగు చేసుకుంటున్నట్లు తెలిసింది. అయినప్పటికీ ఇటీవల రెవెన్యూ అధికారులు పురాతన దొంక పొలాల మధ్య నుండి ఉన్నదని సుమారు 50 సంవత్సరాల తర్వాత వ్యాఖ్యానించడంతో రైతులు అయోమయానికి గందరగోళానికి గురయ్యారు. ఈ విషయంపై ఈ ఏడాది ఏప్రియల్ లో ఆ సర్వే నెంబర్ లోని ఇద్దరు రైతులు లిఖితపూర్వకంగా ఉన్న ఆధారాలను స్థానిక రఘునాథపాలెం తాహ సిల్దార్ కు అందించినప్పటికీ భిన్నమైన సమాధానాలు వ్యక్తంకావడంతో రైతులు కంగుతున్నారు. దీంతో సంబంధిత రైతులు భూములు అమ్మిన వి వెంకటాయపాలెం కి చెందిన రైతులను సంప్రదించి ఉన్న ఆధారాలు తో గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసినట్లు సమాచారం. ఈ మేరకు స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక రఘునాథపాలెం తాహసిల్దార్ కు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం. కాగా రఘునాథపాలెం మండల పరిధిలోని వి వెంకటాయపాలెం దొంక వ్యవహారం రైతుల మనోవేదనపై మన ప్రజావాణి తెలుగు దినపత్రిక వార్త కథనానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన వ్యక్తం అయింది. ఈ మేరకు మండల తాహసిల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ దొంక ప్రదేశాన్ని పరిశీలించి స్థానిక రైతులతో చర్చించి వివరాలు సేకరించినట్లు తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి వి వెంకటాయపాలెం దొంక రికార్డులను పరిశీలించి గతంలో ఉన్న మాదిరిగా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోని రైతులకు ఊరట కల్పించాలని రీసర్వే ప్రక్రియ నిర్వహించాలని పలువురు రైతులు స్థానికులు కోరుతున్నారు.

## మున్సిపల్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవ కమిటీ సమావేశం

- ఒకే రోజు వినాయక నిమజ్జనం నిర్వహించాలి





మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 27(జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మున్సిపల్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అందోల్--జోగిపేట్ మున్సిపల్ పరిధిలో ఉన్న వినాయక ప్రతిమలను ఒకేసారి అన్ని వినాయకులను నిమజ్జనం చేసేందుకు మున్సిపల్ అధికారులు, యువకులు, పుర ప్రముఖుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (బిట్టిబాబు), కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఇతర పార్టీల నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని సమావేశంలో సూచించారు.

## అధిక లాభాలు ఇస్తానని ఆశ చూపి పెట్టుబడి పెట్టించుకుని మోసం చేసిన వ్యక్తి అరెస్టు

పెద్దవంగర ఆగస్టు 27 ప్రజావాణి:పెద్ద వంగర మండలం గంట్ల కుంట గ్రామానికి చెందిన నిందితుడు బండి సతీష్ తండ్రి బుచ్చి రాములు అను వ్యక్తి, తనకు హనుమకొండలో ఎస్ ఎల్ వి ఇన్ఫ్రా అని రియల్ ఎస్టేట్ కంపెనీకి చెందిన గుంట శివప్రసాద్, దాసరి అశోక్ లు తెలుసు అని, వారి కంపెనీలో పెట్టుబడి పెడితే రెండు సంవత్సరాలు 10 శాతం ఇంట్రెస్ట్ తో వడ్డీ ఇప్పిస్తానని, రెండు సంవత్సరాల తర్వాత మీ అసలు మీకు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి నమ్మించి పెద్దవంగర మండలం అమర్ సింగ్ తండా మరియు రామోజీ తండా కు చెందిన జాటోతు రవి వద్ద 14 లక్షలు, గంట్ల కుంట గ్రామానికి చెందిన చింతల శారద 5 లక్షలు పెట్టుబడి పెట్టించి వారికి ఎటువంటి లాభాలు ఇవ్వకుండా, అసలు ఇవ్వమని చెప్పిన కూడా ఇబ్బందులకు గురిచేస్తున్న పై ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి గంట్ల కుంట గ్రామానికి చెందిన ఏ 1 బండి సతీష్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు .

# ఫీజులు వేలకువేలు గేటు ముందు బురద నీరు...!

- ఇది పశు వైద్యశాల...? ప్రైవేట్ పాఠశాల..?
- గత రెండేళ్లు గా ఇదే పరిస్థితి...
- పట్టించుకోని పాఠశాల ప్రిన్సిపాల్...
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్.






మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 27, ప్రజావాణి:మంథని మండలం సూరయ్య పల్లిలోని మేరీ మీడియా ట్రిక్స్ హై స్కూల్ పరిస్థితి చూస్తే ఇది ప్రైవేట్ పాఠశాలనా లేక పశువుల వైద్యశాలనా అనే అనుమానం కలుగుతుంది. పాఠశాల గేటు ముందు గత రెండేళ్లుగా వర్షం పడినప్పుడు నీటి గుంతలు, బురద నీరు దర్శనమిస్తున్నాయి.విద్యార్థులు సైకిళ్ల పై రావడానికి కూడా వీలు లేకుండా ఉంది. స్కూల్ గేటు ముందు గుంతలు పడి బురద ఏర్పడడం వలన పాఠశాలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం కనీసం పాఠశాలకు వచ్చే దారిని కూడా బాగు చేయడం లేదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థులు బురదలో జారిపడి యూనిఫామ్ మొత్తం బురద మాయమవుతుందని వాహనాల రాకపోకలకు కూడా ఇబ్బంది ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రైవేట్ పాఠశాల ఇలా ఉండడం ప్రిన్సిపాల్ నిర్లక్ష్యానికి నిదర్శనం అని విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వెంటనే గేటు ముందు బురద నీరు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు.

## భిక్కనూర్ సిద్ధార్థ స్కూల్లో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు





భిక్కనూర్ ఆగస్టు 27 ( ప్రజావాణి ): భిక్కనూర్ మండల కేంద్రంలోని సిద్ధార్థ స్కూల్లో రక్షా బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సోదరభావం, ఆత్మీయతను చాటుకుంటూ రాఖీలు కట్టుకున్నారు.రక్షా బంధన్ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే ప్రేమ, అనుబంధం, పరస్పర రక్షణకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఒకరికొకరు రాఖీలు కట్టుకోవడంతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. సంప్రదాయ పండుగల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు, భారతీయ సంస్కృతి, సోదరభావం వంటి విలువలను పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివేకనంద విద్యానికేతన్ లో రాఖీ పౌర్ణమి వేడుకలు

సిరిసిల్ల ప్రజావాణి స్థానిక అశోక్ నగర్ లోని వివేకానంద విద్యానికేతన్ హై స్కూల్ లో" రాఖీ పౌర్ణమి" వేడుకల కార్యక్రమాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు " నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనందరం దేశానికి రక్ష" అను నినాదాలతో రాఖీ పండుగ జరుపు కుంటూ స్వీట్ పంచుకుంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులు వైభవంగా నిర్వహించు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, కరస్పాండెంట్, ప్రిన్సిపల్, బుచ్చారావు, మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# ఎల్కతుర్తి ఆల్టిట్యూడ్ పాఠశాలలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

● చెట్టుకు రాఖీ కట్టి.. ప్రకృతిపై ప్రేమను చాటిన విద్యార్థులు





**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-** సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సోదరభావంతో పాటు ప్రకృతి పరిరక్షణపై చక్కటి సందేశాన్ని అందించారు. విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని "నాకు నువ్వు రక్ష.. నీకు నేను రక్ష.. మనం ఇద్దరం దేశానికి రక్ష" అనే సందేశంతో సోదరభావాన్ని చాటుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలోని చెట్టుకు రాఖీ కట్టి, చెట్లపై తమకున్న ప్రేమను, ప్రకృతిని సంరక్షించాలనే బాధ్యతను చాటిచెప్పారు.చెట్లు మన జీవితానికి ఎంతో అవసరమని, స్వచ్ఛమైన గాలి, నీడతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని విద్యార్థులు తెలిపారు. చెట్లను కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడుకోవడమేనని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుష్కరి కార్తీక్ రావు మాట్లాడుతూ, రాఖీ పండుగను ప్రకృతి పరిరక్షణతో అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థులు సమాజానికి గొప్ప సందేశాన్ని అందించారని అన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతా భావాన్ని పెంపొందించడం అవసరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మర్రి అశోక్,వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతితో పాటు అంబాల లావణ్య,సరిత,ఆశాబేగం, సుమలత,లలిత,మమత, కవిత,గీత,నవ్య,స్వప్న, మౌనిక,రచన,భవాని, రమ్య తదితర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుకలు సందడిగా సాగాయి.

# సూరారం గ్రామానికి దారి మూసివేతపై రైతుల ఆవేదన



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో ఎన్‌హెచ్-563 జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం స్టీల్ రాడ్లతో మార్గాన్ని మూసివేయడంతో గ్రామస్తులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సూరారం గ్రామం ఎల్కతుర్తి మండలంలోని పెద్ద గ్రామాల్లో ఒకటిగా ఉండటంతో పాటు, గ్రామంలో సుమారు 300 గొల్లకుర్మ కుటుంబాలు ఉన్నాయని, వారి వద్ద వేల సంఖ్యలో గొర్రెలు, బర్రెలు ఉన్నాయని రైతులు తెలిపారు. పశువులను మేతకు తీసుకెళ్లేందుకు, వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ఖాళీ నడక దారి ఎంతో అవసరమని పేర్కొన్నారు.గతంలో ఖాళీ నడక మార్గం ద్వారా సూరారం గ్రామానికి చేరుకునే అవకాశం ఉండేదని, ప్రస్తుతం ఆ మార్గాన్ని కూడా స్టీల్ రాడ్లతో మూసివేయడంతో వల్భాపూర్ గ్రామం వైపు తిరిగి సుమారు కిలోమీటర్‌కు పైగా ప్రయాణించి సూరారం చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు.హన్మకొండ నుంచి హుజురాబాద్ వైపు ప్రయాణించే వారికి సూరారం స్టేజ్ వద్దకు చేరుకోవడానికి కూడా ఈ మార్గం ఉపయోగపడేదని, ఇప్పుడు దారి మూసివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.కనీసం ఖాళీ నడక దారినైనా అందుబాటులో ఉంచాలి" అని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు.రహదారి పనులు కొనసాగుతున్నప్పటికీ స్థానిక ప్రజలు, రైతులు, పశుపోషకులు రాకపోకలు సాగించేందుకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని కోరారు.దారి మూసివేసిన ప్రాంతంలో స్టీల్ రాడ్ల వద్ద నిలబడి రైతులు తమకు రాకపోకలకు మార్గం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు,ఎన్‌హెచ్ సంస్థ ప్రతినిధులు స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే కనీస రాకపోకల మార్గాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఇనుగుర్తి మండలం లో సర్ ఫేజ్ 2 పై గ్రామ సభలు

● హాజరైన తాసిల్దార్ డీటీ రెవెన్యూ ఇన్స్పెక్టర్..



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని నాలుగు రెవెన్యూ గ్రామాలలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేజ్2పై గ్రామ సభలు నిర్వహించారు. ఇనుగుర్తి ,చిన్ననాగారంలలో సర్పంచులు తమ్మడపల్లి కుమార్, చెడుపాక సుజాత అధ్యక్షతన జరిగిన గ్రామ సభలకు తహసిల్దార్ సుంకరి శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ బషీర్ హాజరయ్యారు. కోమటిపల్లి చిన్న ముప్పారంలలో సర్పంచులు మద్దెల బిక్షపతి గౌడ్, రాయలి భవాని శేఖర్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలకు డీ టీ తరంగిణి,ఆర్ఐ మున్వర్ పాల్గొన్నారు.గ్రామ సభలలో తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఓటర్ లిస్టులలో పేర్లలో తప్పులు దొర్లిన, వయస్సు సరిగా లేని, అడ్రస్ లో రాంగ్ చోటు చేసుకున్న పలువురి ఓటర్ల సంబంధించిన వివరాలను నిర్దేశించిన సమయంలో సరైన ఆధారాలతో వచ్చి సర్ ప్రక్రియ సిబ్బంది వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు.మండల వ్యాప్తంగా తప్పు గా నమోదైన వారు చాలామంది ఉన్నారని పేజ్ టు సర్ ప్రక్రియలో సరి చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు సర్ ప్రక్రియ సిబ్బంది తోపాటు గ్రామాల పాలక మండలిలు, వివిధ పార్టీల నాయకులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, జిపిఓలు,పంచాయతీ కార్యదర్శులు వివిధ పార్టీల నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# నాకు నీవు రక్ష, నీకు నేను రక్ష,



**భిక్కనూర్, ఆగస్ట్ 27 ( ప్రజావాణి ):** శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు పరస్పరం రాఖీలు కట్టుకుని అన్నాచెల్లెళ్ల ఆత్మీయతను చాటుకున్నారు. కార్యక్రమంలో "నాకు నీవు రక్ష, నీకు నేను రక్ష, మనమిద్దరం కలసి దేశానికి రక్ష" అనే సందేశంతో విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. రక్షాబంధన్ పండుగ కేవలం అన్నాచెల్లెళ్ల అనుబంధానికి మాత్రమే పరిమితం కాకుండా, పరస్పర రక్షణ, ప్రేమ, బాధ్యత, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పాఠశాల ప్రధానాచార్యులు భవాని విద్యార్థులకు వివరించారు.చిన్నారుల్లో దేశభక్తి, సోదరభావం, పరస్పర సహకారం వంటి విలువలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో తరగతి మాతాజీలు ఉమా, లావణ్య పాల్గొని విద్యార్థులను అభినందించారు

# పాతాళ లోకం నుంచి ప్రారంభమైన రక్షాబంధనం...

**కూకట్పల్లి విలేజ్ : (ప్రజావాణి) ఆగస్టు 27 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** ఒక ప్రత్యేకమైన వాగ్దానం కారణంగా కట్టబడిన తొలి రాఖీ రక్షాబంధనం ఒక ప్రాచీన భారతీయ పండుగ. ఈ పండుగ ప్రారంభం గురించి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. అయితే, ఈ రోజు మేము మీకు చెప్పబోయే కథను ఈ పండుగకు సంబంధించిన అత్యంత పురాతన కథగా భావిస్తారు. అన్నయ్య చేతికి రాఖీ కట్టే సంప్రదాయం కూడా ఈ కథ నుంచే ప్రారంబమైందని చెబుతారు.రక్షాబంధనం పండుగను 2026 ఆగస్టు 28, శుక్రవారం జరుపుకోనున్నారు. ఏదైనా పండుగ సమీపిస్తే, ఆ పండుగకు సంబంధించిన కథలు, పురాణ గాథల గురించి తెలుసుకోవాలని కోరుకోవడం సహజమే. ఈ పండుగకు సంబంధించి ప్రతి ఒక్కరి మనసులో ఉండే ఒక ముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే---అసలు ఈ పండుగ ఎలా ప్రారంభమైంది? చరిత్రలో తొలిసారిగా రాఖీని ఎవరు, ఎవరికి కట్టారు?

ఈ రోజు మన ప్రత్యేక కథనంలో మీ ఈ ప్రశ్నకు ఖచ్చితమైన సమాధానం తెలుసుకుందాం. రాఖీ సంప్రదాయం భూమిపై కాకుండా పాతాళ లోకం నుంచి ప్రారంభమైందని మీకు తెలుసా? పురాణ విశ్వాసాల ప్రకారం, రక్షాబంధనం పండుగను స్వయంగా మాతా లక్ష్మీదేవి ప్రారంభించారు. ఒక ప్రత్యేకమైన వాగ్దానం కారణంగా ఆమె రాజా బలిచక్రవర్తి చేతికి తొలి రాఖీని కట్టారు. రాఖీకి సంబంధించిన అత్యంత పురాతనమైన పురాణ కథను తెలుసుకుందాం.

రక్షాబంధనానికి సంబంధించిన అత్యంత పురాతన కథ

శ్రీమద్భాగవత పురాణం ప్రకారం, అసురరాజు బలిచక్రవర్తి ఎంతో పరాక్రమశాలి, దానశీలుడైన రాజు. తన తపోబలం, పరాక్రమంతో ఆయన మూడు లోకాలపై తన ఆధిపత్యాన్ని స్థాపించాడు. దీంతో భయపడిన దేవేంద్రుడు శ్రీమహావిష్ణువును శరణు కోరాడు.

అప్పుడు దేవతల రక్షణ కోసం శ్రీమహావిష్ణువు వామన అవతారం ధరించి రాజా బలి నిర్వహిస్తున్న యజ్ఞానికి వెళ్లారు. యజ్ఞానికి




వచ్చిన వామనదేవుడిని చూసిన బలిచక్రవర్తి, తనకు కావాల్సిన దానాన్ని కోరుకోమని చెప్పాడు. అందుకు వామనదేవుడు కేవలం మూడు అడుగుల భూమిని దానంగా ఇవ్వమని కోరాడు.

రాజా బలి ఆ మూడు అడుగుల భూమిని ఇవ్వడానికి అంగీకరించగానే, వామనదేవుడు తన విశ్వరూపాన్ని ధరించాడు. రెండు అడుగులతోనే భూమి, ఆకాశం, స్వర్గలోకాలను కొలిచాడు. మూడవ అడుగు పెట్టడానికి స్థలం ఏదీ మిగలలేదు. అప్పుడు రాజా బలి తన తలను వామనదేవుడి పాదాల వద్ద ఉంచాడు.

బలిచక్రవర్తి భక్తికి, దానశీలతకు ప్రసన్నమైన శ్రీమహావిష్ణువు ఆయనను పాతాళ లోకానికి రాజుగా నియమించారు. అంతేకాక, ఏదైనా వరం కోరుకోమని బలిని కోరారు. అప్పుడు రాజా బలి ఒక అత్యంత ప్రత్యేకమైన వాగ్దానాన్ని కోరాడు.

"ప్రభూ! నేను ఉదయం నిద్రలేచినప్పుడు గానీ, రాత్రి నిద్రపోయేటప్పుడు గానీ మీరు ఎల్లప్పుడూ నా ఎదుటే ఉండేలా నాకు వరం ప్రసాదించండి. మీరు నా పాతాళ లోకానికి ద్వారపాలకుడిగా ఉండాలని నా కోరిక."

రాజా బలి కోరిన వరాన్ని శ్రీమహావిష్ణువు అంగీకరించారు. ఆ తరువాత శ్రీమహావిష్ణువు వైకుంఠధామాన్ని విడిచిపెట్టి పాతాళ లోకంలో రాజా బలికి ద్వారపాలకుడిగా నివసించసాగారు.

శ్రీమహావిష్ణువును తిరిగి తీసుకురావడానికి మాతా లక్ష్మీ కట్టిన తొలి రాఖీ

శ్రీమహావిష్ణువు వైకుంఠధామాన్ని విడిచిపెట్టడంతో మాతా లక్ష్మీదేవి ఎంతో దుఃఖించసాగారు. అప్పుడు తన స్వామిని తిరిగి తీసుకురావడానికి ఒక ప్రణాళిక రచించారు. ఆ ప్రణాళికలో భాగంగా మాతా లక్ష్మీదేవి ఒక సాధారణ స్త్రీ రూపాన్ని ధరించి పాతాళ లోకానికి వెళ్లారు. ఆమె రాజా బలిని తన సోదరుడిగా భావించి, శ్రావణ పౌర్ణమి రోజున రాజా బలి మణికట్టుకు రక్షాసూత్రాన్ని కట్టారు. అలాగే రాజా బలి దీర్ఘాయుష్షుతో, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు.

ఇది చూసిన రాజా బలి హృదయం ప్రేమ, వాత్సల్యంతో నిండిపోయింది. తన ధర్మసోదరి తనను ఏదైనా కోరుకోవాలని ఆయన చెప్పాడు. అప్పుడు మాతా లక్ష్మీదేవి తన నిజ స్వరూపంలో ప్రత్యక్షమై ఇలా అన్నారు:

"రాజా! నాకు ధనం, సంపద ఏమీ అవసరం లేదు. నా స్వామిని నాకు తిరిగి అప్పగించండి."

మాతా లక్ష్మీదేవి తన చేతికి కట్టిన పవిత్రమైన రక్షాసూత్రానికి రాజా బలి ఎంతో గౌరవం ఇచ్చాడు. వెంటనే తాను శ్రీమహావిష్ణువును తన ద్వారపాలకుడిగా ఉండమని కోరిన ఆ ప్రత్యేకమైన వాగ్దానం నుంచి ఆయనను విముక్తి చేశాడు. ఆ తరువాత మాతా లక్ష్మీదేవి శ్రీమహావిష్ణువును వెంటబెట్టుకుని తిరిగి వైకుంఠధామానికి చేరుకున్నారు.

ఈ సంఘటన జరిగిన తరువాతే రాఖీ పండుగ లేదా రక్షాబంధనం పండుగను జరుపుకునే సంప్రదాయం ప్రారంభమైందని పురాణాలు చెబుతున్నాయి.

# జెన్-జీ ఇకపై నిశ్శబ్దంగా ఉండదు

● సెప్టెంబర్ 1న హనుమకొండలో సెమినార్..

విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ పిలుపు

**హనుమకొండ, ఆగస్టు 27 ప్రజావాణి:** విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా పోరాడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్ పిలుపునిచ్చారు. "జెన్-జీ ఇకపై నిశ్శబ్దంగా ఉండదు" అనే అంశంపై సెప్టెంబర్ 1న హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సెమినార్‌ను విజయవంతం చేయాలని కోరారు.హనుమకొండ రాంనగర్‌లోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామెర కిరణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా విద్యారంగాన్ని ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ వైపు తీసుకెళ్తోందని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ఫీజుల భారం, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలు,




విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయులు, సిబ్బంది ఖాళీలు వంటి సమస్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం సరికాదన్నారు. యువత, విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నిస్తూ ఉద్యమిస్తున్నారని పేర్కొన్నారు.

ఢిల్లీ విద్యార్థుల పోరాటాలు సాధించిన విజయాలు ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనమని, అదే స్ఫూర్తితో తెలంగాణలో విద్యార్థులను చైతన్యపరిచి విద్యారంగ పరిరక్షణ కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని దామెర కిరణ్ అన్నారు.

ఐషీ ఘోష్ ముఖ్య అతిథిగా

ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1న హనుమకొండ నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి ఐషీ ఘోష్ ముఖ్య అతిథిగా హాజరై "జెన్-జీ ఇకపై నిశ్శబ్దంగా ఉండదు" అనే అంశంపై ప్రసంగిస్తారని తెలిపారు.

సెమినార్‌కు విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు.

ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద శ్రీకాంత్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు తోకల రవి, సుమ, రాష్ట్ర కమిటీ సభ్యులు మధు స్మరణ్, జగటి రవితేజ, గణేష్, బొచ్చు కళ్యాణ్, బిరెడ్డి జస్వంత్, చెన్నూరి సాయికుమార్, పవన్‌కుమార్, సాల్మన్‌రాజ్, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు తీశారు.. మొక్కలు నాటడం మరిచారు!

- మొక్కలు నాటారు.. నీళ్లు పోయడం మరిచారు..
- ఫొటోలకే పరిమితమైన వన మహోత్సవమా?
- రాయపోల్‌లో అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం..

**రాయపోల్: ఆగస్టు 27 (ప్రజావాణి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం సిద్దిపేట జిల్లాలో తూతూ మంత్రంగా సాగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు జిల్లాలో అధికారులు వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే రాయపోల్ మండల కేంద్రంలో కార్యక్రమం నిర్వహించిన తీరుపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

రాయపోల్ మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ నుంచి తిమ్మక్కపల్లి వెళ్లే మార్గంలో రహదారి పక్కన అధికారులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్, ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు మొక్కలు నాటారు.

అయితే మొక్కలు నాటేందుకు గుంతలు తీసినప్పటికీ వాటిలో అన్ని మొక్కలు నాటలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్ని మొక్కలు గుంతల్లో నాటకుండా రహదారి పక్కన ఉన్న పొదల్లో, ఇతర ప్రాంతాల్లో నిర్లక్ష్యంగా పడివున్నాయని చెబుతున్నారు. ఖాళీగా ఉన్న గుంతలు కూడా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు.

మరోవైపు ఇప్పటికే నాటిన మొక్కలకు సైతం సరైన రక్షణ, నీటి



సదుపాయం కల్పించలేదని ఆరోపణలు వస్తున్నాయి. నీరు లేక కొన్ని మొక్కలు ఎండిపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."చెట్లు పెంచేందుకు గుంతలు తీశారు.. కానీ మొక్కలు నాటడం మరిచారు. మొక్కలు నాటారు.. నీళ్లు పోయడం మరిచారు" అంటూ స్థానికులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు.వన మహోత్సవం పేరుతో కేవలం ఫొటోలు దిగేందుకే కార్యక్రమాన్ని పరిమితం చేయకుండా, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు చెబుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు.మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ,





నీటి వసతి, రక్షణ చర్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 27** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అదనపు గదుల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. విద్యాలయంలోని వంటశాల, భోజనశాలలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశు



భ్రత, వంటశాలలో పాటిస్తున్న పారిశుద్ధ్య ప్రమాణాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి విద్యాలయంలో అందుతున్న విద్యా బోధన, వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యత, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి



తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌ను ముట్టడించిన ప్రభుత్వ సిబ్బంది

- హోరెత్తిన నస్పూర్: కలెక్టర్ కార్యాలయానికి భారీ ఊరేగింపు
- డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పణ






**నస్పూర్ , ఆగస్టు 27, ప్రజావాణి:** దీర్ఘకాలంగా పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యోగ,ఉపాధ్యాయకార్మిక,విశ్రాంత సిబ్బంది సమైక్య కార్యాచరణ సమితి (TGEJAC) ఆధ్వర్యంలో నస్పూర్ ఐడిఓసి ప్రాంగణంలో గురువారం చేపట్టిన మహా నిరసన ప్రదర్శన భారీ ఎత్తున చేపట్టారు.మంచిర్యాల జిల్లా నలుమూలల నుంచి వివిధ శాఖల ఉద్యోగులు,ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావడంతో కలెక్టరేట్ పరిసర ప్రాంతాలు నినాదాలతో మారుమోగాయి. నస్పూర్ ప్రధాన ద్వారం నుంచి కలెక్టరేట్ వరకు ఉద్యోగులు భారీ ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి, తమ న్యాయమైన కోరికలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా పరిపాలనాధికారి (కలెక్టర్) కుమార్ దీపక్ కి సమర్పించారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించాలి: గడియారం శ్రీహరి

జేఏసీ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ... ఉద్యోగులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను తీర్చేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. బకాయి పడ్డ ఆర్థిక ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రధాన కోరికలు ఇవే:

2వ వేతన సవరణ: రెండవ వేతన సవరణ నివేదికను వెంటనే అమలులోకి తీసుకురావాలి.

కరువు భత్యం బకాయిలులి : పెండింగ్‌లో ఉన్న 6 విడతల కరువు భత్యాన్ని వెంటనే మంజూరు చేయాలి.

వైద్య పథకం పునరుద్ధరణ: ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని ఉచిత (నగదు రహిత) పద్ధతిలో సమర్థవంతంగా అమలు చేయాలి.

రూ.2,000 కోట్ల కేటాయింపు : పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం నెలకు రూ.2,000 కోట్లు కేటాయించాలి.

భవిష్య నిధి (సీపీఎస్) పరిష్కారం : సీపీఎస్ విధానానికి బదులుగా ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రతనిచ్చే నిర్ణయం తీసుకోవాలి.

సంఘాల గుర్తింపు : గుర్తింపు పొందిన సంఘాల సమస్యలపై అధికారికంగా చర్చలు జరపాలి.ఈ కార్యక్రమంలో జేఏసీ అదనపు ప్రధాన కార్యదర్శి కె. శంకర్, సహ అధ్యక్షులు జి. చక్రపాణి, శ్రీనివాస్ దేశ్‌పాండే, పొన్న మల్లయ్య, ఇతర నాయకులు బొడ్డు శ్రావణ్ కుమార్, ఎ. సుధాకర్, అనుముల సతీష్ కుమార్, జె. రామ్ కుమార్ మరియు టీజీఓ, టీఎన్జీఓ ప్రతినిధులతో పాటు సుమారు 4,500 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాకీ మణికట్టుకు రాఖీ.. భద్రతకు భరోసా!

- పటాన్చెరు పోలీస్ స్టేషన్‌లో రాఖీ పౌర్ణమి వేడుకలు





**పటాన్చెరు, ఆగస్టు 27(ప్రజావాణి):** రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పటాన్చెరు పోలీస్ స్టేషన్‌లో రాఖీ వేడుకలు నిర్వహించారు. బ్రహ్మకుమారి సంస్థకు చెందిన మహిళలు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు పోలీస్ స్టేషన్‌కు విచ్చేసి పటాన్చెరు ఇన్స్పెక్టర్‌కు ఆత్మీయంగా రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, పరస్పర ప్రేమాభిమానాలకు, ఆప్యాయతలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. సమాజంలో సోదరభావాన్ని పెంపొందించుకోవడంతో పాటు మహిళలు, బాలికల భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు.మహిళలు, బాలికల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. బ్రహ్మకుమారి సంస్థ సభ్యులకు, విద్యార్థినులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం ఆప్యాయత, సోదరభావంతో పాటు పోలీస్--ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేసేలా సాగింది.

# సమస్యల పరిష్కారానికి టిజిఈజేఏసి "మహాధర్నా"

- సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం తీవ్రతరం





**మన ప్రజావాణి మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- ఆగస్టు 27**ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను రాష్ట్రప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి,సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి, ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని టిజిఈజేఏసి నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిఈజేఏసి) పిలుపుమేరకు గురువారం టీజీఈజేఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి ల ఆధ్వర్యంలో జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయం ఎదుట మహా ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా గల అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల అసోసియేషన్లు, ఆఫీస్ సబార్డినేట్ నుంచి జిల్లా స్థాయి అధికారులు సుమారు 4500 మంది హాజరై, మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొని, నిరసన వ్యక్తం చేశారు. ముందుగా ఐడిఓసి ముఖద్వారం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టి, అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార దీపక్ అందజేశార ఈ సందర్భంగా టీజీఈజేఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంఘాలన్నీ ఐక్యంగా కృషి చేయాలన్నారు. ఉద్యోగులకు 2వ పిఆర్సి ని తక్షణమే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 6 విడతల డిఏ లను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన ఈహెచ్ఎస్ ను తక్షణమే సమర్థవంతంగా అమలు చేయాలని, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కోసం ప్రతి నెల 2,000 కోట్ల రూపాయలు విడుదల చేసి ఉద్యోగులకు బకాయిలను త్వరితగతిన చెల్లించాలని, ఉద్యోగుల సిపిఎస్ సమస్యను పరిష్కరించి ఉద్యోగం న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాలకు, అసోసియేషన్లకు తగిన గుర్తింపు కల్పించాలి, సమస్యలను అధికారికంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిగణించి, చర్చల ద్వారా తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. న్యాయమైన డిమాండ్ ఉద్యోగుల ఆర్థిక సామాజిక సేవ ప్రజలకు సంబంధించిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే స్పందించి వెంటనే చర్చలు పిలిచి సమస్యలు తక్షణం పరిష్కారం చూపాలన్నారు జిల్లా సెక్రెటరీ జనరల్ వనజా రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైన తదుపరి కార్యాచరణను సంఘాల నాయకులతో సమన్వయం చేసుకొని చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఈజేఏసీ అదనపు సెక్రెటరీ జనరల్ కే శంకర్, జిల్లా కో చైర్మన్లు జి చక్రపాణి, శ్రీనివాస్ రావు దేశ్ పాండే, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, బట్టారి వెంకటేశ్వర్లు, గుండేటి నాందేవ్, సుమిత్,పోడేటి సంజీవ్,పొలాస సత్యనారాయణ,రణికోట వేణుగోపాల్,పత్తి సత్తయ్య, బి ప్రభాకర్, దుర్గ ప్రసాద్, బి రామ్మోహన్,కెవిఎల్ఎన్ మూర్తి,రాజేశ్వర్, ఎండి అజర్, రాసపల్లి రవి, జి రాజగోపాల్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ లు బొడ్డు శ్రావణ్ కుమార్,ఏ సుధాకర్, వైస్ చైర్మన్లు బి మోహన్, జి రాజవేణు, ఓ కృష్ణ, బి మనోజ్, మోతె జయకృష్ణ, సూరినేని గంగాధర్, బన్న రవీందర్, ఎస్ కిషన్, బాలకృష్ణ, ఏ సునీత, ఎన్ గోపాల్, బెజ్జంకి జగన్, ఏ రాజేందర్ రెడ్డి, మోషిన్ అహ్మద్ ,వెంకటరమణ, ఎం రమేష్ ,రాథోడ్ రమేష్, ఫైనాన్స్ కార్యదర్శి అనుముల సతీష్ కుమార్, పబ్లిసిటీ కార్యదర్శి జె రామ్ కుమార్, కార్యదర్శులు నడిమెట్ల సత్యనారాయణ, తిరుపతి,మేడి శంకర్, గుండు వెంకటేశం,జి వెంకటస్వామి, కే శ్రీధర్ స్వామి, టీజీవో,టీఎన్జీఓ,నాయకులు,వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# హనుమకొండ కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత హరీష్ రావు అరెస్ట్



**ప్రజావాణి ఆగస్టు 27** కమలాపూర్ మండలం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల మహా ధర్నా కార్యక్రమం సందర్భంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది ఉద్యోగుల మహాధర్నకు సంఘీభావం తెలిపేందుకు మాజీ మంత్రి బి ఆర్ఎస్ నేత హరీష్ రావు కలెక్టరేట్ కు చేరుకున్నారు ధర్నా కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళుతున్న హరీష్ రావును పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం దీంతో అక్కడ ఉన్న బి ఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వంకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు ఈ పరిణయంతో కలెక్టరేట్ పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు ఆందోళన కారణంగా కలెక్టరేట్ పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది వాహనాలు నిలిచిపోయాయిద

# విద్యార్థుల్లో వెల్లి విరిసిన అక్కా చెల్లెళ్ల అనుబంధం

- విజ్ఞాన్ హై స్కూల్ లో ఘనంగా రాఖీ ప్రీ ఫెస్టివల్



**ప్రజావాణి, ఇనుగుర్తి:**మండల కేంద్రం ఇనుగుర్తి లోని విజ్ఞాన్ హై స్కూల్ లో రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని ముందస్తుగా గురువారం విద్యార్థులు ఒకరినొకరు రాఖీలు కట్టుకొని,శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గంజి అర్చన రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు రాఖీ పౌర్ణమి ప్రాముఖ్యతను తెలుపుతూ సోదరుని క్షేమం కోరుతూ సోదరి రక్షాబంధనం చేస్తుందన్నారు.సోదరుడు తన సోదరికి ధైర్యం చెప్పి ఒకరినొకరు ప్రేమానురాగాలు చాటుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెనగండ్ల చంద్రమోహన్,బోళ్ల సుజాత, కారం పూరి అనూష,ఉడుత శ్వేత, కదిరి రమ్య,గండి రమ్య, విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సీఎంపిఎఫ్ సేవలు అందించడమే లక్ష్యం




**మన ప్రజావాణి, మందమర్రి:- ఆగస్టు 27**సింగరేణి ఉద్యోగులకు సీఎంపిఎఫ్, పెన్షన్స్ సేవలను ఎలాంటి జాప్యం లేకుండా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రీజియన్ 2 సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్లు వై భరత్ కుమార్, గోవర్ధన్ లు తెలిపారు. గురువారం ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో సీఎంపిఎఫ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజినల్ కమిషనర్లు భరత్ కుమార్, గోవర్ధన్ లుమాట్లాడుతూ, సీఎంపిఎఫ్, పెన్షన్ లావాదేవీలన్ని సంపూర్ణంగా సి కేర్స్ డిజిటల్ పోర్టల్ ద్వారానే నిర్వహిస్తున్నామని తెలిపారు. కొత్తగా పెన్షన్ క్లైయిమ్ లను అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు ప్రయాస్ అనే నూతన పద్ధతిని అమలులోకి తెచ్చామని వివరించారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు క్లైయిమ్ లన్నింటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, జీరో పెండింగ్ లక్ష్యాన్ని చేరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏరియాలోని సంక్షేమ అధికారులు వారి గనులలో పెండింగ్లో ఉన్న పీఎఫ్, పెన్షన్ క్లైయిమ్ లను త్వరగా క్లియర్ చేయాలని కోరగా, పెండింగ్లో ఉన్న ప్రతి క్లైయిమ్ లను త్వరగా పరిశీలించి, క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా కార్మికులు నేరుగా సీఎంపీఎఫ్ సేవలు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని, ఉద్యోగులేవరూ ఇబ్బంది పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారిని సింగరేణి ఏరియా అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ డీజీఎం సిహెచ్ అశోక్, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ, సీఎంపిఎఫ్ సిబ్బంది ఎస్ఎస్ఏ అనిత, వరప్రసాద్, వెంకట్ రెడ్డి, వివిధ గనుల సంక్షేమ అధికారులు, సింగరేణి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మోర్రాపూర్‌లో ఘనంగా తీజ్ పండుగ



**ముస్తాబాద్, ప్రజావాణి :**ముస్తాబాద్ మండలం మోర్రాపూర్ గ్రామంలో తీజ్ పండుగను మహిళలు, యువతులు ఘనంగా జరుపుకున్నారు. సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన మహిళలు, యువతులు ఆటపాటలతో సందడి చేశారు. పాటలు పాడుతూ, డ్యాన్సలు చేస్తూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, చిన్నా పెద్దా తేడా లేకుండా పలువురు వేడుకలను ఆస్వాదించారు. సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా తీజ్ వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు.

# రీ సర్వే పనులను పకడ్బందీగా,వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత



**రాయికల్: ఆగస్టు 27 (ప్రజావాణి)**రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు గ్రామంలో నాన్ కెడాస్ట్రల్ రీ సర్వే, ఎంజాయ్మెంట్ రీ సర్వే పనులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది, పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని సూచించారు.భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. ఈ రీ సర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు.గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీపై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేయర్లు కలిసి రీ సర్వే చేస్తారని, తర్వాత ఒక్కొక్క రైతు వారీగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు.జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని, ప్రస్తుతం ఎంజాయ్మెంట్ రీ సర్వే కొనసాగుతోందని పేర్కొన్నారు. నడికుడ గ్రామంలో నాన్ కెడాస్ట్రల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు.రైతులు, గ్రామస్థులు అడిగిన సందేహాలకు తగిన సలహాలు, సూచనలు అందించారు .ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున,సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం పంపిణీ





**డోంగ్లీ మండలం, మల్లాపూర్:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన 47 జతల యూనిఫామ్‌లను గురువారం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ అమృత్వర్ శ్రీకాంత్ చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫామ్‌లను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్తు కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు మనుష మేడం, మహిళా సంఘంాఖావీ జగదీష్, జజ అబ్దుల్ రషీద్, ఖూూ అమృత్వర్ రుక్మిణి, ఉప సర్పంచ్ సంతోష్, గ్రామ సెక్రటరీ ప్రమోద్, ఈూ కారోబారి నాగేష్, అమృత్వర్ శ్రీను, శెట్టేవర్ రాజు, గ్రామ పెద్దలు, అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ బి.ఎస్.లత



**రాయికల్: ఆగస్టు 27(ప్రజావాణి)**దఓటర్ల జాబితా సవరణను బి ఎల్ వో లు పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బిఎస్. లత అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలో జరిగిన సర్ డ్రాఫ్ట్ ముసాయిదా వార్డు సభలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామసభల ద్వారా ఓటర్ల జాబితా వివరాలను ప్రజలకు చదివి వినిపించి పారదర్శకంగా పరిశీలన చేపడుతున్నామని తెలిపారు. శాశ్వతంగా వలస వెళ్లిన, మరణించిన ఓటర్లను ఆధారాలతో నిర్ధారించాకే నిబంధనల ప్రకారం తొలగిస్తున్నామని, అభ్యంతరాలు ఉంటే వెంటనే అధికారులకు తెలపాలని సూచించారు.2002 నాటి జాబితాతో మ్యాపింగ్ కాని ఓటర్లకు, అలాగే పుట్టిన తేదీల్లో తప్పులు, కుటుంబ సభ్యుల మధ్య వయస్సు వ్యత్యాసాలు వంటి డేటా లోపాలు ఉన్నవారికి నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు. ఈ నోటీసులు వారం రోజుల్లో ఓటర్ల ఇళ్లకు చేరుతాయని, అందుకున్న వారు నిర్ణీత గడువులోగా అవసరమైన ఆధారాలను బిఎల్ వో లకు సమర్పించి వివరాలు సరిచేసుకోవాలని కోరారు.తొలగించబోయే ఓట్ల వివరాలను ముందుగానే ప్రజలకు తెలియజేసి అభ్యంతరాలకు అవకాశం కల్పించడమే గ్రామసభల ముఖ్య ఉద్దేశమని, ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. బిఎల్ వో లు ఇంటింటికీ వెళ్లి నోటీసుల పంపిణీ, ఆధారాల సేకరణ చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీవో బింగి చిరంజీవి,మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, బిఎల్ వోలు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

● అందోల్--జోగిపేట్ ప్రాంత ప్రజలకు రాఖీ పౌర్ణమి పండుగ శుభాకాంక్షలు



**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 27 (జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగం, ఆత్మీయతలకు ప్రతీకగా నిలుస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా అందోల్--జోగిపేట్ ప్రాంత ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్రమైన పండుగ ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆనందం, ఐక్యత, శ్రేయస్సు నింపాలని ఆకాంక్షించారు. అన్నాచెల్లెళ్ల అనుబంధం మరింత బలపడాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## దశ దినకర్మ కార్యక్రమంకు హాజరై గుల్లి సంపత్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన

● పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జమ్మికుంట ఆగస్టు 27 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ పరిధిలోని 8వ వార్డుకు చెందిన గుల్లి సంపత్ ఇటీవల అకాల మరణం చెందగా వారి దశ దినకర్మ కార్యక్రమంకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఎక్కడ ఉన్నా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొలుగురి సురేష్,మంద రాజేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం - చల్మెడ లక్ష్మీనరసింహారావు





**కోనరావుపేట: ఆగస్టు 27 ప్రజావాణి :** కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి, కనగర్తి, రామన్నపేట గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించి, బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మామిడిపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి లక్ష్మి (40) ఇటీవల ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఇంటి పైకప్పు కూలి మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులను చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఇల్లు శిథిలావస్థకు చేరుకోవడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం కనగర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోండ్ల రమేష్ తల్లి సత్తెవ్వ ఇటీవల అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. తదుపరి రామన్నపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఎర్ర మల్లేష్ తల్లి దేవవ్వ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచులు మల్యాల స్వామి, కుంటెల్లి నాగరాజు, అనిల్, ఉప సర్పంచ్ నవీన్, సీనియర్ నాయకులు అనుపాటి భూమిరెడ్డి, భూమా రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల్లో పిన్‌కోడ్ తప్పులు

**బెజ్జంకి, ఆగస్టు 27 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో బుధవారం నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతోంది. అయితే పంపిణీ చేసిన కార్డుల్లో పిన్‌కోడ్ తప్పుగా ముద్రించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల చిరునామాకు సంబంధించిన 505528 పిన్‌కోడ్‌కు బదులుగా 502108గా కార్డుల్లో ముద్రితమైంది. దీంతో కార్డుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, తప్పుగా ముద్రించిన పిన్‌కోడ్‌ను సరిచేసి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలని ప్రజలు కోరుతున్నారు.




## హనుమకొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

● వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లిన కారు



**ప్రజావాణి ఆగస్టు 27** భీమదేవరపల్లి మండలం రాంనగర్ శివారులో ఒక కారు అదుపుతప్పి వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది ఒకరు మృతి ముగ్గురికి తీవ్ర గాయాలు వీరిని బొమ్మ కళ్ళు గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు హుస్నాబాద్ మండలం ఎలబోతారం గ్రామంలో ఓ వివాహ వేడుకలకు హాజరై తిరిగి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు ఈ ప్రమాదంలో ఏలూరి రాధా 61 మృతి వీరారెడ్డి కిరణ్ రవీందర్ రెడ్డి లకు తీవ్ర గాయాలు అయినట్లు గుర్తించారు

# ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

● బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన..
పోలీసులకు, నాయకులకు మధ్య ఉద్రిక్తత

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 27 :** విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ శాఖ పిలుపు మేరకు, జిల్లా బీజేపీ అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి సూచనలతో బీజేవైఎం నాయకుడు రామగిరి అఖిల్ ఆధ్వర్యంలో ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్‌కుమార్, బీజేవైఎం నాయకుడు రామగిరి అఖిల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి



ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే చెల్లించి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

దిష్టిబొమ్మ దహనానికి పోలీసుల అడ్డంకి

నిరసనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బీజేవైఎం నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు పోలీసులు, బీజేవైఎం నాయకుల



మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయినప్పటికీ నాయకులు తమ నిరసనను కొనసాగిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాజం మహంత కృష్ణ, రెండ్ల వేణు, ఉషణ అన్వేష్, భూషణవేణ వేణు, గుడ్ల సతీష్, మధుకరణ్, మంతెన కృష్ణ, కాసనగొట్టు విజయ్, శివసాయి, వీరేశ్ గౌడ్, మహేష్, గణేష్, స్నేహిత్, పోగుల రాజుతో పాటు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఉద్యోగుల సమరశంఖం

● జేఏసీ ఆధ్వర్యంలో ఉధృతంగా మహాధర్నా.. ఉద్యోగుల పోరాటానికి DPO, MPDOలు, MPOల సంఘీభావం

**(మన ప్రజావాణి ప్రతినిధి) చిగురుమామిడి** తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల న్యాయమైన హక్కుల సాధన కోసం ఉద్యోగ లోకం సమరశంఖం పూరించింది. ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలనే డిమాండ్‌తో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ఉద్యోగుల మహాధర్నా ఉధృతంగా సాగింది. జిల్లా ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి కాళీ చరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాధర్నాకు జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పంచాయతీ రాజ్ సిబ్బంది, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు సంఘీభావం తెలుపుతూ కరీంనగర్ జిల్లా పంచాయతీ అధికారి వి. జగదీష్ స్వయంగా ధర్నా స్థలికి చేరుకున్నారు. ఆయనతో పాటు MPDOలు వేణుగోపాల్, రాము, MPOలు బండ రాజేశ్వర్, సతీష్, మహిళా నాయకురాలు శారద, సుమంత్ రావు తదితరులు పాల్గొని ఉద్యోగుల పోరాటానికి మద్దతు ప్రకటించారు.

పంచాయతీ కార్యదర్శుల భారీ తరలింపు

పంచాయతీ కార్యదర్శుల సంఘం (PKF) జిల్లా అధ్యక్షులు గోదారి అజయ్ కుమార్ ప్రాతినిధ్యంలో యూనియన్ నాయకులు గౌరీ రమేష్, మనోహర్ రెడ్డి, రేవంత్ రెడ్డి, మహేందర్ రావు, చంద్రశేఖర్, బండ ప్రసాద్, కిరణ్ కుమార్ రెడ్డి, వాహెజ్, మమత, సుస్మిత, లావణ్య తదితరులతో పాటు జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్‌కు చేరుకున్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన



మహాధర్నాలో పంచాయతీ కార్యదర్శులు ఐక్యంగా పాల్గొని తమ గళాన్ని వినిపించారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడుతామని నాయకులు స్పష్టం చేశారు.

ప్రధాన డిమాండ్లు ఇవే..

రెండో పీఆర్సీ అమలు: రెండో పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి, నూతన వేతన స్కేళ్లను తక్షణమే అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి.

6 డీఏల విడుదల: పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రావాల్సిన ఆరు పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు.

CPS రద్దు -- OPS పునరుద్ధరణ: ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రత కల్పించేలా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (CPS)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (OPS)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

పెండింగ్ బిల్లుల చెల్లింపు: ఉద్యోగులు, ఉపాధ్యాయులు,



పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు అందాల్సిన ప్రయోజనాలను వెంటనే చెల్లించాలని కోరారు.

క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు: ఉద్యోగులు, పెన్షనర్లకు పూర్తిస్థాయిలో నగదు రహిత వైద్య సేవలు అందేలా హెల్త్ కార్డుల విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

హక్కులు సాధించే వరకు పోరాటం

సంవత్సరాలుగా తమ న్యాయమైన డిమాండ్లు పెండింగ్‌లో ఉండటంతోనే ఉద్యోగులు ఉద్యమ బాట పట్టాల్సి వచ్చిందని జేఏసీ నాయకులు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని కోరారు. "ఒక్కరం అందరి కోసం.. అందరం ఒక్కరి కోసం" అనే నినాదంతో ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఉద్యోగుల నినాదాలతో కరీంనగర్ కలెక్టరేట్ పరిసరాలు మార్మోగాయి. జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పంచాయతీరాజ్ సిబ్బంది, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేశారు.

# అంతంపల్లి గ్రామ శివారులో మాల్తుడి హర్యానా దాబా వద్ద అక్రమ నిర్మాణాలు తొలగించాలి

● అక్రమ నిర్మాలపై గ్రామసభ నిర్వహించి తీర్మానం చేయాలి

**భిక్కనూర్ , ఆగస్టు 27 ( ప్రజావాణి ):** భిక్కనూర్ మండలం అంతంపల్లి గ్రామ శివారులో మాల్తుడి రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలోని హర్యానా దాబా వద్ద చేపట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని సీపీఎం డిమాండ్ చేసింది. ఈ అంశంపై గ్రామసభ నిర్వహించి తీర్మానం చేయాలని కోరుతూ సీపీఎం నాయకులు అంతంపల్లి గ్రామ సర్పంచ్ మంజుల సంజీవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల సంజీవరెడ్డి స్పందిస్తూ గ్రామ పెద్దలతో చర్చించి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, కలెక్టర్‌కు లేఖ అందజేస్తామని హామీ ఇచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, కుంటలు, చెరువులు, నాలాలు కబ్జాలకు గురికాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



చేశారు. జిల్లాలో కొందరు భూకబ్జాదారులు ప్రభుత్వ భూములను ఆక్రమించి, వాటిని పట్టాలుగా మార్చడంతో పాటు వెంచర్లు, ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమంగా ఆక్రమించిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కొత్త నరసింహులు కోరారు. స్వాధీనం చేసుకున్న భూములను ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి



వినియోగించడంతో పాటు, ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు కేటాయించాలని సూచించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని హర్యానా దాబా వద్ద నిర్మాణాలపై అధికారులు తక్షణమే విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు కోరారు. సమస్యపై గ్రామసభ నిర్వహించి ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి సిద్దరాములు, కే. నర్సింలు, మహిపాల్, భూపాల్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 చలో ఏటూరునాగారం ఆదివాసి మార్చ్ ను విజయవంతం చేయండి

● గుంజేడు ముసలమ్మ సన్నిధిలో పోస్టర్ ఆవిష్కరణ
● తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఈసం సుధాకర్

**కొత్తగూడ మండల ప్రతినిధి:- ఆగస్టు 27. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, తుడుందెబ్బ రాష్ట్రంలోని 4 ఐటీడీఏ ముట్టడిలో భాగంగా, ఏటూరునాగారం లోని మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, గుంజేడు ముసలమ్మ సన్నిధి లో చలో ఐటీడీఏ ఆదివాసీ మార్చ్ విజయవంతం చేయాలనీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ.. ఆదివాసీ నిరుద్యోగులకు షెడ్యూల్ ప్రాంత 29 శాఖలలో, 29 ప్రత్యేక జీవోలను ఆదివాసి నిరుద్యోగులు కోసం చట్టం చేయాలనీ డిమాండ్ చేశారు. అదే విదంగా జీవో 57 ప్రకారం సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ఏజెన్సీ ఏరియా లో పరిపాలన జరగాలని డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ ఉద్యోగాల్లో 75 శాతం ఏజెన్సీ ఉద్యోగాలు ఏజెన్సీ డీఎస్సీ ల ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కి ఆదివాసీలు అంటే కనీసం ప్రేమ లేదని పేర్కొన్నారు. అక్రమంగా 50 ఏళ్లుగా ఎస్టీ జాబితాలో లంబాడీలు చొరబడి, ఆదివాసీల విద్య పాఠశాల స్థాయి నుండి ఐటిఐ, నీట్, క్లాట్,



ఉన్నత స్థాయి యూనివర్సిటీ విద్యను దోచుకుంటున్నారని తమ దిగ్భ్రాంతిని వెల్లడించారు. స్వీపర్ స్థాయి నుండి సివిల్ సర్వీసెస్ వరకు 90 శాతం ఉద్యోగాలు గ్రూప్ 1, 2, 3, 4, అన్ని రకాలు ఉద్యోగాలు దోచుకుంటున్నారని వారు వాపోయారు. ఆదివాసీల యొక్క 95% ఉద్యోగాలు కూడా షెడ్యూల్ ప్రాంత అటవీ ఉద్యోగాలను కూడా దోసుకుంటున్నారని తమ విచారాన్ని వ్యక్తం చేశారు. అందులో భాగంగా సెప్టెంబర్ 7న చలో ఐటీడీఏ ఏటూరు నాగారం కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని ఆదివాసీలకు పిలుపును ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా పాకాల కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ సన్నిధిలో, నేడు చలో ఏటూరు నాగారం ఐటీడీఏ ఆదివాసీ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. పూజారి తొలేం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్,జాతీయ ఉపాధ్యక్షుడు పోడెం బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం సుధాకర్, ఉపాధ్యక్షుడు పడగ నాగేశ్వరరావు దొర, ఏఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి, ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి గణేష్, జిల్లా నేతలు తాటి సునీల్, ఉద్యోగ నేతలు కల్తీ ఎల్లయ్య, చాట్ల నాగేశ్వర రావు,, తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి.. చేతికి రాఖీ కాదు.. మనసుకు ముడి!

● కాలం మారినా.. అన్నాచెల్లెళ్ల అనుబంధం మారదు

**మేడ్చల్ (ప్రజావాణి) ఆగస్టు 27:-** రాఖీ కట్టే ఆ చేతులు చిన్నవే కావచ్చు.. కానీ ఆ చేతుల్లో దాగి ఉన్న ప్రేమ మాత్రం జీవితమంత పెద్దది. అన్నయ్య చేతికి చెల్లెలు కట్టే రాఖీ ఒక చిన్న దారం మాత్రమే. కానీ ఆ దారంలో బాల్యపు జ్ఞాపకాలు, అల్లరి, అనురాగం, ఆప్యాయత, నమ్మకం.. ఇలా ఎన్నో భావాలు ముడిపడి ఉంటాయి. అందుకే రాఖీ పౌర్ణమి ఒక పండుగ కంటే ఎక్కువ.. ఇది బంధాలను గుర్తుచేసే భావోద్వేగ వేడుక.

ఒకే ఇంట్లో పెరిగిన వారు.. వేర్వేరు దారుల్లో ప్రయాణం

చిన్నప్పుడు ఒకరి వెంట ఒకరు తిరిగిన అన్నాచెల్లెళ్లు.. కాలంతో చదువులు, ఉద్యోగాలు, వివాహాలతో దూరమవుతారు. ఒకే ఇంటి గోడల మధ్య వినిపించిన నవ్వులు ఇప్పుడు ఫోన్ కాల్స్‌లో వినిపిస్తున్నాయి.

అయినా రాఖీ పండుగ రాగానే ఆ దూరాలు కరిగిపోతాయి.

"అన్నయ్యా.. రాఖీ కట్టాలి" అనే ఒక్క మాట చాలు.. ఎంత దూరంలో ఉన్నా మనసులు మళ్లీ ఒకచోట చేరతాయి.

రాఖీ వెనుక ఉన్న అసలైన అర్థం

రాఖీ అంటే కేవలం సోదరుడు సోదరిని రక్షించాలి అనే భావన మాత్రమే కాదు. ఒకరి కష్టంలో మరొకరు తోడుగా నిలవాలి..



సంతోషంలో కలిసి నవ్వాలి.. కన్నీటిలో భుజం ఇవ్వాలి.. జీవిత ప్రయాణంలో పరస్పరం అండగా ఉండాలి అనే గొప్ప సందేశం.

రక్షణకు ప్రతీకగా రాఖీ..

రక్తసంబంధానికి ప్రతీకగా అనుబంధం..

జీవితాంతం నిలిచే నమ్మకానికి ప్రతీకగా సోదరసోదరీ బంధం.

మార్కెట్లలో రాఖీల సందడి

రాఖీ పౌర్ణమి సందర్భంగా పట్టణాలు, గ్రామాల్లో రాఖీ దుకాణాలు సందడిగా మారుతున్నాయి. చిన్నారుల కోసం కార్టూన్ రాఖీల నుంచి యువతను ఆకట్టుకునే డిజైనర్ రాఖీల వరకు విభిన్న రకాల రాఖీలు అందుబాటులోకి వచ్చాయి.మిఠాయిలు, బహుమతులతో పండుగ వాతావరణం మరింత సందడిగా మారుతోంది.

దూరం పెరిగినా.. బంధం తగ్గదు

ఈ ఆధునిక యుగంలో సాంకేతికత ఎంత పెరిగినా.. మనసుల మధ్య ఉన్న బంధానికి ప్రత్యామ్నాయం లేదు. ఒక వీడియో కాల్‌లో కనిపించే ముఖం కంటే.. ఎదురుగా కూర్చోబెట్టి రాఖీ కట్టే ఆ క్షణంలో ఉండే అనుభూతి వేరు.

అందుకే ఈ రాఖీ పౌర్ణమి రోజున బహుమతుల కంటే ముందు ఒక మాట ప్రేమగా మాట్లాడండి.. ఒక ఆత్మీయమైన క్షణాన్ని పంచుకోండి.. ఒక బంధాన్ని మరింత బలపరచండి.

చివరగా..

రాఖీ చేతికి కట్టే దారం కాదు..

చిన్ననాటి జ్ఞాపకాలను, నేటి అనుబంధాన్ని, రేపటి నమ్మకాన్ని కలిపే ప్రేమబంధం.

అన్నాచెల్లెళ్ల మధ్య దూరం ఎంతైనా ఉండొచ్చు..

కానీ హృదయాల్లో ఉన్న అనుబంధానికి మాత్రం దూరం ఉండదు.

ఈ రాఖీ పౌర్ణమి ప్రతి ఇంటిలో ప్రేమను పంచాలి..

ప్రతి బంధంలో ఆప్యాయతను పెంచాలి..

ప్రతి హృదయంలో అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చిరస్థాయిగా నిలపాలి.

రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు!

# తుపాకీ కాల్పుల్లో పెంపుడు కుక్క మృతి

- ముత్తారంలో ఘటన మాజీ ఆర్మీ జవాన్‌పై ఆరోపణలు
- కోతుల కోసం గతంలో విద్యుత్ తీగలు ఇప్పుడు కుక్కపై కాల్పులంటూ ఆరోపణలు
- జనావాసాల మధ్య కాల్పులతో స్థానికుల్లో ఆందోళన

**మన ప్రజావాణి మధిర ఆర్ సి ఆగస్టు 27**ముదిగొండ మండలం ముత్తారం గ్రామం పరిధిలో ఓ ఇంటి యజమానికి చెందిన పెంపుడు కుక్కపై మాజీ ఆర్మీ జవాన్ తన ఇంటి ముందు తుపాకీతో కాల్పులు ఉదయం జరిపినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనలో కుక్క మృతి చెందడంతో దాని యజమాని కుటుంబంలో విషాదం నెలకొంది.జనావాసాల మధ్య కాల్పులు జరగడంతో పరిసర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, కుక్కను దాని యజమాని ఇంటి వద్ద పెంచుకుంటుండగా, తాజాగా అది మాజీ ఆర్మీ జవాన్



ఇంటి ముందు ఉండగా తుపాకీతో కాల్పులు జరిపినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.అయితే కాల్పులకు దారితీసిన కారణాలు తెలియాల్సి ఉంది.కాగా, గతంలో కోతులు గార్డెన్‌లోకి రాకుండా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసినట్లు, ఈ ఘటనలో రెండు కోతులు మృతి చెందినట్లు కూడా స్థానికులు ఆరోపిస్తున్నారు.అప్పట్లో



పోలీసులకు సమాచారం ఇవ్వగా మందలించినట్లు చెబుతున్నారు.తాజా ఘటన నేపథ్యంలో తుపాకీకి చెల్లుబాటు అయ్యే లైసెన్స్ ఉందా కాల్పులు నిబంధనలకు అనుగుణంగా జరిగాయా అనే అంశాలను పోలీసులు నిర్ధారించాల్సి ఉంది.ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

# వ్యాధుల కాలం-జరపైలం

- పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు
- పారిశుద్ధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 27(ప్రజా వాణి )**వర్షాకాలం ప్రారంభంలో జిల్లా వ్యాప్తంగా పారిశుద్ధ్యం నివారణ చర్యలు చేపట్టాలి.కొన్ని మండలాల్లో పారిశుద్ధ్యం లోపించి రోడ్లపైనే మురికి నీరు నిలబడడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి .గ్రామస్థాయి అధికారులు, వైద్య సిబ్బంది ముందు నుండే జాగ్రత్త పడి జ్వరాలను నియంత్రించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రధానంగా డెంగ్యూ, చికున్ గున్య, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. వర్షాకాలం కారణంగా వీధులు, రహదారులు, ఇళ్ల నడుమ మురుగునీరు నిలిచి దోమలు స్వైర విహారం చేసే ప్రమాదం ఉన్నది.ప్రతి ఏటా వానాకాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ,చికున్ గున్య,మెదడువాపు, ఫైలేరియా,అతిసారం, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణ ప్రజలను తీవ్రంగా వేధించిన సందర్భాలు కూడా ఉన్నాయి.ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల వ్యాధులకు నాణ్యమైన వైద్యం అందించాలి.ఆసుపత్రుల్లో వైద్యులు సిబ్బంది సమయపాలన పాటించాలి. ఆసుపత్రి చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించుకోవాలి. పల్లె ప్రాంతాల నుంచి ఆసుపత్రులకు వచ్చే రోగులకు, వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారితో స్నేహపూర్వకంగా మెలిగి వైద్యం అందించాలి.వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా కావలసిన అత్యవసర మందులు, వైద్యం అందుబాటులో ఉంచాలి. అత్యవసర మందులు ఆసుపత్రుల్లో సమయానికి లేకపోతే ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. వైద్య ఆరోగ్యశాఖ, గ్రామపంచాయతీ, మున్సిపల్, విద్యాశాఖ, సంక్షేమ శాఖ, సంక్షేమ హాస్టళ్ల అధికారులు సమన్వయం చేసుకుంటూ సీజనల్ వ్యాధులను అరికట్టాల్సిన అవసరం ఉంది.గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులను సక్రమంగా చేపట్టి ప్రజలు



డెంగ్యూ, మలేరియా,చీకున్ గున్య లాంటి వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.డ్రైనేజీలు మురుగు నీటితో, చెత్తాచెదారంతో నిండిపోయి ఉన్నాయి.తక్షణమే డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలి.వర్షాకాలంలో మంచినీటి బావులలో చెత్తాచెదారం, దుమ్ము ధూళితో నీళ్లు కలుషితం అయ్యే ప్రమాదం ఉన్నందున ఎప్పటికప్పుడు మంచినీటి ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి. నీరు నిల్వ ఉండే చోట ఆయిల్ బాల్స్ వేయించి దోమలు రాకుండా ఫాగింగ్ చేయించాలి.వారానికి రెండు రోజులు డ్రైడే పాటించేలా అధికారులు కిందిస్తాయి అధికారులను ఆదేశించాలి. వర్షాకాలంలో వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి. మలేరియా, చీకున్ గున్య, డెంగ్యూ వంటివి పూర్తి నియంత్రణలో ఉండేలా చూసుకోవాలి.ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత లోపించడం,దోమలు, ఈగలు వ్యాప్తి చెందడం కారణంగా వ్యాధులు ప్రభలే ఆస్కారం ఉంటుంది. గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లోనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీలు ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేసి రోగులకు మెరుగైన వైద్యం అందించాలి. అన్ని రకాల మందులతోపాటు నీడిల్స్ కొరత రానివ్వకుండా చర్యలు చేపట్టాలి. బిపి, హెచ్ఐవి, షుగర్ రోగుల పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన సేవలందించాలి. ప్రభుత్వ వైద్య సిబ్బంది స్థానికంగా ఉండి వైద్య సేవలు అందించడంలో విఫలం చెందటంతో ప్రజలు ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తున్నారు. స్తోమత లేకపోయినా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలో నిర్లక్ష్యం మూలంగా, సకాలంలో వైద్యం అందించక పోవడంతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో, వసతి గృహాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి.మలేరియా, చీకున్ గున్య, ఫైలేరియా, డెంగ్యూ, జ్వరాలు మరియు కలుషిత నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు అతిసారా, కలరా, రక్త విరోచనాలు, టైఫాయిడ్, వ్యాధులు రాకుండా గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. పాము తేలు కాటు మందులను అందుబాటులో ఉంచాలి. పాము తేలు కాటుకు గురైన ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో మంత్రాలు, నాటు వైద్యులను సంప్రదించి ఆలస్యం చేయడం మూలంగా మరణాలు సంభవిస్తున్నాయి. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించి రోగాల బారి నుండి ప్రజలను కాపాడే విధంగా వైద్య సిబ్బంది చొరవ చూపాలి. సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్యశాఖ ముందస్తు చర్యలు చేపట్టాలి. అన్ని సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఓఆర్ఎస్ పొట్లాలు అందుబాటులో ఉంచాలి. గ్రామపంచాయతీల ఎ, పురపాలికల్లో నీటి క్లోరినేషన్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి పనులపై నిరంతర పర్యవేక్షణ చేయాలి. ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ప్రజల వద్దకు ప్రతి ఇంటింటికి వెళ్లి జాగ్రత్తలు తెలియ జేయాలి. ఇళ్లలోని కుండీలు, కూలర్లు వంటి వాటిలో ఉన్న నీటిని పారబోసేలా చైతన్యం చేయాలి. గ్రామాలు కాలనీల్లో ని ఖాళీ స్థలాల్లో నీటి నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలి. కానీ ప్రస్తుతం ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా, వైద్యులు సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరించడంతో గ్రామాల్లో ఇవేమీ అమలు కావడం లేదు. సీజనల్ వ్యాధులు ముంచుకొస్తున్న వేళ ముందస్తు చర్యలు చేపట్టి గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి, పారిశుద్ధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ వైద్యులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని ప్రజలు, ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీలు కోరుతున్నారు.

# అండర్‌బైపాస్‌లో వర్షపు నీరు.. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

**భిక్కనూర్ ఆగస్టు 27 (ప్రజావాణి):** మండల కేంద్రం లోని బస్వాపూర్: గ్రామ శివారులోని అండర్‌బైపాస్ బ్రిడ్జి కింద వర్షపు నీరు భారీగా నిలిచిపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురిసిన ప్రతిసారీ బ్రిడ్జి కింద నీరు నిలిచి రాకపోకలకు ఆటంకంగా మారుతున్నప్పటికీ, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బ్రిడ్జి కింద నీరు నిలవడంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనాలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పాదచారులు సైతం నీటిలో నుంచే వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షం ఎక్కువగా కురిసిన సమయంలో నీటి మట్టం మరింత పెరగడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి వర్షానికీ ఇదే సమస్య

బస్వాపూర్ గ్రామ శివారులోని ఈ అండర్‌బైపాస్ వద్ద వర్షపు నీరు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో సమస్య పునరావృతమవుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. వర్షం తగ్గిపోయిన తర్వాత కూడా నీరు పూర్తిగా తొలగిపోకపోవడంతో



ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా అత్యవసర పనుల కోసం వెళ్లే వారు, రైతులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.

జీఎంఆర్ అధికారులు స్పందించాలి

బ్రిడ్జి కింద నీరు నిలిచిపోతున్న సమస్యను ఇప్పటికే జీఎంఆర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జి కింద నిలిచిన నీటిని తొలగించడంతో పాటు, వర్షపు నీరు నిలవకుండా శాశ్వత డ్రైనేజీ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# హత్య కేసులో నిందితుడి రిమాండ్.

**నస్రుల్లాబాద్ ఆగస్టు 27 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండలం పరిధిలో సంగం గ్రామానికి చెందిన పాల్దే విట్టల్ పైన బాన్సువాడ మండలం పోచారం తాండకు చెందిన శివప్రసాద్ అనే వ్యక్తి ఆర్థిక లావాదేవీల విషయంలో బుధవారము కత్తితో హత్య ప్రయత్నించగా విట్టల్ తప్పించుకోవడంతో ఎలాంటి గాయాలు కాలేదు. శివ ప్రసాద్ స్థానికులు పట్టుకున్నందుకు ప్రయత్నించగా పారిపోయారు. గురువారము రోజున అంకుల్ తండాలో శివ ప్రసాదం పోలీసులు పట్టుకొని అతని వద్ద నుంచి కత్తి స్వాధీనం చేసుకున్నారు. విట్టల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శివప్రసాద్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇంచార్జి ఎస్సై వెంకట్రావు తెలిపారు.ఐ

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మేకల ప్రభాకర్ (పొలు)మృతి

● ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు



**జమ్మికుంట ఆగస్టు 27 (ప్రజావాణి)**ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన?ఇల్లందకుంట మండల పరిధిలోని కనగర్తి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు?ఘటన వివరాలుహనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గుండేడు గ్రామానికి చెందిన మేకల ప్రభాకర్ (40, వృత్తి: తాపీ మేస్త్రీ) ఈ నెల 14-08-2026 రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో తన బజాజ్ సిటీ-100 బైక్ (ఛాసిస్ నం. ఎం డి2 ఏ181 ఎఫ్ డబ్ల్యూ ఎఫ్15573) పై వెళ్తూ కనగర్తి గ్రామ శివారులోకి రాగానే వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వల్ల అదుపుతప్పి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయన తలకు శరీర భాగాలకు తీవ్ర రక్తగాయాలయ్యాయి?స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఆయనను జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం (ఎం జి ఎం) ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ 26-08-2026 సాయంత్రం సుమారు 04:00 గంటలకు ప్రభాకర్.మృతిచెందాడుమృతుడి భార్య మేకల రమాదేవి (38) ఇచ్చిన ఫిర్యాదు మేరకు 27-08-2026 మధ్యాహ్నం 02:00 గంటలకు ఇల్లందకుంట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# అంబేద్కర్ నగర్‌లో దోమల నివారణకు ఫాగింగ్



**హసన్‌పర్తి, 66వ డివిజన్ । మన సమగ్ర ప్రజావాణి న్యూస్** హసన్‌పర్తి 66వ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో దోమల నివారణ కోసం జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. జీడబ్ల్యూఎంసీ సిబ్బంది రవి కుమార్ దోమల మందును పిచికారీ చేసి కాలనీ పరిసరాల్లో దోమల బెడదను తగ్గించే చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్ పర్యవేక్షించారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తి పెరగకుండా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫాగింగ్ నిర్వహించినట్లు తెలిపారు.కాలనీలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని గొర్రె కిరణ్ కుమార్ కోరారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు



**ప్రజావాణి ఆగస్టు 27** హనుమకొండ జిల్లా కమలాపురం మండలం కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముందస్తుగా గురువారం విద్యార్థులు ఒకరినొకరు రాఖీలు కట్టుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు అనంతరం నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనందరం దేశానికి రక్ష అను నినాదంతో రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు అనంతరం ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకున్నారు ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి ప్రాముఖ్యతను తెలుపుతూ సోదరుని క్షేమం కోరుతూ సోదరి రక్షాబంధన్ చేస్తుందన్నారు సోదరుడు తన సోదరికి ధైర్యం చెప్పి ఒకరినొకరు ప్రేమానురాగాలు చాటుకుంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయురాలు చల్లూరి ప్రభాకర్ మరియు సురేందర్ కాజామీయా అరుణ రమ్య తదితరులు పాల్గొన్నారు

# పిఆర్టియు టిజి /టిజిఈజెఏసి ఆధ్వర్యంలో మహాధర్నా విజయవంతం





పిఆర్టియు టిజి /టిజిఈజెఏసి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మహాధర్నాలో భాగంగా, గురువారం రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద జరిగిన మహాధర్నాకు వందలాది, వేలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు టిజి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బి. రవి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయబద్ధమైన సమస్యలైన పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, పెండింగ్ డీఏలు, పిఆర్సి, హెల్త్ కార్డులు వంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించకపోతే, భవిష్యత్తులో మరింత ఉధృతమైన పోరాట కార్యాచరణకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మహాధర్నాను విజయవంతం చేసిన పిఆర్టియు టిజి తరపున పాల్గొన్న ప్రతి ఒక్క మిత్రునికి, నాయకులకు, ఉపాధ్యాయ, ఉద్యోగ బంధువులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములని బి. రవి తెలిపారు.

# మహిళా సర్పంచుల ఆత్మీయత..

● ఎమ్మెల్యేకు రాఖీ



**ప్రజావాణి శాయంపేట,**
మండలంలోని సర్పంచ్ లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు గురువారం పలువురు మహిళా సర్పంచులు రాఖీ కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. గట్లకానిపర్తి సర్పంచ్ వైనాల విజయ, శాయంపేట సర్పంచ్ చింతల ఉమా, పెద్దకొడపాక సర్పంచ్ మంద దీనతో పాటు పలువురు మహిళలు ఎమ్మెల్యేకు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య అనుబంధానికి, ఆత్మీయతకు రాఖీ పండుగ నిదర్శనమని అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# అక్కంపేటలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

- ఆత్మకూరు మండల ఇన్చార్జ్ నద్దునూరి రఘు మాదిగ
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కోడెపాక రాజు మాదిగ



**ఆత్మకూరు ప్రజావాణి ప్రతినిధి ఆగస్టు 27** అక్కంపేట, ఆగస్టు 27: పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నూతన గ్రామ కమిటీల ఎన్నిక బుధవారం రాత్రి నిర్వహించారు. మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు పోలెపాక వినోద్ మాదిగ, మాదాసి పైడి మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆత్మకూరు మండల మాజీ అధ్యక్షులు, మండల ఇన్చార్జి నదునూరి రఘు మాదిగ ముఖ్య అతిథిగా, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కోడెపాక రాజు మాదిగ విశిష్ట అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నదునూరి రఘు మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి చదువుకున్న యువతతో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిపై బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని కోరారు. పీడిత వర్గాల విముక్తి కోసం ఉద్యమాన్ని మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.
కోడెపాక రాజు మాదిగ మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన, అణగారిన వర్గాల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. మత దురహంకారం, కుల వివక్ష, సామాజిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో కొనసాగుతున్న కుల వ్యవస్థ కారణంగానే మెజారిటీ అణగారిన వర్గాలు పేదరికంలో మగ్గుతున్నాయని, కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలని అన్నారు.
నూతన కమిటీ
అక్కంపేట గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా మాదాసి అనిల్‌కుమార్ మాదిగ, అధికార ప్రతినిధిగా పోలెపాక వినోద్ మాదిగ, ప్రధాన కార్యదర్శులు-1గా మాదాసి పవన్ మాదిగ, ప్రధాన కార్యదర్శి-2గా జన్ను కిరణ్ మాదిగ ఎన్నికయ్యారు.
ఉపాధ్యక్షులుగా బొల్లంపల్లి నరేష్ మాదిగ, ఇమ్మడి రవి మాదిగ, సిలువేరు వేణు మాదిగ, కోశాధికారిగా ఆరేపల్లి నవీన్ మాదిగ ఎన్నికయ్యారు.కార్యదర్శులుగా కొమ్ము వంశీ మాదిగ, పోలెపాక ప్రవీణ్ మాదిగ, సిలువేరు రాజు మాదిగ, గోవిందు రామకృష్ణ మాదిగ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా ఆరేపల్లి రాజు మాదిగ, ఈసంపెల్లి రమణ మాదిగ, మాదాసి యాకూబ్ మాదిగ, మాదాసి మైకేల్ మాదిగ, కొమ్ము వినయ్ మాదిగ ఎన్నికయ్యారు.
కార్యవర్గ సభ్యుడిగా ఇమిడి పవన్ మాదిగను ఎన్నుకున్నారు.
సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ మండల కమిటీల జాతీయ మహాసభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టైక్వాండో విజేతలను అభినందించిన బల్లా పల్లవి

● చిన్నారులకు 10 వేల నగదు అందజేత





**అనంతపురం బ్యూరో ఆగస్టు 27 ప్రజా వాణి** హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ప్రపంచ ఓపెన్ ఛాంపియన్‌షిప్ టైక్వాండో పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించిన అనంతపురం చిన్నారులను మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులను ఘనంగా సత్కరించారు.12 దేశాలు, 22 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో మన చిన్నారులు అద్భుత ప్రతిభ కనబరిచి అనంతపురం జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా విజేతలను శాలువా కప్పి, మెమెంటోలు అందించి ఘనంగా సత్కరించడంతో పాటు, ?10,000 నగదు ను చైర్ పర్సన్ బల్లా పల్లవి అందించడం జరిగింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి అనంతపురం జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# సర్వీస్ ఈనాం భూములపై నిషేధం ఎత్తివేయాలి

- అమరావతి కి ఇచ్చిన మినహాయింపులు మాకు ఇవ్వా లి
- చంద్రబాబు,లోకేష్, పవన్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- ఆగష్టు 30 నుంచి రిలే దీక్షలు ప్రారంభిస్తాం
- ఈసారి అమితుమి తేల్చుకుంటాం
- విజయవాడ ధర్నా చౌక్ లో ఆందోళన చేస్తాం



**జగ్గయ్యపేట ఆగస్టు 27 మన ప్రజావాణి** రాష్ట్ర ప్రభుత్వం సర్వీస్ ఇనాం భూములపై నిషేధం ఎత్తి వేసే వరకు ఆందోళన ఉధృతం చేస్తామని,అవసరమైతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని సర్వీస్ ఈనామ్ భూ బాధితుల సంఘం హెచ్చరించింది.గురువారం జగ్గయ్యపేట పట్టణంలోని జేఆర్సి కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రతినిధులు రంగాపురం నరసింహారావు మాట్లాడుతూ 1956 లో రైత్వారి పట్టాలిచ్చి సర్వీస్ ఇనాం దారులకు సర్వహక్కులు కల్పించిన ప్రభుత్వం, వాటిని వివిధ కారణాలతోటి అమ్ముకుంటే చెల్లదనడం దుర్మార్గమని అన్నారు. 2013లో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసిన అనాలోచిత నిర్ణయం వల్ల కోట్లాదిమంది ఈ రోజున రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2019లో చట్ట సవరణ చేసి ఇనాం భూములపై నిషేధం ఎత్తివేసేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చిన చంద్రబాబు ప్రభుత్వం 2024లో అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మర్చిపోవడం బాధాకరమని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో దళారులు రంగ ప్రవేశం చేసి తక్కువ రేటుకు భూముల కొనుగోలు చేసి లబ్ధి పొందాలని చూశారని, కూటమి ప్రభుత్వంపై గంపెడాశలు పెట్టుకొని భూ బాధితులంతా కూటమికి ఓటు వేశారని అలాంటి వారిని విస్మరించటం తగదన్నారు . రెండేళ్లలో కనీసం సమస్య పరిష్కారానికి కనీస ప్రయత్నం జరగలేదని ఆయన ఆయన వాపోయారు. కూటమి ప్రభుత్వం పై తమకు నమ్మకం ఉందని, సమస్య పరిష్కారానికి అధికారుల మార్గదర్శనం కరువైందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంలో కదలిక వచ్చి భూములపై నిషేధం ఎత్తివేసే వరకు ఆందోళన చేస్తామని, ఒక్క జగ్గయ్యపేట లోనే పదివేల మంది బాధితులు ఉన్నారని చెప్పారు.
సంఘం నేత గద్దె సుధీర్ మాట్లాడుతూ ఈనాం భూములు దేవాదాయ శాఖ పరిధిలోనికి రావని దేవాలయాల్లో సేవలు చేసిన పరిచారకులకు సంస్థానాధీశులు, జమీందారులు, రాజులు బహుమతిగా ఇచ్చినవేనేనని చెప్పాడు. అధికారులు ఇవి దేవాలయ భూములుగా ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. సిహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ 50 ఏళ్ల పాటు పట్టాలుగా చలామణి భూములు నేడు పనికిరావు అని చెప్పటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎన్నో వేల కుటుంబాలు ఆ భూములను నమ్ముకొని, ఆధారం చేసుకుని జీవిస్తున్నాయని, పదేళ్లుగా వాళ్ళ అవస్థలను ప్రభుత్వాలు గుర్తించకపోవడం, ఈరోజు న రోడ్డున పడటానికి కారణమని చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో వేమూరులో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు స్వయంగా ఈనాం సమస్యను పరిష్కరిస్తామని చెప్పారని, కోరుకొండ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారా లోకేష్ హామీ ఇచ్చిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. మాజీ ఏఎంసి చైర్మన్ గింజుపల్లి రమేష్ మాట్లాడుతూ భూ బాధితుల సమస్య పరిష్కారానికి అవసరమైతే ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని, దశలవారీగా ఆందోళన రాష్ట్రవ్యాప్తం చేస్తామని చెప్పారు.రాష్ట్ర ఇనాం భూబాధితుల సంఘం ప్రతినిధులు కళ్యాణం మురళి, అచ్యుతరామయ్య లు మాట్లాడుతూ రాజధాని అమరావతి పరిధిలో ఇనాం భూములను రాత్రికి రాత్రి నిషేధం ఎత్తివేసి, భూముల యజమానులకు ప్లాట్లు కేటాయించిన ప్రభుత్వం, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు.

# చంద్రబాబుతోనే సీమ సస్య శ్యామలం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- 2 ఏళ్లలో రాయలసీమకు హంద్రీ-నీవా ద్వారా 50 టీఎంసీలు తరలించాం
- 19 నియోజక వర్గాల్లో 420కు పైగా చెరువులు నింపాం
- గతంలో పులివెందులకు సాగునీరిచ్చిన చంద్రబాబు
- త్వరలో 24 గంటలూ తాగునీరు కూడా ఇవ్వబోతున్నదీ ఆయనే...
- సీమను అభివృద్ధి చేస్తున్నది చంద్రబాబే అని ఒప్పుకున్న వైసీపీ నాయకుడు విశ్వేశ్వరరెడ్డి
- 5 ఏళ్లలో రాయలసీమకు జగన్ చేసింది శూన్యం
- సీమ ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు
- సీమ సాగునీటి ప్రాజెక్టులపై బహిరంగ చర్చ రెడీ...: మంత్రి సవిత



**అనంత పురం బ్యూరో ఆగస్టు 27 మన ప్రజా వాణి** రాయలసీమను సీఎం చంద్రబాబునాయుడు సస్యశ్యామలం చేస్తున్నారని, ఆయన హయాంలోనే సీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి భారీ ఎత్తున నిధులు కేటాయించారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రెండేళ్లలో హంద్రీ-నీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) ప్రాజెక్టు ద్వారా రాయలసీమ కు 50 టీఎంసీల కృష్ణా జలాలను తరలించామన్నారు. వైసీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టులకు రూ.2,011 కోట్లే ఖర్చు చేశారని, 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రూ.12,500 వెచ్చించిందని గుర్తుచేశారు. రాయలసీమ ప్రాజెక్టుల గురించి వైసీపీ నాయకులకు మాట్లాడే అర్హత లేదన్నారు. ఆనాడే జగన్ ను వైసీపీ నేతలు ఎందుకు నిలదీయలేదని మంత్రి సవిత ప్రశ్నించారు.శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ క్యాంపు కార్యాలయం లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ప్రాధాన్యమిచ్చారన్నారు. అన్న ఎన్టీఆర్ తెలుగు గంట, హంద్రీ-నీవా, పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ వంటి ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు రాయలసీమను సస్య శ్యామలం చేయడానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారన్నారు. 2014-19 మధ్య రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12,500 కోట్లు వెచ్చించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో రూ.6,600 వేల కోట్లకుపైగా ఖర్చు చేశారన్నారు. ఈ రెండేళ్ల కాలంలో హంద్రీ - నీవా ద్వారా రాయలసీమకు 52 టీఎంసీల నీటిని తీసుకొచ్చామన్నారు. 19 నియోజక వర్గాల్లో ఉన్న 420 చెరువులను నీటితో నింపామన్నారు. తుంగభద్ర (టీబీ) డ్యామ్ ఆధునీకీకరణ, క్రస్ట్ గేట్ల మార్పిడికి రూ.35 కోట్లు వెచ్చించామన్నారు. రూ.750 కోట్ల వ్యయంతో హంద్రీ-నీవా మడకశిర బ్రాంచ్ కెనాల్ వెడల్పు పనులకు ఎమ్మెల్యే బాలకృష్ణ చేతుల మీదుగా శ్రీకారం చుట్టామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు ఎంతో మేలు జరుగుతుందని మంత్రి సవిత తెలిపారు.పులివెందులకు సాగు,తాగునీరిస్తున్న చంద్రబాబులికూటమి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులకు పాల్పడకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకూ సాగు, తాగునీరందించడానికి తీవ్రంగా కృషి చేస్తోందని మంత్రి సవిత తెలిపారు. ముఖ్యంగా పులివెందుల నియోజక వర్గానికి 2014-19 మధ్య సీఎం చంద్రబాబునాయుడు సాగునీరందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, పులివెందులకు తాగు నీరందించడానికి రూ.480 కోట్ల జలజీవన్ మిషన్ నిధులతో మెగా వాటర్ గ్రిడ్ నిర్మాణం చేపట్టామన్నారు. వచ్చే నెలలో ఈ నిర్మాణం పూర్తి కానుందన్నారు. ఈ వాటర్ గ్రిడ్ నిర్మాణంతో 24 గంటలూ పులివెందులకు తాగునీరు అందుతుందని తెలిపారు. పులివెందులకు సాగు, తాగు నీరు అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత వెల్లడించారు.

జగన్ ను ఎందుకు నిలదీయలేదు..?

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. తన స్వార్థ రాజకీయాల గురించి తప్ప, సీమ అభివృద్ధి గురించి జగన్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం 2014-19 మధ్య రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12,500 కోట్లు వెచ్చించారన్నారు. తరవాత అధికారంలోకి వచ్చిన అయిదేళ్లలో రాయలసీమ ప్రాజెక్టులకు కేవలం రూ.2,011 కోట్లే ఖర్చు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో రూ.6,600 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించామన్నారు. ఇదే విషయం వైసీపీ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి సైతం ఆ పార్టీ నాయకులకు వెల్లడించారన్నారు. రాయలసీమ అభివృద్ధి గురించి జగన్ ఏనాడూ దృష్టి సారించలేదని ఆయన అన్నారన్నారు. రాయలసీమ పట్ల చూపుతున్న నిర్లక్ష్యం గురించి ఆనాడు జగన్ ను ఎందుకు నిలదీయలేదని వైసీపీ నాయకులను మంత్రి సవిత ప్రశ్నించారు.
బహిరంగ చర్చ రెడీ...ఎల్ నినో సహా వైసీపీ లేవనెత్తిన సమస్యలపైనా అసెంబ్లీలో చర్చకు రావాలని జగన్ ను ఆహ్వానించినా ముఖం చాటేశారని మంత్రి సవిత మండిపడ్డారు. కావాల్సినంత సమయం మైక్ ఇస్తామని, వైసీపీ హయాంలో లాగా అగౌరపరచమని చెప్పినా అసెంబ్లీకి జగన్ రాలేదన్నారు. ఇప్పుడు ఎక్కడో కూర్చొని అబద్ధాలు మాట్లాడడం జగన్ కే చెల్లిందన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులను స్పష్టం చేస్తున్నానని, రాయలసీమ ప్రాజెక్టులపై బహిరంగ చర్చకైనా సిద్ధంగా ఉన్నామని మంత్రి సవిత సవాల్ చేశారు.

# శ్రీశైలం దేవస్థానంలోని నిత్యకళారాధన - తోలుబొమ్మలాట



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఆగస్టు 27 (ప్రజావాణి )**దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (27.08.2026) శ్రీ వై.వి. నరసింహారావు, పోరుమామిళ్ళ, కడప జిల్లా వారిచే రామాయణం - సుందరకాండ పై తోలుబొమ్మలాట కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ తోలుబొమ్మలాట కార్యక్రమం నిర్వహించబడుతోంది.ఈ కార్యక్రమములో కథకులుగా వై.వి. నరసింహారావు వ్యవహరించగా, గాత్ర సహకారాన్ని కొండమ్మ, నాగేశ్వరరావు, రమణమ్మ, శ్రీనివాసరావు తదితరులు అందిస్తున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# పౌర్ణమి సందర్భంగా గిరిప్రదక్షిణ

**నంద్యాల జిల్లా శ్రీశైలం ఆగస్టు 27( ప్రజావాణిన్యూస్ )** పౌర్ణమి సందర్భంగా దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నది. ఈ రోజు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభవుతుంది.లయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంటుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంటుంది. రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది. శ్రీశైలక్షేత్రములోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరుగుతోంది. గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించబడుతోంది.



# రైతుల భూ సమస్యలపై ప్రత్యేక గ్రామ సభ

- 22 ఏ భూముల సమస్యలకు 40 రోజుల్లో శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- కృష్ణాపురం పంచాయతీలో 22 ఏ,చుక్కల భూముల పరిష్కారానికి శ్రీకారం చుట్టిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- రైతుల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఆర్డీఓ సువర్ణ





**అనంత పురం ఆగస్టు 27 మన ప్రజా వాణి** రైతుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక గ్రామ సభకు శ్రీకారం చుట్టారు. బుక్కపట్నం మండలం కృష్ణాపురం పంచాయతీలో గురువారం నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలో రైతుల నుంచి భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కృష్ణాపురం పంచాయతీలో 4వేల ఎకరాలకు పైగా భూవిస్తీర్ణం ఉందని ఇందులో 1157 ఎకరాలు 22 ఏ కింద, 1000 ఎకరాలు చుక్కల భూముల కింద ఉన్నాయని ఆ గ్రామస్తులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు . ఆ మేరకు గురువారం కృష్ణాపురం గ్రామంలో భూ సమస్యలపై మండల తహసీల్దార్ బాలాంజనేయు లు అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేసి రైతుల నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆర్డీవో సువర్ణ లు పలువురు రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇదే సమస్యతో బాధపడుతున్న కృష్ణాపురానికి చెందిన వెంకటరమణకు సంబంధించిన 22 ఏ భూమి సమస్య 15 ఏళ్లుగా పరిష్కారం కాకపోవడంతో, అధికారులతో మాట్లాడి గ్రామ సభలోని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపించారు. దీంతో వెంకటరమణ ఎమ్మెల్యేకు ,మాజీ మంత్రి కి ,రెవిన్యూ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కృష్ణాపురం పంచాయతీ పరిధిలో సుమారు 1,157 ఎకరాల 22 ఏ భూములకు 40 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.నియోజకవర్గంలో 22 ఏ చుక్కల భూముల సమస్యతో ఇబ్బందులు పడుతున్న రైతులందరికీ శాశ్వత విముక్తి కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు లేకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి,దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

రైతులకు నీరు.. నిరుద్యోగులకు ఉపాధి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీల్లో రైతులకు సాగునీరు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం ముఖ్యమైనవని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 193 చెరువులు, రెండు రిజర్వాయర్లను నీటితో నింపడం తన ప్రధాన లక్ష్యమన్నారు.టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే నాలుగు సార్లు మారాల రిజర్వాయర్‌కు కృష్ణా జలాలు తీసుకువచ్చామని, కృష్ణాపురం పంచాయతీలోని ఎగువ, దిగువ చెరువులకు కూడా నీరు అందించేలా కృషి చేస్తామని తెలిపారు.పుట్టపర్తికి భారీ పరిశ్రమలు.. వేలాది ఉద్యోగాలు.సీఎం చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో పుట్టపర్తి నియోజకవర్గానికి భారీ పరిశ్రమలు, పెట్టుబడులు వస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. సుమారు రూ.లక్ష కోట్లకు పైగా పెట్టుబడులతో 680 ఎకరాల్లో 5వ తరం ఫైటర్ జెట్ పరిశ్రమ ఏర్పాటు కావడం నియోజకవర్గానికి గొప్ప వరమన్నారు.అలాగే ఆమడగూరు మండలంలో సుమారు రూ.51,300 కోట్లతో దేశంలోనే అతిపెద్ద రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు కానుండటంతో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు.రైతులు తమ భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, అర్హత ఉన్న ప్రతి సమస్యను నిబంధనల మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తహసీల్దార్ బాల ఆంజనేయులు విఆర్ఓ పెద్దన్న , స్థానిక ప్రజాప్రతినిధులు సొసైటీ అధ్యక్షులు అప్ప స్వామి నాయుడు ,టీడీపీ నాయకులు మండల కన్వీనర్ మల్లి రెడ్డి, గంగాధర్, రామ్మోహన్ ,కృష్ణాపురం పంచాయతీ రైతులు ,కూటమి నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశంతో రాణించాలి

- సెంచూరియన్ యూనివర్సిటీతో కొలువులు
- నియామక పత్రాలు అందజేత
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు



**విజయనగరం, ఆగస్టు 27,**
ఉద్యోగ అవకాశం వచ్చిన యువకులు రాణించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో గజపతినగరం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన జాబ్ మేళా ఇంటర్వ్యూలలో ఎంపికైన విద్యార్థులకు గురువారం మంత్రి క్యాంప్ కార్యాలయం నందు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ఉద్యోగం పొందటం కష్టంగా ఉందని, తొలి ప్రయత్నం లోనే ఉద్యోగం సాధించడం మీ అదృష్టం తో పాటు, మీ ప్రతిభకు తార్కాణమన్నారు. నేటి చిన్న ఉద్యోగమే భవిష్యత్తులో అనుభవం నేర్పుతుందన్నారు. పెద్ద ఉద్యోగానికి ఈ చిన్న ఉద్యోగ అనుభవం పనిచేస్తుందని, ఎక్స్పిరియన్స్ ఉంటేనే అర్హత సాధిస్తారనే విషయాన్ని యువత తెలుసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, యువ నాయకుడు లోకేష్ గారు నిరుద్యోగ సమస్య పరిష్కరించడం కోసం పరిశ్రమలు స్థాపన చేయటం జరుగుతుందన్నారు. సెంచూరియన్ యూనివర్సిటీ వారు నియోజకవర్గ నిరుద్యోగ యువతకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. 27 మందికి నియామక పత్రాలు అందజేశారు. వీరికి జీతంతో పాటు వసతి సౌకర్యం కూడా సెంచూరియన్ యూనివర్సిటీ వారు అందించటం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సెంచూరియన్ యూనివర్సిటీ , నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు

# కేంద్ర ఆదేశాలు పేరుతో పలాస లోని గ్యాస్ వినియోగదారుల్లో ఆందోళనలు ?

- పలాస గ్యాస్ ఏజెన్సీ లో ఉన్న వినియోగ దారులకు ఈ కెవైసి పేరుతో భయానానికి గురి చేస్తున్నారూ..
- పలాస గ్యాస్ ఏజెన్సీల పరిదిలో ఈకే వైసి చేసేది ఎవరు.?
- ఈ కి వీసీ పేరుతో వినియోగదారుల్లో అనవసర గందర గోళమమా ?
- రెవిన్యూ అధికారులకు గ్యాస్ ఈకే వై సి కు సంబంధము లేదా?







**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రభుత్వము గ్యాస్ వినియోగదారులు కు సంబంధించిన ఇ కె వైసి చేయించుకోవాలన్న ఆదేశాలు పేరుతో ఇక్కడ గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులకు తీవ్ర అవస్తలకు గురిచేస్తున్నారు. అసలు ఇకేవైసీ కోసము వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు
ఇంట్లో వంట గ్యాస్ సిలిండర్ వాడేవారికి కేంద్ర ప్రభుత్వం అలర్ట్ జారీ చేసింది. వెంటనే ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించింది. లేనిపక్షంలో గ్యాస్ సిలిండర్‌కు ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీలు నిలిచిపోతాయని స్పష్టం చేసింది. మీకు రావాల్సిన గ్యాస్ సిలిండర్ సబ్సిడీ డబ్బులు ఆగిపోతాయని, అంతేకాకుండా భవిష్యత్తులో గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోలేరని హెచ్చరించింది. అందుకే వీలైనంత త్వరగా లబ్దిదారులు తమకు గ్యాస్ పంపిణీ చేస్తున్న ఏజెన్సీలను సంప్రదించి ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించింది. దీని వల్ల గ్యాస్ సబ్సిడీ పొందటంలో ఎలాంటి అంతరాయం ఉండదని తెలిపింది.
నకిలీ సబ్సిడీలను తొలగించి అర్హులైన వారు మాత్రమే లబ్ది పొందేలా ఈ కేవైసీ ప్రక్రియను దేశవ్యాప్తంగా కేంద్ర పెట్రోలియం శాఖ ప్రవేశపెట్టింది. కొంతమంది ఒకే పేరుపై వేర్వేరు చోట్ల గ్యాస్ సబ్సిడీ పొందుతున్నారు. అలాగే ఒకే ఇంట్లో ఒకరి కంటే ఎక్కువమంది రాయితీ పొందుతున్నారు. దీంతో ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా కేవైసీ చేయించుకోవాలనే నిబంధన విధించింది. కేవైసీ చేయించుకున్నవారికి మాత్రమే ప్రభుత్వాలు అందించే సబ్సిడీ డబ్బులు అకౌంట్లో జమ అవుతాయి. లేకపోతే నిధులు ఆగిపోతాయని తెలిపింది. ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందేవారు మాత్రమే కాకుండా సాధారణ వినియోగదారులు కూడా ఖచ్చితంగా కేవైసీ చేయించుకోవాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకం కింద బీపీఎల్ కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ అందిస్తోంది. అలాగే సబ్సిడీపై వీరికి గ్యాస్ సిలిండర్ ఇస్తుంది. కేవైసీ చేయించుకోకపోతే సబ్సిడీ నిధులు ఆగిపోయే అవకాశముంది.
పలాస గ్యాస్ ఏజెన్సీల పరిదిలో ఈకే వై సి చేయించుకొని వారి వివరాలు మీవద్ద ఉన్నాయా ?.
పలాస గ్యాస్ ఏజెన్సీల పరిదిలో ఈకే వైసి చేయించుకోనీ వినియోగ దారులు వివరాలు లేకుండా ప్రచారము తప్పుడు ప్రచారమా?
పలాస లోని హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి శ్రీనివాస్ వద్ద ప్రస్తావించగా మీ ఏజెన్సీ పరిధిలో ఈ కె వైసిలో ఎందరు వినియోగ దారులు చేయించు కొన్నారు అన్న ప్రశ్న కు దాట వేసారు.
తమకు ఈ కె వైసి కు సంబంధించిన వివరాలు తెలియవని భారత్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి పెంట రమేష్ చెప్పారు.
వినియోగదారులు కు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్యాస్ సరఫరా చేస్తున్నామని భారత్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి రమేశ్ తెలిపారు.
ఏది ఏమైనా ఈ కె వైసి పేరుతో నకిలీ గ్యాస్ లబ్ది దారులకు మేలు చేయాలని చేస్తున్నారని పలువురు ఆరోపణలున్నాయి వ్యక్తం చేస్తున్నారు..

## విశాఖ ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్‌పో -- 2026

### - మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు ఆహ్వానం



**అమరావతి, ఆగస్టు 27 :** విశాఖపట్నంలో సెప్టెంబర్ 11వ తేదీన జరిగే "ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్‌పో -- 2026" ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధులు ఆహ్వానించారు. గురువారం ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు గారు, ప్రతినిధి లక్ష్మీనారాయణ గారు మంత్రిని సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలసి అధికారికంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులు ఎక్స్‌పో వివరాలను మంత్రికి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ, పోర్ట్-ఆధారిత అభివృద్ధి, ఫిన్‌టెక్ మరియు అంతర్జాతీయ పెట్టుబడులకు ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మూడు రోజుల పాటు ఈ బిజినెస్ ఎక్స్‌పోను నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ ప్రదర్శనలో గ్రీన్ ఎనర్జీ, ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, హెల్త్‌కేర్ వంటి కీలక రంగాలకు చెందిన 500కి పైగా ఎంఎస్‌ఎంఈలు, 60కి పైగా స్టార్టప్‌లు, 180కి పైగా ఎగ్జిబిటర్లు తమ ఉత్పత్తులు, సేవలను ప్రదర్శిస్తారని... మూడు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్‌పోకు దాదాపు 40,000 మందికి పైగా సందర్శకులు హాజరవుతారని అంచనా వేస్తున్నట్టు ఛాంబర్స్ తెలిపారు.

# జువినైల్ జస్టిస్ యాక్ట్(2015) పై సమీక్షా








**ఎన్టీఆర్ జిల్లా -- విజయవాడతేదీ: 27-08-2026**
రాష్ట్ర మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీమతి ఏ సూర్య కుమారి జువినైల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అమలు చేస్తున్న జువినైల్ జస్టిస్ యాక్ట్ పై సమీక్షా నిర్వహించారు. ఈ యాక్ట్ ఏర్పాటై 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్బంగా సెప్టెంబర్ 5న నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి జువినైల్ జస్టిస్ కమిటీ మీటింగ్ కు ఈరోజు విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగాలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, జువినైల్ జస్టిస్ బోర్డు మరియు వివిధ శాఖలతో సమీక్షా నిర్వహించడం జరిగింది.ఈ 10 సంవత్సరాలలో యాక్ట్ అమలు చేస్తున్నా కార్యక్రమాలు శాఖలావారీగా వివరించారు. అదేవిధంగా సమర్ధవంతంగా అమలుచేయుటకు అన్ని శాఖలనుండి సూచనలు మరియు సలహాలు తీసుకున్నారు.అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ యమ్ వేణుగోపాల్ రెడ్డి, జువినైల్ వెల్ఫేర్ డైరెక్టర్ శ్రీమతి వసంత బాల, మిషన్ వాత్సల్య జాయింట్ డైరెక్టర్ శ్రీమతి శిరీష, ఏసీపీ దైవ ప్రసాద్,యూనిసెఫ్ ప్రతినిధులు, డీపీఓలు, డీసీపీవో లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ లు, మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈ అదనపు సమాచారం యాడ్ చెయ్యగలరు.

**మార్కాపురం జిల్లా:** నోటీసుల విచారణలో వెనుకబడియున్న శ్రీ సత్యసాయి, తిరుపతి, విశాఖపట్నం, బాపట్ల, మార్కాపురం జిల్లాలతో పాటు విశాఖపట్నం వెస్ట్, పెందుర్తి, నెల్లూరు సిటీ, కదిరి, హిందూపూర్, ఉదయగిరి, పెనుకొండ, ఎర్రగొండపాలెం, తిరుపతి, సర్వేపల్లి తదితర నియోజకవర్గాలు సెప్టెంబర్ 5న జరిగే ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష నాటికి సరైన కార్యాచరణతో ప్రగతిపై దృష్టిసారించాలని సూచించారు.

## జగ్గయ్యపేటలో ఈ నెల 28న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం

**జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి**
**.: జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**



**విజయవాడ: ఆగస్టు 27,2026:**
"ఒక నెల – ఒక నియోజకవర్గశీ – నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని ఆగస్టు 28వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.జగ్గయ్యపేట ఎస్.వి.ఎస్ కళ్యాణ మండపంలో ఉదయం 10.00 గంటల నుంచి ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని ప్రజల నుంచి అధికారులు అర్జీలను స్వీకరించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నారని కలెక్టర్ తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజలు ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ కోరారు.

శుక్రవారం ,
ఆగస్టు 28, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# కొత్త గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌గా డ్రీమ్11




డ్రీమ్11 కొత్త దారిలోకి అడుగుపెట్టింది. రియల్ మనీ గేమింగ్, నగదు బహుమతులతో కూడిన ఫాంటసీ స్పోర్ట్స్ కాంటెస్టులను ఆపేసిన ఏడాది తర్వాత, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను కలిపే ప్లాట్‌ఫామ్‌గా మారిందని పీటీఐ వెల్లడించింది. ఇకపై డ్రీమ్11లో ప్రైజ్ మనీ ఉండదు. స్పోర్ట్స్ కంటెంట్, లైవ్ స్ట్రీమింగ్, స్కోర్లు, స్టాట్స్, కమ్యూనిటీ ఫీచర్లు, స్పోర్ట్స్ అనుభవాలు, సోషల్ కాంటెస్టులపై సంస్థ దృష్టి పెట్టనుంది. గురువారం డ్రీమ్11 ఈ మార్పును ప్రకటించింది. ఇంతకాలం ఫాంటసీ స్పోర్ట్స్‌పై ప్రధానంగా దృష్టి పెట్టిన ప్లాట్‌ఫామ్, ఇప్పుడు గ్లోబల్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌గా మారింది.కొత్త ప్లాట్‌ఫామ్‌లో ఏఐకి ప్రధాన పాత్ర ఉండనుంది. యూజర్లు ఇష్టపడే స్పోర్ట్స్, లీగ్‌లు, టీమ్‌లు, ప్లేయర్ల ఆధారంగా వారికి నచ్చే కంటెంట్, అనుభవాలను వ్యక్తిగతంగా అందించనుంది. ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను ఒక కమ్యూనిటీగా కలపడం ద్వారా 'మేక్ స్పోర్ట్స్ బెటర్' అనే తమ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని డ్రీమ్11 చెబుతోంది. కొత్త డ్రీమ్11లో ఒక్క క్రికెట్‌కే పరిమితం కాకుండా పలు రకాల స్పోర్ట్స్ అందుబాటులో ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను దృష్టిలో పెట్టుకుని ప్లాట్‌ఫామ్‌ను రూపొందిస్తున్నారు. యూజర్లు లైవ్ మ్యాచ్‌లు చూడొచ్చు. గత వారాంతంలో జరిగిన రేస్‌ను ఫాలో అవ్వొచ్చు. స్టాటిస్టిక్స్, కామెంటరీ చూడొచ్చు. స్పోర్ట్స్‌కు సంబంధించిన ప్రత్యేక అనుభవాలను బుక్ చేసుకోవచ్చు. స్నేహితులు, ఇతర స్పోర్ట్స్ అభిమానులతో కలిసి సోషల్ కాంటెస్టుల్లో పాల్గొనొచ్చు.డ్రీమ్11 సీఈఓ వైభవ్ కోకల్ మాట్లాడుతూ, తమ 30 కోట్ల మంది యూజర్లతో పనిచేసిన అనుభవం ద్వారా స్పోర్ట్స్ అభిమానులు కేవలం ఆటను మాత్రమే కోరుకోవడం లేదని చెప్పారు. వాళ్లు ఒక కమ్యూనిటీలో భాగంగా ఉండాలని కూడా కోరుకుంటున్నారని తెలిపారు. "దేశంలోని అత్యుత్తమ టెక్ టాలెంట్ మద్దతుతో, ఇండియాలో తయారై ప్రపంచం కోసం రూపొందించిన ఏఐ-ఫస్ట్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌ను ఇప్పుడు నిర్మిస్తున్నాం" అని ఆయన చెప్పారు. గత ఏడాది ఆగస్టులో పార్లమెంట్ 'ప్రొమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025'ను ఆమోదించిన తర్వాత డ్రీమ్11 తన రియల్ మనీ గేమింగ్ కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ తర్వాత ప్లాట్‌ఫామ్‌లో డబ్బులు చెల్లించి ఆడే కాంటెస్టులన్నింటినీ ఆపేసింది. కొత్త చట్టానికి అనుగుణంగా ఉచితంగా ఆడే సోషల్ గేమింగ్ మోడల్‌కు మారింది. మొత్తంగా చూస్తే, డ్రీమ్11 ఇకపై డబ్బులు గెలుచుకునే ఫాంటసీ స్పోర్ట్స్ యాప్‌గా కాకుండా, లైవ్ స్పోర్ట్స్, కంటెంట్, స్టాట్స్, కమ్యూనిటీ, సోషల్ కాంటెస్టులు, స్పోర్ట్స్ అనుభవాలను ఒకే చోట అందించే గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌గా తన కొత్త ప్రయాణాన్ని కొనసాగించనుంది.

# ఐసీసీపై మండిపడ్డ స్టీవ్ వా

వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. ఐసీసీ తీసుకున్న ఈ ఫార్మాట్ మార్పు నిర్ణయంపై ఇప్పటికే అసోసియేట్ దేశాలైన స్కాట్లాండ్, నెదర్లాండ్స్ క్రికెట్ బోర్డులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆగస్టులో ఈ రెండు బోర్డులు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఐసీసీ నిర్ణయం అసోసియేట్ దేశాల క్రికెట్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని, ఇటీవల కాలంలో ఆటను



విస్తరించడానికి సాధించిన పురోగతిని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశాయి. "టోర్నమెంట్ ప్రారంభానికి 18 నెలల కంటే తక్కువ సమయం ఉన్న తరుణంలో, పురుషుల 50 ఓవర్ల ప్రపంచకప్ క్వాలిఫికేషన్ ప్రక్రియ, టోర్నమెంట్ ఫార్మాట్‌లో ఐసీసీ భారీ మార్పులు చేయడం తీవ్ర నిరాశ కలిగించింది. క్రికెట్ తన పరిధిని విస్తరించుకోవాలని, కొత్త ప్రేక్షకులను ఆకర్షించాలని చూస్తున్న తరుణంలో.. ఎదుగుతున్న చిన్న దేశాలకు అవకాశాలు తగ్గించడం అంతర్జాతీయ క్రీడా ప్రపంచానికి చాలా తప్పుడు సంకేతాన్ని పంపుతుంది" అని ఆ ప్రకటనలో పేర్కొన్నాయి.

# రెండో టెస్ట్‌లో టీమిండియాకు
# అనూహ్య ఫలితం

**శ్రీలంక ఆటగాడు సోనాల్ దినుషా అజేయ శతకం**

**శ్రీలంకతో డ్రాగా ముగిసిన రెండో టెస్ట్**

**టెస్ట్‌ల సిరీస్‌ను భారత్ 1-0తో కైవసం**




శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియాకు అనూహ్య ఫలితం ఎదురైంది. విజయం ఖాయమనుకున్న మ్యాచ్ డ్రాగా ముగిసింది. సోనాల్ దినుషా(264 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 133 నాటౌట్) అజేయ శతకంతో టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసాడు. మరోవైపు ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో సోనాల్ దినుషా, టెయిలెండర్ల అద్వితీయమైన బ్యాటింగ్ ప్రదర్శనతో శ్రీలంక డ్రాతో గట్టెక్కింది. దాంతో ఈ రెండు టెస్ట్‌ల సిరీస్‌ను భారత్ 1-0తో కైవసం చేసుకుంది. 229/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌ను 154 ఓవర్లలో 429/9 స్కోర్ వద్ద డ్రా చేసింది. రెండో ఇన్నింగ్స్ ఆడేందుకు తగిన ఓవర్లు లేకపోవడంతో.. శుభ్‌మన్ గిల్ షేక్ హ్యాండ్ ఇచ్చి డ్రాకు అంగీకరించాడు. సోనాల్ దినుషా అజేయ శతకంతో పాటు పసింధు సూర్యబండార(173 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 92), కామిందు మెండీస్(92 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 55), కేశర నువాంత(150 బంతుల్లో 4 ఫోర్లతో 46) విలువైన పరుగులు చేశారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్(3/121), రవీంద్ర జడేజా(3/94) మూడేసి వికెట్లు తీయగా.. ప్రసిధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్, సారాన్ష్ జైన్ తలో వికెట్ తీసారు. తొలి సెషన్‌లోనే ఫలితం తేలుతుందని భారత్ భావించగా.. సోనాల్ దినుషా, కేశర నువాంత అడ్డుగోడగా నిలిచారు. భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు.

32 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిన ఈ ఇద్దరూ.. తొలి సెషన్‌లో 100 పరుగులు జోడించారు. దాంతో శ్రీలంక 329/6 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో కేశర నువాంత ఔటవ్వడంతో ఏడో వికెట్‌కు నమోదైన 112 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే ప్రభాత్ జయసూర్య కూడా ఔటవ్వడంతో భారత శిభిరంలో ఆశలు చిగురించాయి. కానీ లాహిరు కుమారతో కలిసి సోనాల్ దినుషా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. జిడ్డుగా ఆడిన ఈ జోడీ.. భారత బౌలర్ల సహనాన్ని దెబ్బతీసింది. 383/8 స్కోర్‌తో శ్రీలంక టీ బ్రేక్‌కు వెళ్లింది.ఆఖరి సెషన్‌లోనూ ఇదే ప్రదర్శనను కొనసాగించిన శ్రీలంక 400 పరుగుల మార్క్‌ను అందుకుంది. 196 బంతుల్లో దినూషా సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 90 బంతులాడిన లాహిరు కుమారను జడేజా ఔట్ చేసినా ఫలితం లేకపోయింది. అసితా ఫెర్నాండో(0 నాటౌట్) కలిసి దినుషా మరో 10 ఓవర్లు ఆడగా.. శ్రీలంక డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ వెంటనే షేక్ హ్యాండ్ ఇచ్చి డ్రాకు అంగీకరించాడు. వర్షం అంతరాయం, పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడం, భారత ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం లోపించడం.. గిల్ సేన విజయాన్ని అడ్డుకున్నాయి.




# రవీంద్ర జడేజా చెత్త రికార్డ్..

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చెత్త రికార్డ్ నమోదు చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో అతి తక్కువ కాలంలో అత్యధిక నోబాల్స్ వేసిన ఆటగాడిగా అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. 2021 నుంచి టెస్ట్‌ల్లో జడేజా 88 నోబాల్స్ వేసాడు. శ్రీలంకతో రెండో టెస్ట్‌లో జడేజా మొత్తం నాలుగు నోబాల్స్ వేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో మూడు నోబాల్స్ వేసిన జడేజా.. రెండో ఇన్నింగ్స్‌లో ఒకటి వేసాడు. తొలి టెస్ట్‌లోనూ జడేజా నాలుగునో బాల్స్ వేసాడు. ఇన్నింగ్స్‌కు రెండు చొప్పున నోబాల్స్ సంధించాడు. ఇందులో ఒకటి ధనంజయ డి సిల్వాకు లైఫ్‌లైన్‌గా మారింది. దాంతో టెస్టు క్రికెట్‌లో ఒక స్పిన్నర్ అత్యధిక నో బాల్స్ వేసిన చెత్త రికార్డును జడేజా మూటగట్టుకున్నాడు. జడేజా తర్వాత రెండో స్థానంలో పాకిస్థాన్ స్పిన్నర్ నోమన్ అలీ ఉన్నాడు.రెండో టెస్ట్‌లో జడేజాతో సహా భారత బౌలర్లంతా 10 నోబాల్స్ వేసారు. అఫ్గానిస్థాన్(14) తర్వాత అత్యధిక నోబాల్స్ వేసిన జట్టుగా భారత జట్టు అప్రతిష్టను మూటగట్టుకుంది.ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలుపు ముంగిట నిలిచింది. 213 పరుగుల భారీ లోటుతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 72.4 ఓవర్లలో 6 వికెట్లకు 229 పరుగులు చేసింది. క్రీజులో కేశర నువాంత(3 బ్యాటింగ్), సోనాల్ దినుషా(7 బ్యాటింగ్) ఉన్నారు.తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్ దినుషాను ఔట్ చేస్తే భారత విజయం లాంఛనం కానుంది. ప్రస్తుతం శ్రీలంక 16 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆఖరి రోజైన గురువారం శ్రీలంకను వీలైనంత త్వరగా ఆలౌట్ చేస్తే భారత్ విజయం సులువు అవుతుంది.

# అఫ్గాన్‌తో టి20 సిరీస్‌కు
# అభిషేక్ శర్మపై వేటు?

భారత పురుషుల క్రికెట్ జట్టు సెప్టెంబర్ 2026లో అఫ్గానిస్తాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్ కోసం అఫ్గానిస్తాన్ క్రికెట్ బోర్డు 15 మంది సభ్యులతో కూడిన తమ బలమైన జట్టును అధికారికంగా ప్రకటించింది. ఇందులో స్టార్ ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ దాదాపు రెండేళ్ల విరామం తర్వాత తిరిగి జట్టులోకి రావడం విశేషం. నవీన్ చివరిసారిగా డిసెంబర్ 2024లో అఫ్గానిస్తాన్ తరపున అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. కాగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి వచ్చే నెలలో జరగనున్న ఈ సిరీస్ కోసం భారత జట్టును త్వరలోనే ప్రకటించనుంది. ఈ మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఢిల్లీలోని ప్రసిద్ధ అరుణ్ జైట్లీ స్టేడియంలో సెప్టెంబర్ 13, 15 మరియు 17 తేదీల్లో జరగనుంది. అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ప్రమాదకరమైన జట్లను సైతం ఓడించే సత్తా ఉన్న అఫ్గానిస్తాన్‌ను టీమిండియా ఏమాత్రం తేలికగా తీసుకునే పరిస్థితి లేదు. మరోవైపు, ఈ సిరీస్ భారత ఆటగాళ్లకు రాబోయే ఏషియన్ గేమ్స్ 2026 సన్నాహకాల కోసం అత్యంత కీలకమైన వేదికగా ఉపయోగపడనుంది.భారత్ గత జూలైలో జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లో హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన మూడు మ్యాచ్‌లను క్లీన్ స్వీప్ చేసింది. అయితే అంతకుముందు ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో ఆడిన టీ20 సిరీస్‌లలో భారత్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేక తీవ్రంగా నిరాశపరిచింది. దీంతో సెలెక్టర్లు అఫ్గానిస్తాన్‌తో పోరు కోసం పటిష్టమైన సమతూకంతో కూడిన జట్టును ఎంపిక చేయాలని భావిస్తున్నారు. గతంలో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని అందుకున్న విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ ఇటీవలి కాలంలో తీవ్ర ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. జింబాబ్వే పర్యటనతో పాటు, ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లోనూ బ్యాట్‌తో రాణించడంలో విఫలమయ్యాడు. దీంతో అఫ్గానిస్తాన్ సిరీస్ నుంచి అతడిని తప్పించినా ఆశ్చర్యపోనక్కర్లేదని తెలుస్తోంది. అభిషేక్ శర్మ స్థానంలో కేరళకు చెందిన స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు గెలుచుకున్న శాంసన్‌ను జింబాబ్వే సిరీస్‌కు ఎంపిక చేయకపోవడంపై అప్పట్లో తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజా సిరీస్‌తో అతను మళ్లీ మెయిన్ స్క్వాడ్‌లోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. భారత్ తరఫున టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన స్టార్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ఈ సిరీస్‌కు పునరాగమనం చేయడం ఖాయం. అయితే సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌ను సెలెక్టర్లు పరిగణనలోకి తీసుకుంటారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. నవంబర్ 2022 తర్వాత భువనేశ్వర్ భారత్ తరఫున మళ్లీ మ్యాచ్ ఆడలేదు. యితే ఐపీఎల్ 2026లో ఆర్సీబీ తరఫున అద్భుత స్వింగ్ బౌలింగ్‌తో మెరిసిన భువీ, ప్రస్తుతం యూపీ టీ20 లీగ్‌లోనూ నిలకడగా వికెట్లు తీస్తూ వార్తల్లో నిలుస్తున్నాడు. దీంతో అతడిని తిరిగి జాతీయ జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. త్వరలోనే బీసీసీఐ పూర్తి జట్టు వివరాలను ప్రకటించే అవకాశం ఉంది.






# టాక్సిక్‌పై మిక్స్‌డ్ టాక్

## భారీ నష్టాలు తప్పవంటూ సోషల్ మీడియా కూత

కేజీఎఫ్ స్టార్ యశ్ హీరోగా, దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' కు రిలీజ్‌కు ముందు భారీ అంచనాలు నెలకొనడంతో అడ్వాన్స్ బుకింగ్స్‌లో అదిరిపోయే స్పందన లభించింది. అయితే సినిమా విడుదలైన తర్వాత మాత్రం ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. ప్రీమియర్ షోల నుంచే సినిమాపై డివైడ్ టాక్ మొదలైంది. అడ్వాన్స్ బుకింగ్స్ కారణంగా తొలి రోజు భారీ ఓపెనింగ్స్ నమోదైనప్పటికీ, దీర్ఘకాలంలో సినిమా బాక్సాఫీస్ వద్ద ఏ మేరకు నిలబడుతుందన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో 'టాక్సిక్' తెలుగు థియేట్రికల్ హక్కులను దక్కించుకున్న ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజుకు భారీ నష్టాలు తప్పవంటూ సోషల్ మీడియాలో ప్రచారం మొదలైంది. 'టాక్సిక్' సినిమాపై ప్రారంభం నుంచే భారీ బజ్ నెలకొంది. యశ్‌కు 'కేజీఎఫ్' సిరీస్ తర్వాత దేశవ్యాప్తంగా వచ్చిన క్రేజ్, సినిమా భారీ స్థాయిలో రూపొందడం, పాన్ ఇండియా రిలీజ్ వంటి అంశాలు బిజినెస్‌పై ప్రభావం చూపాయి. ఈ సినిమాపై ఉన్న నమ్మకంతో దిల్ రాజు తెలుగు హక్కులను దక్కించుకున్నారని ప్రచారం జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లోనూ సినిమాపై చిత్రబృందం చూపించిన విశ్వాసం భారీగా కనిపించింది. మ్యూజిక్ డైరెక్టర్ విశాల్ మిశ్రా ఈ సినిమా రూ. 2,000 కోట్ల వసూళ్ల సామర్థ్యం ఉన్న ప్రాజెక్ట్ అని చెప్పినట్లు దిల్ రాజు ప్రస్తావించడం అప్పట్లో వైరల్ అయింది. ఆ నమ్మకంతోనే తెలుగు రాష్ట్రాల్లో 'టాక్సిక్'ను భారీ ఎత్తున థియేటర్లలో విడుదల చేశారు. కానీ విడుదలైన మొదటి రోజే టాక్ అంచనాలకు భిన్నంగా రావడంతో ఇప్పుడు బాక్సాఫీస్ రన్‌పై చర్చ సాగుతోంది. 'టాక్సిక్'కు డివైడ్ టాక్ రావడంతో కొందరు నెటిజన్లు దిల్ రాజు భారీగా నష్టపోతారంటూ పోస్టులు పెడుతున్నారు. రూ. 100 కోట్ల వరకు నష్టం వస్తుందని కూడా సోషల్ మీడియాలో లెక్కలు వైరల్ అవుతున్నాయి.

# రంగస్థలంను మించి

## మరోమారు సుక్కుతో రామ్‌చరణ్ జోడీ

టాలీవుడ్ నుంచి రాబోతున్న అత్యంత క్రేజీ ప్రాజెక్టుల్లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, స్టార్ దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమా కూడా ఒకటి. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' టాలీవుడ్‌లో ఎంతటి సంచలన విజయాన్ని నమోదు చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఈ హిట్ కాంబినేషన్ మరోసారి జతకట్టబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. రామ్ చరణ్ ఇటీవల 'పెద్ది'తో భారీ విజయాన్ని అందుకోగా, మరోవైపు సుకుమార్ 'పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనాత్మక విజయాన్ని నమోదు చేశారు. తమ తమ కెరీర్‌లో భారీ విజయాల తర్వాత ఈ ఇద్దరూ మరోసారి కలిసి పనిచేయబోతుండటం ఈ ప్రాజెక్ట్‌పై మరింత హైప్‌ను పెంచుతోంది. అంతేకాదు, 'రంగస్థలం' వంటి ఐకానిక్ సినిమాను అందించిన కాంబినేషన్ కావడంతో ఈసారి ఎలాంటి కథతో ప్రేక్షకుల ముందుకు వస్తారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. సుకుమార్ మార్క్ కథనం, రామ్ చరణ్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ మరోసారి కలిస్తే బాక్సాఫీస్ వద్ద మరో భారీ సంచలనం నమోదవుతుందని అభిమానులు ఇప్పటికే అంచనా వేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై నిర్మాత రవి శంకర్ చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ కాంబినేషన్‌పై అభిమానులు ఎంతటి అంచనాలు పెట్టుకున్నా, వాటిని మించే స్థాయిలో సినిమా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేసినట్లు సమాచారం. సినిమా టైటిల్, కథాంశం, ఇతర నటీనటులు, టెక్నికల్ టీమ్‌కు సంబంధించిన వివరాలు ఎప్పుడు బయటకు వస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. అధికారిక ప్రకటన వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్ట్‌పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. తాజా టాక్ ప్రకారం, ఈ భారీ ప్రాజెక్ట్ షూటింగ్ ఈ ఏడాది నవంబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం రామ్ చరణ్, సుకుమార్ ఇద్దరూ తమ తమ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న నేపథ్యంలో, ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్ ఎలా ఉండబోతుందనేది కూడా ఆసక్తికరంగా మారింది.





## రకుల్ నోట శూర్పణఖ కథ.. తెలియని విషయాలు బయటపెట్టిన నటి!

రామాయణంలో శూర్పణఖ అంటే చాలామందికి వెంటనే గుర్తుకొచ్చేది ప్రతినాయకురాలి పాత్రే. కానీ, 'రామాయణ' చిత్రంలో తాను పోషిస్తున్న శూర్పణఖ పాత్రలో అంతకుమించిన కోణాలున్నాయని నటి రకుల్ ప్రీత్ సింగ్ చెప్పింది. ఆ పాత్రలోని అనేక అంశాలు తనను ఈ సినిమా వైపు ఆకర్షించాయని తెలిపింది. రావణుడి సోదరిగా శూర్పణఖ పాత్రలో రకుల్ కనిపించనుంది. లంకలో అత్యంత అందమైన మహిళల్లో ఆమె ఒకరని చెబుతారని రకుల్ గుర్తుచేసుకుంది. ఆమెకు అహంకారం ఉన్నప్పటికీ.. పాత్రలో చాలా కోణాలున్నాయని చెప్పింది. నటిగా అలాంటి పాత్రలను ఆవిష్కరించడం ఆసక్తికరంగా ఉంటుందని తెలిపింది. స్క్రిప్ట్ చదివే వరకు శూర్పణఖ జీవితం గురించి తనకు తెలియని విషయాలు చాలానే ఉన్నాయని రకుల్ చెప్పింది. లక్ష్మణుడు ఆమె ముక్కు కోసిన ఘటనకు ముందు, తర్వాత జరిగిన పరిణామాలను సినిమాలో కొత్త కోణంలో చూపిస్తున్నట్లు వెల్లడించింది. రాముడిని శూర్పణఖ ఎలా కలుస్తుందన్న విషయాల్లోనూ కొత్త అంశాలు తెలుసుకున్నానని తెలిపింది. రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి, యశ్, సన్నీ డియోల్, రవి దూబే కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోంది. 'రామాయణ: పార్ట్-1' 2026 నవంబర్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## నటుడు నారాయణరావు కన్నుమూత



ప్రముఖ నటుడు జీవీ నారాయణ రావు (73) కన్నుమూశారు. ఆయన ఇకలేరనే విషాదకర వార్తను నటి కరాటే కల్యాణి సోషల్‌మీడియా వేదికగా వెల్లడించారు. నారాయణ రావు 100కు పైగా చిత్రాల్లో నటించారు. 1976లో కె.బాలచందర్ దర్శకత్వం వహించిన 'అంతులేని కథ' చిత్రంతో నటుడిగా పరిచయమైన ఆయన.. తొలి సినిమాకే ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు అందుకున్నారు. మద్రాస్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ తీసుకున్న నారాయణరావు.. రజనీకాంత్, చిరంజీవిలకు మంచి మిత్రుడే. 'అంతులేని కథ', 'ముత్యాల పల్లకి', 'అంగడి బొమ్మ', 'చిలకమ్మ చెప్పింది', 'గ్యాంగ్ లీడర్', హిట్లర్ వంటి సినిమాల్లో నటించారు. దేవాంతకుడు, ఇంటికో రుద్రమ్మ, యముడికి మొగుడు, పెళ్ళి నీకు శుభం నాకు సినిమాలను నిర్మించారు. నారాయణరావు మృతిపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సంతాపం తెలిపింది. నారాయణరావుకు ఒక కుమారుడు, కుమార్తె. ప్రస్తుతం ఇద్దరూ విదేశాల్లో ఉంటున్నారు. కృష్ణాజిల్లా కురుమద్దాలి గ్రామంలో జన్మించిన నారాయణ రావు బాల్యం, విద్యాభ్యాసం గుంతకల్లులో సాగింది. గిడుగు విశాలాక్షి వద్ద భరతనాట్యం, నటరాజ రామకృష్ణ వద్ద కూచిపూడి నృత్యం, ఎ.ఆర్.కృష్ణ వద్ద నటన నేర్చుకున్నారు. చదువుకునే రోజులలో మహమ్మద్ బీన్ తుగ్లక్, ప్రతాపరుద్రీయం, మంచుతెర తదితర నాటకాలలో నటించారు. దివంగత సినిమా నటులు కోట శ్రీనివాసరావు, నూతన ప్రసాద్, దేవదాస్ కనకాల తదితరులు నారాయణరావుకు రంగస్థల మిత్రులు. సినిమాలతో పాటు పలు టి.వి.సీరియళ్లలోనూ నారాయణ రావు నటించారు.

-----------------

## రణబాలి రిలీజ్ అక్టోబర్ 16కు మార్పు




రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'రణబాలి' పై కీలక అప్డేట్ వచ్చింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన సాంగ్, గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని క్రియేట్ చేశాయి. భారీ యాక్షన్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. ముందుగా ఈ సినిమాను సెప్టెంబర్ 11 ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే కొన్ని కారణాలతో విడుదలను వాయిదా వేశారు. తాజాగా 'రణబాలి' కొత్త రిలీజ్ డేట్‌ను చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 16న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ పవర్‌ఫుల్ లుక్‌తో కూడిన కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. పోస్టర్‌లో కనిపిస్తున్న ఇంటెన్స్ లుక్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. కొత్త రిలీజ్ డేట్ ప్రకారం దసరా సీజన్‌కు దగ్గరగా 'రణబాలి' ప్రేక్షకుల ముందుకు రానుంది. పండుగ సెలవులు, భారీ స్టార్ ఇమేజ్ ఉన్న హీరో సినిమా కావడంతో బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్‌పై మేకర్స్ భారీ ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇదే తేదీకి సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'జైలర్ 2' కూడా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో ఆసక్తికరమైన బాక్సాఫీస్ క్లాష్‌కు తెరలేచింది. ఒకవైపు విజయ్ దేవరకొండకు తెలుగు రాష్ట్రాలతో పాటు నార్త్ ఇండియా, ఇతర భాషల్లోనూ మంచి మార్కెట్ ఉంది. మరోవైపు రజినీకాంత్‌కు దేశవ్యాప్తంగా భారీ ఫ్యాన్ బేస్ ఉండటంతో ఈ రెండు సినిమాల పోటీపై ఇప్పటి నుంచే చర్చ మొదలైంది.




# అల్లు అర్జున్‌కు అరుదైన గౌరవం

## ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్‌పై మెరిసిన హీరో

అగ్రకథానాయకుడు అల్లు అర్జున్ మరో ఘనత సాధించారు. ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజైన్ ఫోర్బ్స్ ఇండియా 'షోస్టాపర్స్ 2026' ప్రత్యేక సంచిక కవర్ పేజీపై ఆయన మెరిశారు. ఈ సందర్భంగా పరిశ్రమలో ప్రస్తుత పరిస్థితులు, సినిమాలో కథ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. బాలీవుడ్, దక్షిణాది సినిమా లేదా మరే ఇతర ప్రాంతీయ సినిమా అయినా సరే.. బాక్సాఫీస్ వద్ద ఆదరణ పొందాలంటే కథే ప్రధానం. మంచి కంటెంట్ ఉంటే భాషతో సంబంధం లేకుండా హిట్ అవుతుంది. కొత్త కథను ప్రేక్షకులకు అందించడమే అన్నిటికంటే ముఖ్యం' అని అల్లు అర్జున్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సినిమాల్లోని నటీనటుల స్టార్‌డమ్ కంటే కూడా సరైన కథే చిత్ర విజయాన్ని నిర్ణయిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 2025 జనవరి నుంచి 2026 మార్చి వరకు సినిమాలు, ఓటీటీ, క్రీడలు, సంగీతం, టెలివిజన్.. ఇలా వివిధ రంగాల్లో ప్రభావం చూపిన 100 మంది తారల జాబితాను 'షోస్టాపర్స్' పేరుతో ఫోర్బ్స్ ఇండియా తాజాగా విడుదల చేసింది. ఈ లిస్ట్‌లో ఇండస్ట్రీకి చెందిన పలువురు నటీనటులు చోటు దక్కించుకున్నారు. అల్లు అర్జున్‌తో పాటు అమితాబ్ బచ్చన్, మోహన్ లాల్, రజనీకాంత్, రామ్ చరణ్, షారుక్ ఖాన్, ఆమిర్ ఖాన్, అక్షయ్ కుమార్, ఏఆర్ రెహమాన్, బాబీ దేవోల్, దుల్కర్ సల్మాన్, మాధవన్, రణ్‌వీర్ సింగ్, రిషబ్ శెట్టి, కల్యాణి ప్రియదర్శన్, కంగనా రనౌత్ ఇందులో ఉన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com